

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్ 2లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప : fb.com/vaartha

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 260 పేజీలు: 10+4 వెల: 6.50




## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ

### ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ

**చండీఘర్, అక్టోబరు 17:**హర్యానాలో నూతన సర్కారు ఏర్పాటయింది. గురువారం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనచేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకెళ్తుందని ఆయన చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో >>2



## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!

### సిఫార్సు చేసిన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సిజెగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ డివైచంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సిజెగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత సిజెఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలనకోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. సంప్రదాయం ప్రకారం సిజెఐ తన తర్వాత ఆ పద >>2

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

### పెట్టుబడులతో రావాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం చంద్రబాబు ఆహ్వానం

### దేశంలోనే అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం

### హర్యానా సిఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి



గురువారం హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్వర్గధామం అని,భవిష్యత్తు భారీపరిశ్రమల హబ్‌గా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోందని, ఇండస్ట్రీస్‌పెట్టడానికి ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తోందన్నారు.పెట్టుబడులకు ముందుకు రావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపును ఇచ్చారు. హరియాణా సిఎం నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ ఆయన స్వాగతించారు. ఎపి ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతొందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక అనుకూల రాష్ట్రమని చెప్పారు. కొత్త పాలసీ ఫ్రేమ్ వర్కును పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం అన్నారు.దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధికి ఎపి ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది.దేశంలో, ఎపిలో .పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి, వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిదన్నారు. ఎపిలో నూతన పెట్టుబడులు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకాం టాపప్ మెకానిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది.

తాము పాలసీ ప్రకటించిన వెంటనే కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వాణిజ్య ఉత్పత్తిలోకి వచ్చే తేదీని ప్రకటించిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో ఖాతా ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు చెల్లించే విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నామన్నారు.దీనివల్ల పారిశ్రామికవేత్తలకు జాప్యం లేకుండా ప్రోత్సాహకాలు అందుతాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలకంగా >>2



## ముందుకు వచ్చి ముంచెత్తిన సముద్రం

### 15 అడుగుల మేర ఎగసిపడిన రాకాసి అలలు

### రాయలసీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు

### తీరప్రాంత ఇళ్లలో చేరిన సముద్రపునీరు

**న్యూస్‌నెట్‌వర్క్ / అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూడు రోజుల పాటు తీవ్రప్రభావం చూపి ఎట్టకేలకు గురువారం తీరందాటింది. చెన్నయ్ – నెల్లూరు మధ్య తడ సమీపంలో సుమారు 22 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తుఫాను తీరం దాటింది. దీని ప్రభావం వల్ల రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో జనజీవనం స్థంభించింది. అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేని వాన తీర ప్రాంతాలను ముంచెత్తింది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. నెల్లూరు నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు ఉన్న తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగసిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో సుమారు కిలోమీటరు దూరం వరకు సముద్రం ముందుకు వచ్చింది. దీనితో సునామీ వచ్చిందన్న రీతిలో ప్రజలు భయాం >>2

# తీరం దాటిన తుఫాను


### రాయలసీమ, దక్షిణ కోస్తాలో ఇంకా భారీ వర్షాలకు అవకాశం

### జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు గురువారం ఉదయమే సమీక్షా సమావేశం జరిగింది. ప్రస్తుత వర్షం పరిస్థితిని సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల కలెక్టర్లు. అధికారులు వివరించారు. ఉమ్మడి నెల్లూరు,చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లా అధికారులు తెలిపారు.సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగులు పరిసితిపై అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, వీటి నిర్వహణ చర్యలను సిఎం చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు వివరించారు.ఈ రోజు కుడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరికలతో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు సూచనలు జారీ చేసారు.బంగాళా ఖాతంలో ఎర్పడిన తుఫాను ఈ రోజు నెల్లూరు జిల్లాలోని తడ వద్ద 22 కిలో మీటర్ల వేగంతో తీరం దాటింది. ఇది అల్పపీడనంగా మారి బలహీనపడుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది.ఈ అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. కృష్ణ పట్టణం, మచిలీపట్టణం ఓడరేవుల్లో ఒకటో నెంబరు హెచ్చరికలు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారీ వర్షాల ప్రభావం ఉన్న జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటనష్టం, ఆస్తినష్టం నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలన్నారు. భారీ వర్షాల వలన ఇబ్బందులు పడే బాధితులకు అన్ని సహాయక చర్యలు అందించాలన్నారు. రేషన్, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు,పాలపొడి ఇతరత్రా అందించాలన్నారు. విద్యుత్తు సరఫరా విషయంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో పక్క వాయిగుండం ఈ రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు తీరం దాటిందని విపత్తుల నిర్వహణ శాఖ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.చెన్నయికి దగ్గరగా పుదుచ్చేరి -నెల్లూరు మధ్య తీరం దాటిందన్నారు.ఇది క్రమంగా బలహీనపడునున్నదన్నారు. రాబోయే 12గంటల్లో రాయలసీమ,దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు పడతాయని వివరించారు.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు 2లో



## హమాస్ చీఫ్ యాహ్యాసిన్వర్ హతం!

### ధ్రువీకరిస్తున్న ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**జెరూసలెం, అక్టోబరు 17:** ఇజ్రాయెల్‌లో గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ దాడుల రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్‌ను అంతం చేసామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సిన్వర్ తమకు మోస్ట్‌వాంటెడ్ శత్రువు అని ప్రకటించిన ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిగిన దాడుల్లోనే యాహ్యాసిన్వర్ అంతమయ్యాడని ప్రకటించింది. ఈ దశలో ఉగ్రవాదుల ధృవీకరణ చేయడం కష్టమని కూడా ఇజ్రాయెల్ ఆర్మీవెల్లడించింది. ముగ్గురు హమాస్ ఉగ్రవాదులు చనిపోయిన భవనంలో >>2

## 7 జాతీయ రహదారుల పనులకు కేంద్రం అనుమతి

### ముద్దనూరు-బి.కొత్తపల్లి, పెందుర్తి-ఎస్.కోట, కొండమోడు- పేరేచర్ల, సంగమేశ్వర - నల్లకాలువ, వెలిగొండ-నంద్యాల, వేంపల్లి-చాగలమర్రి, ముద్దనూరు - హిందూపురం సెక్షన్‌లో విస్తరణ పనులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక జాతీయరహదారుల ఏర్పాటుకు కేంద్రం అనుమతి తెలిపింది. భారతమాల పరియోజన మొదటి దశ కింద రాష్ట్రానికి మంజూరైన 7 జాతీయ రహదారుల నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి కేంద్ర రహదారులు రవాణాశాఖ అనుమతినిచ్చింది, ఎన్‌హెచ్ 716 జిలో ముద్దనూరు నుంచి బి.కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కిలోమీటర్ల మార్గాన్ని రూ.1019.97 కోట్లతో నాలుగు వరసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 516 బిలో పెందుర్తి నుంచి ఎస్.కోట మార్గంలో ఉన్న 40.5 కిలోమీటర్ల రోడ్డును రూ.956.21 కోట్లతో 2,4 వరుసలుగా విస్తరిస్తారు. ఈ ఏడు ప్రాజెక్టుల్లో తొలి రెండు ప్రాజెక్టులకు ఇదివరకే టెండర్లు పిలవగా ఇద్దరు ఎల్–1గా నిలిచారు. దాంతో ఆ రెండు సంస్థలు కోట్ చేసిన మొత్తానికే తాజా ధరలను నిర్ణయించి అంచనాలను సవరించారు. కొండమోడు పేరేచెర్ల రహదారివిస్తరణలో భాగంగా దానికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాజెక్టులు గత ఏడాది మంజూరైనప్పటికీ వాటి టెండరింగ్ ప్రక్రియను ఇదివరకు స్తంభింపజేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఏకకాలంలో అన్నింటినీ ప్రారంభించడానికి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు రాష్ట్ర రహదారులు భవనాలశాఖ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. మొత్తం 384 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారుల నిర్మాణానికి తొలుత రూ.6646 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినప్పటికీ ప్రస్తుతం ఆ వ్యయాన్ని రూ. 6280 కోట్లకు తగ్గించింది.

ఈ ప్రాజెక్టుల్లో కొండమోడు – పేరేచర్ల సెక్షన్ విస్తరణ కూడా ఉంది. జాతీయ రహదారి నం.167 ఏజీలో 49.917 కిలోమీటర్ల మార్గాన్ని రూ.881.61కోట్లతో నాలుగు వరుసలుగా >>2






గురువారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ అభిధమ్మ దివసంలో బుద్ధవిగ్రహంవద్ద ప్రణామం చేస్తున్న ప్రధాని మోడీ

# యాహ్యాసిన్వర్ హతం!

>> మరింత ఎక్కువ మంది ఉన్నారని చెప్పలేమన్నారు. అయితే హమాస్‌నుంచి కూడా ఇజ్రాయెల్‌ప్రకటనపై తక్షణ స్పందన ఏదీ రాలేదు. పాలస్తీనా వాసులుకూడా హమాస్‌నుంచి వార్త వచ్చేంతవరకూ ఈ ఇజ్రాయెల్ ప్రకటనను నమ్మలేమని చెపుతోంది. దక్షిణ గాజాస్ట్రిప్‌లోని రఫా నగరంలో జరిగిన క్షేత్రస్థాయి దాడుల్లో యాహ్యాసిన్వర్ హతమయ్యాడని ఇజ్రాయెల్ చెపుతోంది. ఇందుకు సంబంధించి డిఎన్ఏ పరీక్షలుకూడా చేసామని, సిన్వర్ డిఎన్ఏను ఆతడు ఇజ్రాయెల్ జైలులో ఉన్నపుడే సేకరించినట్లు నెతన్యాహు సర్కారుప్రకటించింది. ఇజ్రాయెల్ వాంటెడ్ జాబితాలో మొట్టమొదటి శత్రువుపేరుగా యాహ్యాసిన్వర్‌పేరు ఉంది. ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గ్యాలంట్ సోషల్‌మీడియాలో కూడా ఇందుకు సంబంధించి ఆసక్తికర కోట్‌చేసారు. మీరు మీ శత్రువుల వేటలో ఉంటారు. మీ శత్రువులు మీరు వెనకిన కత్తితో మీముందు పడి ఉంటారు అని పోస్టుచేసారు. శత్రువులు ఎంతోకాలం నక్కి ఉండలేరని, వారిని నిర్మూలించేందుకు నీవు తప్పక కృషిచేస్తావు అని కొటేషన్‌లో ఉంది. ఈపోస్టుతోపాటు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, హమాస్ మిలిటరీ చీఫ్ మహెమద్ డెయిఫ్‌లతోపాటు ఒక ఖాళీ చిత్రాన్ని పోస్టుచేసారు. ఈ ముగ్గురినీ కూడా ఎరుపురంగు వలయంతో రక్తణమంగా పోస్టుచేసారు. ఈ ఆపరేషన్ జరిగినప్రాంతంలో ఇజ్రాయెల్ బందీలకు సంబంధించిన ఆనవాళ్లులేవు. కాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 40వేలకుపైగా పాలస్తీనీయన్సమరణించారు. అక్టోబరు ఏడునాటి దాడుల సూత్రధారి యాహ్యా సిన్వర్ అని తేలింది. దాడికి రెండేళ్లముందునుంచే ప్లాన్‌చేస్తున్నట్లు తేలింది. ఇజ్రాయెల్ హిట్ లిస్ట్‌లో సిన్వర్‌పేరు మొదటిదిగా వెల్లడించింది. ఇస్మాయిల్ హనియే హత్యానంతరం ఆ స్థానంలోకి వచ్చిన సిన్వార్ నెలరోజులకే హతమయినట్లు తెలుస్తోంది. గాజాలోని భూగర్భ సొరంగాల్లోనే తనభార్య పిల్లలతో ఎక్కువ ఉంటాడు. ఆతడికోసం బాడీగార్డులు ఉంటారు. ఇజ్రాయెల్ జైలులో సుమారు 22 ఏళ్ల గడిపిన సిన్వర్ 2011లో ఇజ్రాయెల్ సైనికులను కిడ్నాప్‌చేసిన సమయంలో హమాస్ ఇజ్రాయెల్ మార్పిడి ఒప్పందంలో గాజాలోకి వెళ్లాడు. గాజా యుద్ధం తీవ్రతరం కావడంతో సిన్వార్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాడటంమానేసాడు. కేవలం కొరియర్లద్వారానే సమాచారం తీసుకుంటున్నాడు. ఒకదశలో స్థావరాలు మార్చేందుకు బుర్ఖాలు ధరించి ఆడవేషధారణలో కూడా వస్తున్నట్లు ఇజ్రాయెల్ గుర్తించింది.

## 2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నిఖిత పోర్వాల్ ఈ యేడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో నిఖిత విజయం సాధించారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేత నిఖిత పోర్వాల్‌కు కిరీటాన్ని అలంకరించారు. నిఖిత మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించనున్నారు. ఇక తాజాగా జరిగిన ఈవెంట్‌లో రేఖా పాండే, ఆయుశీ దోలకియా మొదటి, రెండవ రన్నరప్‌లుగా నిలిచారు. ఈ 60వ ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాలభామలు పోటీ పడ్డారు. తుదిపోరులో అదరగొట్టిన నిఖిత కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన నిఖిత పోర్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను. నా తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నేను సాధించాల్సింది ఇంకా చాలా ఉంది అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

>> మారుతుంది అని అభిప్రాయపడ్డారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై 'బేస్ ప్రోత్సాహకాలు ఇస్తున్నే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకారం టాపప్ మెకానిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతున్నాం. ఎపిలో వ్యాపార అనుకూల ప్రభుత్వం, ప్రతిభావంతులైన యువత, ఉత్తమ మౌలిక సదుపాయాలు పెట్టుబడులకు అనుకూలం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో చర్చించి కొత్త పాలసీలు తెచ్చింది. కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదంచేస్తాయి. రాష్ట్రంలో మీ వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని నేను వ్యక్తిగతంగా మీకు హామీ ఇస్తున్నాను. భారత దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి కూడా ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదు. రాష్ట్రంలో పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది. రాష్ట్ర సామర్థ్యం పెరుగుతుంది. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులు అమిత్‌షా,జేపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులతో ఒకే వరుసలో కూర్చున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయాంశాలపై సీఎం చంద్రబాబుతో మాట్లాడినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో మీ పెట్టుబడుల కోసం మేం ఎదురుచూస్తున్నామంటూ ఇందుకు సంబంధించిన అంశాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగాను వివరించారు. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వచ్చిన చంద్రబాబుకు చండీగఢ్ ఎయిర్‌పోర్టులో ప్రభుత్వ వర్గాల ఘన స్వాగతం లభించింది.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** డిఓపిటి ఆదేశాల మేరకు నలుగురు ఐఎఎస్ అధికారులు ఏపిలో రిపోర్టు చేశారు. సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ కలిశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి ఈ నలుగురు అధికారులూ రిలీవ్ అయ్యారు. ఇప్పుడు డిఓపిటి ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడంతో వీరు ఎపికి వచ్చి రిపోర్టు చేశారు. వీరు ఎపిలో పోస్టింగ్‌ను తప్పించుకోవడానికి క్యాట్, న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోవడంతో ఇక్కడ సర్వీసుల్లో చేరారు.

# రాష్ట్రాల నడుమ వ్యాపార పరిధులు విస్తరించాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రాష్ట్రాల నడుమ వ్యాపార పరధులు విస్తరించడం వలన అత్యంత సులభతరంగా అభ్యున్నతిని సాధించవచ్చునని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన చండీగడ్‌లో జరిగిన ఎన్డీఏ ముఖ్యమంత్రుల కౌన్సిల్ సమావేశంలో ఆయన కీలకంగా మాట్లాడారు. రాష్ట్రాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళితే మంచి ప్రయోజనకర ఫలితాలు సాధించవచ్చునన్నారు.తమ రాష్ట్రం జౌత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎర్ర తీవాచి పరిచి ఆహ్వానిస్తుందన్నారు. మాది పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం కొత్త పాలసీ ఫ్రేమ్ వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తిని కల్పించడం కోసం పారిశ్రామిక దిగ్గజాలతో తమ పాలసీ రూపొందించామని తెలిపారు. నూతన ఆలోచన విధానంతో ఇంటికో పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచనన్నారు. పూర్తి పారదర్శకత్తో తమ పాలసీలు ఉంటాయన్నారు.

మహారాష్ట్ర,.గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా,.ఒడిశా. మణిపూర్, ఛతీస్‌గడ్ సీఎంలు, కేంద్రమంత్రులు జెపీ నడ్డా, అమిత్‌షా., రాజనాథ్‌సింగ్.ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేవంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధాని కీలకోపన్యాసం చేసారు.



గురువారం పవన్ కల్యాణ్‌కు హర్యానా ప్రభుత్వం తరపున జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

# హర్యానా సిఎం ప్రమాణానికి డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హర్యానా ప్రభుత్వం అందజేసిన వేలాది సంవత్సరాల పురాతనమైన సింధు నాగరికతకు సంబంధించి ఆకృకుతుల, ఉమామహేవ్వర విగ్రహం, ఇతర ప్రాచీన జ్ఞాపికలను వారి సత్కారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వీకరించడం జరిగింది. పవన్ ఈ జ్ఞాపికలను స్వీకరిస్తూ హరియాణా ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలన్నారు.

**ఎంజీఆర్ నాకెప్పుడూ స్ఫూర్తి: పవన్ కల్యాణ్..**

అన్నాడీఎంకే పార్టీకి ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఎంజీ రామచంద్రన్ ఈ పార్టీని స్థాపించి తమిళనాడులోని తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు.

# జస్టిస్ సంజీవ్ ఖన్నా!

>> విని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ పదవీకాలం ఈ యేడాది నవంబర్ 11తో ముగియనుంది.

ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సిజెఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

# నాయబ్‌సింగ్ సైనీ

>> ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. బిజెపి అనూహ్య గెలుపును నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి బిజెపి నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సిఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్‌సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన బిజెపి శాసనసభా పక్ష భేటీలో ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్‌విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

# కేంద్రం అనుమతి

>> విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 167కెలో సంగమేశ్వరం- నల్లకాలువ, వెలిగొండ - నంద్యాల మధ్య 62.571 కోట్ల మార్గాన్ని రూ.601 కోట్ల వ్యయంతో రెండు వరుసలుగా విస్తరిస్తారు. కొత్తగా జాతీయ రహదారిగా ప్రకటించిన ఎన్‌హెచ్ 167కెలో నంద్యాల-కర్నూలు/కడప బోర్డర్ సెక్షన్‌ను 62 కిలో మీటర్ల మేర ఆధునికీకరిస్తారు. ఇందుకోసం రూ.691 కోట్లు వెచ్చిస్తారు. ఎన్‌హెచ్ 440లో వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఉన్న 78.95 కిలోమీటర్ల రహదారిని రూ. 1321 కోట్లతో రెండు, నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 716 జి లోని ముద్దనూరు-హిందూపురం సెక్షన్‌లో 33.58 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 808 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 879328
2nd Prize Rs.7000/- 60043
3rd Prize Rs.3500/-
02683 02885 07484 15739 36364
48692 64023 68443 76131 77637
4th Prize Rs.200/-
1208 4182 4854 5898 6512
6776 7004 8356 8706 9778
5th Prize Rs.100/-
0493 0631 2194 3393 4563
6449 7590 7728 8323 9042
6th Prize Rs.50/-
0139 1284 3332 4941 6213 8051
0171 1398 3430 4954 6327 8264
0229 1458 3556 5070 6587 8297
0253 1561 3765 5181 6620 8548
0261 1735 3879 5191 6690 8659
0309 1750 3950 5197 6693 8680
0445 1872 3987 5354 6722 8728
0455 2002 4071 5414 6745 8957
0471 2160 4131 5476 6839 9267
0627 2409 4260 5482 6931 9289
0756 2677 4472 5584 7031 9553
0870 2756 4697 5955 7237 9589
0964 3008 4728 5984 7255 9640
1025 3035 4736 6046 7351 9659
1033 3089 4845 6107 7490 9973
1090 3154 4864 6134 7805
1111 3329 4897 6147 8033

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 509061
2nd Prize Rs.7000/- 37829
3rd Prize Rs.3500/-
29467 32732 35750 50505 52607
54376 67379 74528 84748 95709
4th Prize Rs.200/-
0737 2124 2449 2996 3309
4348 5305 7091 8082 8399
5th Prize Rs.100/-
1273 4058 4872 5282 5559
7127 7369 7647 8501 9236
6th Prize Rs.50/-
0133 2901 4882 6366 7645 8867
0250 3088 4951 6501 7751 8949
0356 3141 4964 6667 7762 9012
0507 3283 4969 6919 7764 9074
0649 3336 5145 6955 7980 9234
0738 3345 5319 6995 8042 9252
0775 3448 5377 7005 8064 9343
1163 3497 5509 7056 8086 9469
1530 3504 5549 7071 8111 9547
1714 3701 5575 7293 8162 9718
1852 4186 5840 7373 8167 9861
1874 4243 5988 7408 8241 9883
2053 4602 6020 7452 8283 9905
2110 4636 6022 7460 8306 9908
2248 4697 6066 7491 8466 9992
2501 4725 6076 7533 8599
2876 4726 6190 7640 8781

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 126648
2nd Prize Rs.7000/- 83488
3rd Prize Rs.3500/-
08953 14367 19325 37576 43966
52383 78133 83915 94465 96433
4th Prize Rs.200/-
0772 1436 1611 2262 2802
5098 5158 6393 9597 9654
5th Prize Rs.100/-
1133 1634 1721 2367 4080
5275 5991 7703 8198 9565
6th Prize Rs.50/-
0109 1412 2729 4672 6958 8941
0231 1418 2876 4989 7083 8951
0307 1567 3089 5293 7242 8952
0390 1692 3092 5299 7496 9078
0500 1903 3125 5489 7724 9100
0533 1939 3227 5496 7759 9151
0605 1982 3509 5522 8005 9284
0622 2019 3628 5716 8023 9340
0720 2037 3738 5843 8329 9442
0783 2144 3951 5851 8356 9465
0961 2304 4038 5933 8446 9529
1031 2405 4106 6153 8599 9608
1066 2450 4107 6200 8617 9714
1138 2598 4204 6243 8637 9721
1202 2638 4403 6263 8652 9914
1287 2668 4655 6309 8729
1380 2692 4661 6550 8841

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 375259
2nd Prize Rs.7000/- 62037
3rd Prize Rs.3500/-
05520 13630 14679 19072 22254
28137 49160 55576 62913 82858
4th Prize Rs.200/-
0140 0259 1879 2328 6176
6473 7646 8084 8435 9163
5th Prize Rs.100/-
0387 1171 1851 1988 2234
3163 3667 6985 8442 8633
6th Prize Rs.50/-
0009 1805 3660 5436 7290 8400
0266 2026 3709 5450 7291 8595
0269 2079 3801 5492 7308 8684
0347 2212 3842 5496 7405 8754
0533 2232 3873 5523 7420 8783
0630 2392 4091 5738 7440 8886
1033 2433 4146 5858 7461 8987
1143 2580 4186 6043 7547 9052
1268 2793 4455 6057 7645 9274
1286 2834 4502 6196 7647 9450
1292 2837 4612 6249 7681 9642
1305 3002 4711 6349 7726 9806
1375 3371 4840 6534 8051 9907
1391 3401 4890 6566 8178 9938
1564 3434 4994 6588 8182 9960
1706 3529 5195 7192 8330
1802 3534 5433 7211 8347

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389242
2nd Prize Rs.7000/- 21343
3rd Prize Rs.3500/-
26395 27458 42656 47393 48863
56322 77935 81762 84877 89224
4th Prize Rs.200/-
0668 0973 1583 2806 3215
4483 6932 7837 8398 8848
5th Prize Rs.100/-
1398 1423 4120 5045 5966
6467 7599 8249 8251 9604
6th Prize Rs.50/-
0073 2117 3596 4961 6266 8244
0665 2127 3606 5021 6431 8270
0666 2176 3746 5069 6459 8326
0697 2252 3827 5106 6577 8641
0835 2278 3929 5150 6610 8751
0992 2575 3940 5154 6717 8902
1195 2674 3983 5213 6806 8965
1439 2762 4026 5285 6842 9056
1497 2823 4109 5544 6939 9259
1568 2906 4178 5728 7153 9569
1598 2907 4350 5729 7261 9586
1715 3268 4383 5813 7373 9659
1716 3319 4389 5904 7509 9808
1833 3372 4416 6016 7605 9896
1905 3491 4612 6103 7638 9942
1959 3560 4891 6251 7753
1992 3585 4901 6265 7909

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 865376
2nd Prize Rs.7000/- 36299
3rd Prize Rs.3500/-
00379 09294 09684 24563 56744
66994 70091 76331 86398 93080
4th Prize Rs.200/-
0296 0442 0470 0856 1536
4182 5635 6735 7119 9220
5th Prize Rs.100/-
2496 3231 6271 6423 8021
8326 8332 8953 9269 9473
6th Prize Rs.50/-
0082 1375 2760 5154 6356 8041
0090 1494 2798 5183 6506 8080
0258 1666 2902 5257 6703 8094
0354 1692 3025 5286 6711 8372
0381 1738 3047 5379 7068 8433
0384 1933 3306 5457 7310 8740
0420 2048 3359 5517 7430 8773
0530 2074 3545 5524 7435 9157
0543 2222 3737 5648 7515 9225
0621 2309 4361 5712 7666 9292
0660 2502 4452 5781 7730 9428
0736 2539 4467 5860 7750 9494
0829 2558 4635 5899 7754 9716
0894 2614 4646 5976 7861 9936
0951 2641 4888 6128 7951 9974
0976 2671 5008 6234 7986
1328 2700 5088 6324 8038

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 926305
2nd Prize Rs.7000/- 13913
3rd Prize Rs.3500/-
07862 09288 09949 12086 34916
50477 77220 81291 87812 99060
4th Prize Rs.200/-
1612 1978 2310 3077 3583
4934 6095 7404 7565 9823
5th Prize Rs.100/-
0119 0243 1425 2593 2854
4634 5081 5538 9785 9848
6th Prize Rs.50/-
0173 2158 3846 5142 6531 7995
0816 2206 3864 5188 6679 8019
0940 2214 4068 5259 6692 8073
1026 2416 4108 5362 6733 8187
1162 2430 4258 5388 6952 8688
1264 2498 4333 5393 6972 8725
1294 2953 4388 5397 6983 8945
1389 3039 4594 5711 7008 9038
1441 3065 4638 5751 7009 9040
1460 3233 4676 5852 7177 9043
1464 3249 4779 5946 7351 9054
1670 3398 4843 5987 7366 9382
1713 3420 4868 6091 7604 9400
1731 3510 4979 6203 7648 9587
1818 3577 5012 6216 7735 9948
1873 3596 5020 6237 7789
1980 3770 5075 6276 7991

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 768422
2nd Prize Rs.7000/- 00514
3rd Prize Rs.3500/-
17216 33048 37647 41738 43403
47318 48384 80290 90118 99102
4th Prize Rs.200/-
0488 1001 2401 3458 3965
4412 5564 8674 8714 9083
5th Prize Rs.100/-
0754 0763 1223 1589 1790
3550 3831 8429 8787 9116
6th Prize Rs.50/-
0159 1503 3062 4714 6613 8557
0273 1653 3263 4746 6718 8733
0325 1743 3358 4773 6918 8740
0328 1815 3360 5105 6999 8772
0573 1974 3608 5303 7075 9023
0688 1990 3819 5456 7282 9163
0690 2029 3828 5570 7417 9246
0870 2116 3938 5742 7446 9350
0929 2183 4035 5772 7489 9389
0974 2247 4060 5779 7700 9414
0975 2370 4107 5812 7740 9434
1073 2469 4268 5954 8265 9763
1100 2634 4313 5995 8283 9951
1105 2683 4411 6265 8405 9988
1201 2685 4449 6350 8414 9992
1347 2736 4551 6458 8471
1478 2992 4632 6548 8551

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 447423
2nd Prize Rs.7000/- 94776
3rd Prize Rs.3500/-
10632 18305 28046 30125 33636
38389 47368 63215 78261 87234
4th Prize Rs.200/-
0041 0074 0531 1197 2024
2197 7326 7381 9109 9399
5th Prize Rs.100/-
0077 2149 2455 3622 4528
5424 7355 7953 8767 9644
6th Prize Rs.50/-
0474 2006 3856 5473 7106 8545
0520 2085 3861 5602 7270 8614
0621 2257 3879 5672 7271 8837
0717 2354 4248 5919 7313 8844
0876 2421 4288 6049 7382 8858
0929 2751 4418 6101 7480 8904
0998 2844 4587 6116 7527 9257
1248 2848 4617 6261 7624 9496
1433 2933 4623 6326 7741 9558
1501 3021 4733 6489 7783 9630
1563 3169 4804 6653 8232 9649
1580 3276 4838 6661 8391 9651
1772 3339 4877 6772 8439 9713
1824 3480 4928 6795 8496 9822
1845 3539 4990 6854 8519 9950
1859 3708 5279 7005 8528
1995 3718 5468 7066 8541

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 639537
2nd Prize Rs.7000/- 91855
3rd Prize Rs.3500/-
02969 35313 47256 57563 61480
69468 79806 80502 87701 93438
4th Prize Rs.200/-
2104 2192 2832 3274 3817
5474 5911 6110 7353 7396
5th Prize Rs.100/-
1246 2068 2216 2934 3122
3260 5689 6589 6802 6899
6th Prize Rs.50/-
0032 1588 3521 4788 5996 8235
0206 1784 3717 4818 6071 8603
0303 1956 3893 4861 6116 8631
0323 1962 3923 4863 6133 8648
0344 1982 3932 4959 6204 8744
0348 2064 4038 5009 6351 9077
0411 2318 4049 5217 6490 9102
0579 2784 4133 5270 6557 9179
0890 2883 4243 5351 6849 9354
0917 2895 4276 5369 6975 9535
1019 2915 4285 5489 7114 9571
1066 3190 4467 5508 7115 9729
1106 3202 4476 5767 7188 9857
1394 3276 4637 5768 7299 9930
1411 3413 4660 5869 7371 9979
1436 3455 4742 5930 7932
1457 3463 4770 5960 8023

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 173243
2nd Prize Rs.7000/- 95534
3rd Prize Rs.3500/-
16999 27191 27749 38343 49326
51130 62335 73681 84815 95293
4th Prize Rs.200/-
0477 0551 2613 3811 5357
7137 8195 8592 8995 9276
5th Prize Rs.100/-
0904 3781 4961 5147 6624
6721 6907 7171 8374 9349
6th Prize Rs.50/-
0145 1824 3942 6297 7232 8368
0318 1893 4465 6352 7268 8388
0474 2029 4550 6449 7270 8425
0487 2053 4570 6519 7290 9013
0594 2113 4684 6582 7541 9027
0763 2578 4765 6597 7640 9145
0771 2593 5317 6629 7695 9236
0826 2625 5358 6645 7703 9328
0970 2682 5497 6656 7779 9336
1135 2792 5613 6659 7820 9508
1233 3006 5761 6700 7971 9510
1280 3051 5792 6719 8102 9545
1305 3335 5873 6722 8114 9612
1411 3461 5977 6891 8146 9775
1417 3470 6020 6926 8147 9796
1714 3474 6030 6971 8238
1764 3616 6274 7200 8311

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 859321
2nd Prize Rs.7000/- 83785
3rd Prize Rs.3500/-
15122 15771 26396 37542 48600
48904 59745 61506 72241 72886
4th Prize Rs.200/-
2127 2463 3975 5484 6688
7484 7815 8339 8790 9001
5th Prize Rs.100/-
0830 1580 2059 3750 3775
3985 4664 6277 6285 6449
6th Prize Rs.50/-
0034 1881 3520 5107 7108 8400
0203 2103 3782 5123 7145 8405
0355 2193 3784 5379 7168 8679
0450 2325 3871 5477 7194 8873
0576 2397 3877 5597 7255 9071
0730 2441 3885 5707 7329 9156
0774 2481 3896 5750 7753 9176
0805 2593 3952 5917 7809 9178
0883 2707 4212 5970 7908 9444
0948 2905 4242 6040 8011 9535
1053 2907 4392 6094 8092 9578
1177 2968 4582 6119 8168 9611
1248 3072 4612 6139 8172 9703
1475 3100 4677 6169 8248 9786
1637 3309 4763 6264 8312 9875
1668 3387 4962 6350 8322
1820 3466 4995 7044 8369


# వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

## డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్లకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మికి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వేటగాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడు వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ డి.సిఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముంచెత్తిన సముద్రం

>> దోళనలకు గురయ్యారు. ఉప్పాడ, సూరాడపేట, మాయాపట్నం, జగ్గరాజుపేట, కోనపలపపేట గ్రామాల్లోకి సముద్రం ముంచుకుని వచ్చింది. వందలాది ఇళ్లలో సముద్రం నీరు చేరడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

అర్థరాత్రి నుంచి తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో సముద్రం కిలోమీటరు నుంచి అరకిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మలికిపురం, కేశవదాసుపాలెం, చింతలమమోరి, కేసనపల్లి, తూర్పుప్రాంతం, గొల్లపాలెం. పడమటిపాలెం ప్రాంతాల్లో సముద్రపునీరు మోకాలి లోతు ప్రవహించింది. పౌర్ణమి నాడు సహజంగానే సముద్రం కొంతముందుకువస్తుంది. అయితే దీనికి అల్పపీడనం తోడుకావడంతో సముద్రం మరింత అల్లకల్లోలంగా మారింది.

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో అల్పపీడన ప్రభావం ఎక్కువగా కనిపించింది. వెలిగండ్ల, చంద్రశేఖరపురం మండలాల్లో వేలాది ఎకరాల పంట దెబ్బతినింది. సముద్రపునీరు పంటపొలాల్లోకి దూసుకురావడంతో ఇసుక మేటలు వేశాయి. కడప జిల్లాలో కుందూనది గతంలో ఎన్నడూ లేనంతగా ఉధృతంగా ప్రవహించింది. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అనేక ప్రాంతాల్లోల ఇళ్ల శిధిలమయ్యాయి. కొన్ని చోట్ల మిద్దెలు కూలి ప్రజలు నిరాశ్రయులయ్యారు. కడప జిల్లాలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. తిరుపతి జిల్లా నాయుడుపేటలో వరినారుమళ్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. పెన్నానదికి భారీగా వర్షం నీరు చేరడంతో పొంగి ప్రవహించింది. సిద్దవటం వద్ద పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తోంది. కావలి డివిజన్‌లో భారీవర్షాలు నమోదు అయ్యాయి. జలదంకిలో ఏకంగా 38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లాలోని ఆత్మకూరు. నెల్లూరు పట్టణంలో భారీ వర్షాలు కురిసాయి. ప్రకాశం జిల్లాలో బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం ఎడతెరిపిలేకుండా గురువారం మధ్యాహ్నం వరకు కురిసింది. కుండపోత వర్షంతో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల్లో కుండపోతగా వర్షం కురిసింది. స్థానికంగా పాఠశాలలను సెలవు ప్రకటించారు. జిల్లా రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టారు. అయిదు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షించారు.

ముఖ్యంగా తీరప్రాంత గ్రామాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. ప్రకాశం జిల్లాలో సముద్రతీర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా ఆంక్షలు విధించారు. కాకినాడలో ఉప్పాడ, వాకలపూడి, వాకలతిప్ప, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతపురం జిల్లాలో ఎడతెరిపిలేకుండా పడిన వర్షాలకు ఉరవకొండ, వివపనకల్లు మండలాల్లో మిరవ, కంది, జొన్న, వరి పంటలు దెబ్బతిన్నాయి. చిత్రావతి నది పరవళ్ల తొక్కుతూ ప్రవహించింది. నదీపరివాహక ప్రాంతాల ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు కావలసిన ఆహారపదార్థాలను, మంచినీటి అందించాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.16
అశ్వని మ.1.26
వర్జ్యం:ఉ.9.55-11.19 (2)రా.9.58-11.23
దు.ఉ.8.30-9.17, (2) మ.12.24-1.11
శుభసమయం:ఉ.9.00-9.30,సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**మిథునం:** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**కన్య :** వరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**మకరం:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :** బంధువులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరం : మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతిలోని సచివాలయం 5వ బ్లాక్ లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఈ ఎస్ఎల్బీసీ భేటీ కొనసాగింది ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, నాబార్డు అధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా సంఘాలకు సహా వివిధ వర్గాలకు బ్యాంకర్లు అందించాల్సిన రుణాలపై సమీక్షించారు. ఇక ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరమని మంత్రి చెప్పుకొచ్చారు. ముద్ర పిఎంజిపి వ్యవసాయం పారిశ్రామిక రుణాలపై ప్రధానంగా చర్చించారు. ఇక కౌలు రైతులకు రుణాల మంజూరులో కృషి చేయాలనే కోణంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రాయితీ రుణాల మంజూరుపై చర్చించారు. కౌలు రైతుల రుణాలపై ప్రత్యేకంగా డిస్కషన్ చేశారు. ఇక తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని అధికారులు చెప్పుకొచ్చారు. సిబిల్ స్కోరును ప్రత్యేకంగా చర్చించకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. వచ్చే 15 రోజుల్లో రుణాల మంజూరుపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎస్ఎల్బిసి లీడ్ బ్యాంక్ గా ఉన్న యూనియన్ బ్యాంక్ జీఎం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 228 వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి ఆర్థిక వ్యవస్థని నాశనం చేసిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో ఆగిపోయిన సంక్షేమం ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టడమే మా ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సుదీర్ఘమైన తీర ప్రాంతం కష్టపడి పని చేసే యువత ఏపీకి ఉన్న అదృష్టం ప్రధాని అత్యంత అద్భుతమైన స్కీంలు పెట్టి బ్యాంకులకు టార్గెట్లు ఇస్తున్నారు. బ్యాంకులు టార్గెట్లు పూర్తి చేకుండా ఇలా సమావేశాలు పెట్టుకోవడమే సరిపోతుంది. ఒక కో ఆర్డినేషన్ కమిటీ వేసి కనుక్కుంటున్నా ఇంకా ఏదీ ముందుకు వెళ్ళడం లేదని అచ్చెన్నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖా కార్యదర్శి నాగరాజు మద్దిరాల, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ రాష్ట్ర శ్థాయి బ్యాంకర్ల కన్వీనర్ సివియన్ భాస్కరరావు నబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ , జి ఎస్ రావత్, సిడ్బి సిఎండి మనోజ్ మిక్తల్, ఎస్ఎల్బిసి కోఆర్డినేటర్ రాజబాబు, చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత, పరిశ్రమల వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్, ఆర్థిక శాఖా కార్యదర్శి జానకి, అదనపు కార్యదర్శి నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** హెల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరై చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మికి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మికి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరై తెలుసుకోవాలి. వేట గాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మికిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడ వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.

## ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. ఈ విధానాన్ని అనుసరించి, ఆహార శుద్ధి రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా మూడు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. స్థానిక ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు ఉత్పత్తి–మార్కెట్ అనుసంధానంపై దృష్టి సారించే విధంగా సమగ్ర విధానాన్ని విడుదల చేసింది పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఆర్గానిక్ సర్టిఫికేషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ఉత్పత్తులకు విలువ జోడింపు శీతల గడ్డిం గులు, ల్యాబ్‌లకు ప్రోత్సాహకాలు అందించ నున్నట్లు పేర్కొంది. ఈ దిశగా రూ.250 కోట్ల కార్పస్ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

# భారీ వర్షాలతో కూలిన గుడిసెలు: పారుతున్న కలుజులు

## శ్రీకాళహస్తిలో డివిజన్‌లో రోడ్లన్ని అస్తవ్యస్తం- పరిశీలించిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో ప్రజా జీవనం స్థంభించింది.గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలంలో విస్తృతంగా పర్యటించి జనజీవనంలో ఏర్పడ్డ అవాంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు.తొండమనాడు చెరువు కలుజు పారుతుండటంతో పరిస్థితిని పరిశీలించారు.ఏడు గ్రామాలకు ఈ చెరువు ద్వారా సాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఈ ప్రాంతంలో అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు 238 మి.మీల వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులోనే 152 మి.మీల వర్షపాతం నమోదైంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తిలో సాధారణ సగటు వర్షపాతం కన్నా 9 మి.మిలు అధికంగా నమోదైంది.అలాగే ఏర్పేడులో సాధారణ సగటు వర్షపాతం 212.4 మీ.మిలు కాగా 252 మి.మీలు, తొట్టంబేడు మండలంలో సాధారణ సగటు వర్షపాతం 223.9 మి.మీలు కాగా 208 మి.మీలు రేణిగుంట సాధారణ సగటు వర్షపాతం 167.3 మి.మీలు కాగా 183 మి.మీలు నమోదైంది. అంటే అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం కన్నా అధికంగా నమోదైంది. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అల్పపీడనంతో కురిసిన వర్షాల్లో ఒక్క రోజు ఏర్పేడు మండలంలో అత్యధికంగా 98 మి.మీలు వర్షపాతం నమోదైంది. మండలంలోని కందాడు పంచాయతీలోని చిన్నప్పగుంట గిరిజన కాలనీలో పర్యటించారు. ఇక్కడ కూలి గుడిసెలు, నేలకొరిగిన మట్టి ఇళ్ళను గమనించిన కలెక్టర్ వెంకటే శ్వరన్ చలించారు. ఈ గిరిజనులకు ఎందుకు ఇంకా పక్కా ఇళ్ళు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ కాలనీలో జి.గంగమ్మ, చంద్రమ్మ, ఎం.చెంచమ్మ, మట్టి మిద్దెలు కూలిపోవటాన్ని గుర్తించారు. అక్కడ గిరిజనుల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ పేదలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఇంకెంత కాలం మీరు ఇలా కూలిపోయే గుడిసెల్లో నివాసముంటారు?నేను మీకు ఎన్‌టిఆర్ హౌసింగ్ కింద ఇళ్ళు నిర్మించి ఇస్తాము.బాధితులు అందరూ చక్కగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గిరిజన కాలనీ వాసులు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జేజేఎం పథకంలో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ మేరకు ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి రన్నింగ్ వాటర్ కావాలని కోరారు.గిరిజనుల కాలనీ వాసులకు ఇచ్చిన హామీని 'దీపావళి' శుభసమయంలో ప్రారంభించాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులకు సూచించారు.ఇక్కడ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు,పట్టాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం పాల్గొన్నారు.



గిరిజన కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్



## వైఎస్సార్సీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ రాజ్యాంగం దుష్ట చర్యలను సహించమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు. కుట్రలు, కుయుక్తులతో తమను, పార్టీని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్ర స్థాయిలో మూల్యం చెల్లించాల్సిందేనన్నారు. తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పార్టీ నేతలతో సమావేశం అయ్యారు.ఆయఆపార్టీ జిల్లాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. పార్టీ నేతలు,కార్యకర్తలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎవ్వరు ఇందుకు భయపడవద్దని,తగిన రీతిలో బదులిద్దామన్నారు.మీకు అండగా నేను నిలుస్తానన్నారు. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తాను. చంద్రబాబు విష్పచారాన్ని, ప్రభుత్వ దురాగతాలను గట్టిగానే తిప్పి కొడదామన్నారు.. ఈ సమావేశంలో పార్టీ పూర్తి స్థాయి కార్య వర్గాల ఏర్పాటు సహా పలు అంశాలపై చర్చించారు.. బూత్ లెవల్‌లో పార్టీ కేడార్‌ను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసు కోంటున్నట్లు తెలిపారు. త్వరలోనే నియోజక వర్గాల వారీచారు.. ఇక పార్టీ భవిష్యత్ కార్యాచరణపై వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తగిన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## శాంతించిన వరుణుడు - తిరుమలకు తప్పిన తుఫాన్ ముప్పు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం మూడు రోజులు తిరుపతిజిల్లాతోబాటు తిరుమలను వణికించింది. బుధవారం సాయంత్రానికి తిరుపతి,తిరుమల, శ్రీకాళహస్తి, పుత్తూరు, చంద్రగిరి ప్రాంతాల్లో వాయుగుండం ప్రభావం తగ్గుముఖం పట్టింది, గురూవారం ఉదయం తడ సమీపంలో వాయుగుండం తీరం దాటినా శాంతించింది. దీంతో ఊహించినపరిస్థితులకంటే భిన్నంగా వరుణుడు కరుణించాడు. గురువారం ఉదయం 6గంటలకు సూర్యుడు కనిపించడంతో తిరుమల,తిరుపతివాసులు కొంత సంతోషం చెందారు. గత మూడురోజులు అల్పపీడనం ప్రభావంతో వరదలతో అతలాకుతలమైన జనజీవనం గురువారం ఉదయం నుండి కొంత మెల్లగా తేరుకుని పరిస్థితులు చక్కదిద్దుకున్నారు. మరీ తిరుమలను వణికించిన వరదలు గురువారం ఉదయానికి పూర్తిగా చినుకులేకుండా పోయింది. దీంతో తిరుమల ఘాట్‌రోడ్లు కూడా శుభ్రంగా మారాయి. వాహనాలు తిరుమలకు సాఫీగా సాగాయి. ఎక్కడా ఎటువంటి అంతరాయం కలగలేదు. శేషాచలం కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఘాట్ రోడ్లు ఉన్నాయి. మూడు రోజులు బలమైన వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం కూడా రెండోఘాట్‌లో పెద్దపెద్ద బండరాళ్లు జారిపడ్డాయి. వీటిని తొలగించినా భక్తుల్లో భయం తొలగలేదు. గురువారం ఉదయానికి వరదలు పూర్తిగా శాంతించడంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి అధికారులు మరింత దృష్టి సారించారు. తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలు పులు, పూర్తిగా కొండచరియలు జారిపడే అవకాశం ఉంది. గత మూడురోజులు తిరుమలలో 103మిల్లీమీటర్లు వర్షపాతంనమోదైంది. భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి బండరాళ్ళు పడేసూచనలు ఉన్నాయి. తిరుమలకు తుఫాన్‌ముప్పు తప్పింది.



## ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి :మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందిని ఆదేశించారు.ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతోపాటు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ 43వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు.తమ సమస్యలను ఏకరవు పెట్టారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలిసి హత్య చేశారని,విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివిన తన దివ్యాంగ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని గుంటూరు శ్రీ నగర్‌కు చెందిన బొంతల శ్రీనివాసరావు కోరారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా మందడంకు చెందిన పిల్లి పాగ రోశమ్మ విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## సెక్రటేరియట్‌లో అందుబాటులో గుండెపోటు నివారణ ఇంజక్షన్లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం సివిల్ డిస్పెన్సరీలో గుండెపోటు నివారణ ఇంజక్షన్ టెనెక్టెప్లేస్ అందు బాటులో ఉందని, అత్యవసర సమయాల్లో ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.హదస్సా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10వ తేదీన అదనపు ఎస్పీ బి.సాంబయ్య తీవ్రమైన గెండెపటుతో తమ డిస్పెన్సరీకి రాగా వెంటనే ఆయనకు టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి, స్టెబిలైజ్ చేసి ప్రాణాలను కాపాడటం జరిగిందని ఆమె తెలిపారు. సెక్రటేరియట్ 108 వాహనంలో గుంటూరు గవర్నమెంట్ ఆసు పత్రికి తదుపరి వైద్యసేవలకై వెంటనే తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శులు హెల్త్ డైరెక్టర్లు ఉన్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

## విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్ విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఇవాళ విచరాణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాదికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. తమపై రెడ్‌బుక్ రాజకీయం చేయడం సాధ్యం కాదన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.

# తిరుమల సమాచారం

## హిమగిరులుగా ఏడుకొండలు

### - పొంగమంచులో వెంకన్న ఆలయం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత మూడురోజులుగా కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు, జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి.దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి. ౼ెత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్స్లీ హిల్స్‌లో చలి కాలంలో మంచుతో కప్పేసినట్లు తిరుమలలో ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గరుడునిపై మలయప్పఅభయం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నిండుపున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి భక్తులకు గరుడునిపై కటాక్షించాడు. పౌర్ణమిఘడియలు సందర్భంగా రాత్రి 7గంటలకు వాహనమండపం వద్దగరుడునిపై కొలువుదీరిన స్వామివారికి ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం ఆలయ మాఢవీధుల్లో కదిలింది. ఈనెలలో బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని 8వతేదీ రాత్రి విశేష గరుడసేవ జరగ్గా మళ్ళీ గురువారం పున్నమివేళ ఈ వాహనంపై దేవదేవుడు భక్తులను అభయమిచ్చాడు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమలలో మల్టీలెవెల్ పార్కింగ్ పై దృష్టి

### - ట్యాక్సీలు, ప్రైవేటు వాహనాలు నిర్దిష్టమైన పార్కింగ్ ఏర్పాటు - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యతో బాటు వాహనాలు పెరిగిపోతున్నాయని, పార్కింగ్ సమస్య అదిగమించేందుకు మల్టీలెవల్‌పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. తిరుమలకు వచ్చే వివిధ వర్గాల భక్తులు, ప్రైవేటువాహనాలు, ట్యాక్సీలుకు సూచిక బోర్డులు ,నిర్థిష్టమైన పార్కింగ్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులతోబాటు టిటిడి సిబ్బంది కూడా ట్రాఫిక్ క్రమబద్దీకరణలో సేవలందించాలని సూచించారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై గురూవారం సాయంత్రం టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, సిఐ హరిప్రసాద్, విజిలెన్స్ అధికారులతో కలసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రణాళికలు రూపొందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించే ట్యాక్సీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని, విధిగా నిబంధనలు పాటించేలా విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### - మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు రాష్ట్రరవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దత్తాత్రేయ ఆలయంలో నేడు బృందావనార్చన సేవ



**తిరుపతి,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల దత్తాత్రేయ స్వామి మందిరంలో నేడు శుక్రవారం ఉదయం 9.30గంటలకు బృందావనార్చనసేవ జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలంలోని మొగలిచెర్ల గ్రామంలో వెలసిన దత్తాత్రేయ స్వామి మందిరంలో జరిగే ఈ సేవలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఇసుక, లిక్కర్ జోలికొస్తే తీవ్ర పరిణామాలు!

## - ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్

**ఒంగోలు, ప్రభాతవార్త** ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఎమ్మెల్యేల వల్లే వస్తుంది. సంపాదన కోసం వారు నియోజకవర్గంలో ప్రతి దాంట్లో కమీషన్లు తీసుకోవడం ప్రతి పని తమ కనుసన్నల్లో జరగాలని కోరుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వస్తుంది. గత అనుభవాలతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఈ సారి రూట్ మార్చారు. ఎమ్మెల్యేలను మొదటి నుండి కట్టడి చేసి సరైన మార్గంలో వెళ్లేలా చేయాలనుకుంటున్నారు. అందుకే సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. తాజాగా బుధవారం కేబినెట్ భేటీలోనూ అదే చెప్పారు. ప్రత్యేకంగా టీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి అవే హెచ్చరికలు వినిపించబోతున్నారు. గత ప్రభుత్వం ఇసుక దోపిడికి పాల్పడిందని, టీడీపీ ఆరోపిస్తూ వచ్చింది. అందుకే తాము రాగానే ఉచిత ఇసుక పాలసీని ఇస్తామని హామీ ఇచ్చింది. అన్నట్లుగానే ఉచిత ఇసుక పాలసీ తెచ్చింది. కాని చాలా చోట్ల నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. దీనికి కారణం ఎమ్మెల్యేల జోక్యమేనని ఆరోపణలు వచ్చాయి. అంతే కాకుండా మంత్రి ఇలాకలో జరుగుమల్లి మండలం నుంచి ప్రతి రోజు రాత్రులు ఇతర జిల్లాలకు చెందిన 15 టిప్పర్లతో రోజంతా ఇతర జిల్లాలకు ఇసుక తరలిస్తున్నా దానిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారని అన్నారు. రాష్ట్రమంతటా అనేక ప్రాంతాల్లో ఇసుక మాఫియాలు అధికంగా ఉన్నాయి. తాజాగా లిక్కర్ పాలసీ విషయంలో కొంత మంది ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్నారని నివేదికలు చంద్రబాబుకి వచ్చాయి. సిండికేట్ అయ్యారని, లాటరీలో దుకాణాలు వచ్చిన వారిని బెదిరించారని చెప్పుకున్నారు. దీంతో చంద్రబాబు నేరుగా ఇంటిలిజెన్స్ నుంచి నివేదికలు తెప్పించుకుని ఇలాంటి పనులు చేస్తున్న వారికి హెచ్చరిక సంకేతాలు పంపించారు. ఎమ్మెల్యేలు ఇలా అక్రమ సంపాదనకు అలవాటు పడకుండా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మొదట్లోనే వారిని అడ్డుకుంటే సమస్య ఉండదని అను కుంటున్నారు. నిజానికి ఇసుక, లిక్కర్ అనేది ఎమ్మెల్యేలకు ప్రధాన ఆధాయ వనరుల్లో ఒకటిగా ఉండేది. గత ప్రభుత్వంలో ఇది కేవలం పై స్థాయిలో ఉన్న వారికి మాత్రమే ఆదాయ వనరులుగా మారిందని అందుకే వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీకి వ్యతిరేకంగా పని చేశారని చెబుతున్నారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో పాత విధానాలే తీసుకువచ్చినా నిజాయితీగా లిక్కర్ దుకాణాలను వేలం పాటలో దక్కించుకుంటే పర్వాలేదు. కానీ దందాలు చేయాలనుకుంటే మాత్రం సాధ్యం కాదని సంకేతాలు పంపుతున్నారు. ఇలా ఎమ్మెల్యేలు లిక్కర్, ఇసుకలో పదే పదే జోక్యం చేసుకుంటే ప్రజావ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది అందుకే వారిని కట్టడి చేస్తున్నారు.

వార్త

దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూ కాదు. రెండూ ఫలితాలే. అవీ మన చర్యలననుసరించి మాత్రమే.

-ఆర్.జి.ఇంగర్సాల్

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వ విద్య!

రానురాను ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణలో విద్యాప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయి. విద్యనేకాదు విద్యార్థులతోసహాఏకంగా విద్యాసంస్థలను అమ్ముకొని వ్యాపారంచేసే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాట కొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు కాంట్రాక్టర్లు వీరందరిని మించి రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగే సామర్థ్యంగల అధికారులున్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో విద్యను అందించే సామాజిక బాధ్యతగా భావించి నిర్వాహకులు ఆ బడులు నడిపేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.పాఠశాల విద్యతోనే చదువులకు స్వస్తి చెప్తున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉండొచ్చు. మొన్న కరోనా సమయంలో బడులు నెలల తరబడి మూతపడడంతో బడిబాట వదిలిపెట్టారు. ఇప్పుడు తిరిగి తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించినా కొనసాగలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నాణ్యత అయినచదువు లభ్యంకాదనే నమ్మకం రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రభుత్వ విద్యకు దూరమైపోతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలంగాణప్రభుత్వం కొత్తగా యంగ్ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల భవనాలకు మొన్నఆదివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ప్రతిపాఠశాలలో 2,500మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేవిధంగా తొలిదశలో ఇరవైఎనిమిది నియోజకవర్గాల్లోయంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ఒకేసారి శంకుస్థాపన చేయాలని నిర్ణయించినా కొన్ని అనివార్య కారణాల వల్ల ఇరవై భవనాలకు శంకుస్థాపన చేశారు. పేద, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ పాఠశాలల ద్వారా కృషిచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో జరిగిన బహిరంగసభలో ప్రకటించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గా లకు విస్తరించే ప్రతిపాదనలున్నాయి. ఈ పాఠశాలల్లో నైనా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందా?అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మౌలికవసతులు, అవసరం మేరకు సిబ్బంది చేకూర్చగలుగుతారా? అంతర్జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలు అందించేవిధంగా బోధకులకు శిక్షణ ఇప్పించగలుగుతారా? లాంటి ప్రశ్నలు ఎన్నో కిందిస్థాయిలోతర్జనభర్జనలు అవుతున్నాయి. వాస్తవంగా చూస్తే పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని రాజకీయ జోక్యంతోనే విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపేమొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు.గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వపాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. మొన్న శాసనసభ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యకు సంబంధించి విస్తుపోయేవిషయాలు వెలుగుచూశాయి. 2021-22లో విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్ఫైలక్షల డెబ్బైఎనిమిది వేల నూటఎనభై తొమ్మిది మందిఉండగా, ప్రైవేట్‌బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23నాటికిప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతగ్గి, ప్రైవేట్ స్కూళ్లలోపెరిగిపోయింది. సర్కారు బడుల్లోకంటే ప్రైవేట్ స్కూళ్లలో దాదాపు రెండు లక్షల మందికిపైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24నాటికి ప్రభుత్వ స్కూళ్లవారీసంఖ్య మరింత దిగజారింది.సర్కారు బడుల్లో ఇరవైఆరులక్షల ముప్ఫైఆరువేల ఆరువందల ముప్ఫైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్ఫైనాలుగు లక్షలకు పైగా ప్రవేశాలు చేరుకున్నాయి. అంటే ప్రస్తుతం దాదాపు ప్రభుత్వస్కూళ్లకంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ప్రవేశాలు పొందారు.ఇదేపరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? కారకులెవరు,కారణాలు ఏమిటి అనేది అటు పాలకులకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ తెలియందేమీకాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకుబాగానే ఉంటున్నాయి.ఆచరణకువచ్చేసరికి అసలు సమస్యలు బయటకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా విద్యా రంగంపై వేలాది కోట్లు వెచ్చిస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.బాలబాలికలనుభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే కొత్తకొత్త పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేయడం కాదు విద్యా ప్రమాణాలు పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### యుద్ధాలను పట్టించుకోని యుఎన్ఓ

భయంకరమైన మొదటి ప్రపంచ యుద్ధం ముగిసాక 1920లో యుద్ధ నివారణ నిమిత్తం నానాజాతి సమితి ఏర్పడింది.1939లో రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. దీన్ని కట్టడి చేయడంలో విఫలమైన కారణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 1945లోపెద్ద దేశాల కలయికతో ఐక్యరాజ్యసమితి నిర్మితమయింది. కానీ యుద్ధోన్మాదులు యుద్ధాలను చేస్తూనేఉన్నారు.అపార ప్రాణ నష్టం, ఆస్తిపాస్తులుధ్వంసం జరుగుతూనేఉంది. కానీ ఐక్యరాజ్య సమితిలోనిసెక్యూరిటీ కౌన్సిల్ యుద్ధాలను నియంత్రించలేక తన చేతకానితనాన్ని నిరూపించుకుంటున్నది. మన దేశం మీద చైనా, పాకిస్థాన్‌లు అడపా దడపా యుద్ధాలను చేస్తూనే ఉన్నాయి. ఏ యుద్ధాలు జరిగినా యుఎన్ఓలో చలనం మాత్రం కనబడుట లేదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఓట్ల రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

సనాతన ధర్మం గురించి డిప్యూటీ సిఎమ్‌గారు న్యాయసమ్మతంగా పోరాడుతుంటే ఆయన ఏమిచేసినా ఏవో అర్థంపర్థం లేని వీడియోలు పెట్టి, చెత్త ఇన్‌స్టాగ్రామ్‌లు జోడించి కొంత మంది ప్రజ్ఞాపాటవాలు తమకే అన్న భావనతో ఆయనను అదే పనిగా దూషించడం చేస్తున్నఈ పెద్ద మనుషులకు,సెక్యూలరిజంఅంటే వారేస్వయంగా శాసనాలు రాసినట్టు ఫోజుకొట్టు ఈ మహానుభావులు మరీ హిందూదేవతల విగ్రహాల ధ్వంసాలు, వాటికి చేసే అవమానాల గురించి నోరు విప్పరే.తేలుకుట్టిన దొంగల్లగానోరు కుట్టేసుకున్నారేందుకు? కేవలంవిషయాలను రాజకీయంగా మలచి మతాలను మనుషులనువిడదీసి పైశాచిక ఆనందం పొందడం న్యాయమా?.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### రెగ్యులర్ వి.సిల నియామకం చేపట్టాలి

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ ఉపకులపతి పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. వివిధఐ.ఏ.ఎస్ అధికారులను ఇన్చార్జి వి.సిలుగా నియమించారు.వారు సక్రమంగా యూనివర్సిటీ వైపు రాకపోవడం సమస్యలు తెలుసుకోకపోవడం వల్ల యూనివర్సిటీలలో పాలన గాడి తప్పింది. రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు.తక్షణమే అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ విసిలను నియమించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజీనామా చేయండి

రాష్ట్రానికి బదలీ అయిన ఐ.ఎ.ఎస్ అధికారులు, రాష్ట్రంలో పనిచేయడానికి విముఖతతో డిఓపిటి ఆదేశాలపై క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడా చుక్కెదురవడంతో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా వీరి పిటిషన్‌ను తిరస్కరించినందున వీరు వెంటనే తమఉద్యోగాలకు రాజీనామా చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది.ఇష్టంలేని చోట పనిచేసినా, ప్రజలకు ఏమాత్రం సేవ చేయరు! నిజానికి ఇటీవలి కాలంలో ఈ ఐ.ఎ.ఎస్.లు ఏమాత్రం సేవా భావంతో పనిచేయడం లేదు. అధికారంలోఉన్నవారితో లాలూచీ అయిప్రజలను పిండుకు తింటున్నారు. వీరికి భారీవేతనాలు, సకల సదుపాయాలు కల్పించినా పనికిపోతురాజు,తిండికి తిమ్మరాజుల్లాతయారయ్యారు. అసలు కాలం చెల్లిన ఈఐఎఎస్ వ్యవస్థను రద్దు చేయాలి. జమిలి ఎన్నికల కంటే ఇది ముఖ్యమైన అంశం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అంతరిక్ష ప్రయోగాల్లో అద్భుతం

అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష రంగ సంస్థ స్పేస్ ఎక్స్ అద్భుతం సాధించింది. ఇందుకు దక్షిణ టెక్సాస్‌లోని స్టార్ బేస్ ప్రయోగ వేదిక సాక్ష్యంగా నిలిచింది. రాకెట్‌ను నింగిలోకి పంపాక బూస్టర్‌ను మళ్లీ వినియోగించేందుకు సాయపడే కొత్త రకం సాంకేతికతను స్పేస్ ఎక్స్ విజయవంతంగా పరీక్షించింది. రాకెట్‌లోని 71 మీటర్ల ఎత్తైన బూస్టర్ స్పేస్ క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపిన ఏడు నిమిషాల తర్వాత మళ్లీ లాంచ్‌ప్యాడ్‌కు వచ్చి చేరింది. భారీ ఫస్ట్ స్టేజీ బూస్టర్ తిరిగి లాంచ్ ప్యాడ్‌కు తిరిగి రావడం ఇదే తొలిసారి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సుప్రీం మొట్టికాయలు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతీ శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఢిల్లీకి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను దహనం చేయడమే. ఆయా ప్రభుత్వాలు తూతూ మంత్రంగా జరిమానాలతో సరిపెడుతూ పంట వ్యర్థాల నిర్వహణ సరిగ్గా పట్టించుకోవడం లేదు. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు ఆయా ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది. కాలుష్య రక్కసిపై పోరులో విజయం సాధించాలంటే పౌరసమాజం బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యుపిఎస్‌తో లాభనష్టాలు ఇవే!

**పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సి లు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది.**

సి.వి.ప్రసాద్

దేశంలో, రాష్ట్రంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు పరచాలంటూ 2004 సెప్టెంబర్ నుండి ఉద్యోగ వర్గాలన్నీ డిమాండ్ చేస్తూనే ఉన్నవి. కాని వస్తూపోతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు.కాని అసలుసమస్య 2019 నుండి ప్రారంభమైంది. ఓపిఎస్ ఇస్తామన్న వారి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభమైంది వారం రోజులే అయినా ఓపిఎస్ అమలుకు నోచుకోలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో రేకెత్తించిన ఉద్యమ జ్వాలలు ప్రభుత్వంతో చర్చల వైపు అడుగులు వేశాయి. దీంతో అసలు రంగు బయటకు వచ్చేసింది. సిపిఎస్ రద్దు చేసే ప్రసక్తే లేదని తేలిపోయింది. జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విధానం వెలుగులోకి వచ్చింది. జిపిఎస్‌ను గట్టిగా వ్యతిరేకించే ఉద్యమాలు ఏపీలో జరగకపోవటం వల్లే అసెంబ్లీ తీర్మానాలు, యాక్ట్‌లు, ఉత్తర్వులు వెలువడ్డాయి. 21 అక్టోబర్ 2023 నుండి ఉద్యోగులకు వర్తించేలా జీవో 54 విడుదలైంది. ఇంత జరుగుతూ ఉండగానే ప్రభుత్వం మారిపోయింది. సిపిఎస్ రద్దుపై ఆశలు చిగురించే విధంగా అడుగులు వేయాల్సిన కొత్త ప్రభుత్వం జిపిఎస్ అమలు తేదీని నోటిఫై చేస్తూ, పాత గెజిట్ విడుదల చేయటం వివాదాస్పదంగా మారింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ జిపిఎస్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించటంతో ఉద్యోగ సంఘాలు హర్షించాయి. దేశవ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పింఛను పథకంపై వెల్లువెత్తుతున్న నిరసనలను గుర్తించిన ఎన్‌డిఏ-2 ప్రభుత్వం ఎస్‌పిఎస్ సమీక్షించుటకై కేంద్ర ఆర్థిక కార్యదర్శి ఆధ్వర్యంలో గత ఏడాది కమిటీని వేయటం జరిగింది. సిపిఎస్ సమీక్ష కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్)పై పలు సిఫారసులు చేసింది. వీటిని ఆమోదిస్తూ కేంద్ర క్యాబినెట్ 24 ఆగస్టు 2024 నిర్ణయం ప్రకటించింది. యుపిఎస్‌తో 25లక్షల మంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల అభీష్టం మేరకు 90లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు లబ్ధి పొందేటట్లు రూపొందించారు. వీటిలో మూడు అంశాలు ముఖ్యమైనవి. 25 ఏళ్ల సర్వీస్‌కు పూర్తి పెన్షన్, ఉద్యోగి (పింఛనుదారుడు) మరణించిన సందర్భంగా 60 శాతం కుటుంబ పింఛన్,పదేళ్ల సర్వీసు నుండి ఉద్యోగులకు కనీస పింఛను 10,000 కల్పిస్తామంటూ, ఇతర పింఛను ఆర్థిక లాభాలపై స్పష్టమైన వైఖరి వెల్లడించలేదు. 28 ఏళ్లకు పూర్తి పింఛను ఓపిఎస్‌లో వస్తే యుపిఎస్‌లో 25 ఏళ్లకే చెల్లిస్తారని పేర్కొన్నారు. ఇది ఓపిఎస్ కంటే యుపిఎస్‌లోనే మేలు కలిగిస్తున్నది.ఓపిఎస్‌లో చివరి మూల వేతనం ఆధారంగా పింఛను లెక్కిస్తారు. కాని యుపిఎస్‌లో 12 నెలల మూల వేతన సగటును పింఛనుగా నిర్ణయిస్తారని తెలపటం వల్ల కొంతమేర పింఛను తగ్గే అవకాశం ఉంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముగానే యుపిఎస్ కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేయటం జరిగింది.ఇది ఉద్యోగుల సర్వీస్ పెన్షన్ హక్కును పూర్తిగా కాలరాస్తుంది. వేతనంలో మూలవేతనం కరువు భత్యాల మొత్తంలో 10శాతం కొత్త పెన్షన్‌కు మినహాయింపులు కొనసాగిస్తూ దీనికి ప్రభుత్వం జమ చేసే అనుబంధం మొత్తాన్ని 14 నుంచి 18.5




శాతానికి పెంచారు. మొత్తం కాంట్రిబ్యూషన్ ఉద్యోగినచ్చిన పథకాలలో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవటం, పదవీ విరమణ నాడు దాచుకున్న మొత్తాలు, చెల్లింపులపై స్పష్టత లేకపోవటం యుపిఎస్ లోపం. యుపిఎస్‌లో హామీ ఇవ్వబడిన పెన్షన్,కుటుంబ పెన్షన్,కనీస పెన్షన్‌పై ఆల్ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా కరువు భత్యం చెల్లిస్తామన్నారు. కాని పిఆర్‌సిని అనువర్తింప చేస్తామని తెలపలేదు. దీంతో మూలపింఛను జీవితకాలంలో మార్పు ఉండదు. దీంతో జీవన భద్రతకు ఆటంకం కలగక తప్పదు. సూపర్ యాన్యుయేషన్ పదవీవిరమణ తేదీ నాటికి గ్రాట్యూటీతో పాటు (మూల వేతనం + కరువు భత్యం)లో 1/10 వంతు నెలవారీ పారితోషికం పూర్తి చేసిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు చెల్లిస్తామని, ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదనే యుపిఎస్ నియమం ఓపిఎస్‌లో మూలపింఛను తగ్గించే కమ్యుటేషన్ పెన్షన్ ఆర్థిక లాభాన్ని పోలిఉంది.దీంతో 40 శాతం పెన్షన్ తగ్గే ఓపిఎస్ కమ్యుటేషన్ నిబంధనకు ఉపశమనం కలిగించినట్లయింది. ఇక్కడ యుపిఎస్ నిబంధన ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నదని స్పష్టం అవుతున్నది.ఇక్కడ పింఛను ఆర్థిక లాభం తగ్గిందేగాని నెలవారీ పింఛనులో కోత పడలేదు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, డెత్ కంరిటైర్మెంట్ గ్రాట్యూటీ,సర్వీసుగ్రాట్యూటీ లెక్కింపు విధానంపై యుపి ఎస్‌లో స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ పింఛను ఉద్యోగి మరణానంతరం హామీ ఇవ్వబడిన పింఛన్‌లో 60 శాతం చెల్లిస్తామని యుపిఎస్ నిబంధన తెలియజేస్తున్నది. కాని సర్వీసులోఉండి ఉద్యోగి మరణించినప్పుడు చెల్లించే కుటుంబ పింఛనుపై స్పష్టత లేదు. యుపిఎస్‌లో ఓపిఎస్ పెన్షన్ తగ్గింపు లేకుండా చెల్లించే ఎన్‌హాన్స్‌డ్ ఫ్యామిలీ పెన్షన్‌కు తిలోదకాలు ఇవ్వటం జరిగింది. నార్మల్ కుటుంబ పింఛన్ మాత్రమే కొనసాగిస్తున్నట్లు యుపిఎస్‌లో స్పష్ట పరిచారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులకుజీవన భద్రత కొంతమేర తగ్గినట్లుఅయింది.ఏప్రిల్ 2025 నుండి యుపిఎస్ అమలుకు కేంద్రం ఆమోదిస్తూ రాష్ట్రాల్లో కూడా అమలుకు ఐచ్ఛికం చేసింది. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎటువంటి వేతన మినహాయింపులు లేకుండా ఓపిఎస్ విధానంతో భద్రతగల నెలవారీ పింఛను,గ్రాట్యూటీ కమ్యుటేషన్ మొదలగు పింఛన్ ఆర్థిక లాభాలు లభిస్తాయి. కాని నెలవారీ వేతన కత్తిరింపులతో యుపిఎస్‌లో అరకొర భద్రత లేనిపింఛను, కుటుంబ పింఛను, గ్రాట్యూటీ చెల్లిస్తారు.ఈ తేడాను ప్రభుత్వంవెచ్చించే 15.5శాతం మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ సమన్వయం చేస్తుందన్న ఆశ లేకుండా పోయింది. పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సి లు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది.

# మేక్ ఇన్ ఇండియా ఉద్యోగ ఉత్పత్తి ఎంత?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

రెండువేల పద్నాలుగు సెప్టెంబరు 25న ప్రారంభించిన మేకిన్ ఇన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగితను పెంచాలని అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ,విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలిరోజుల్లోనే నిర్ణయించారు. 2014 నుంచి 2023వరకు ఎఫ్‌డిఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఎఫ్‌డిఐ నిబంధనలను సులభతరం చేయడం వలన వ్యాపారాన్ని సులభంగా కొనసాగించడానికి వీలు కల్పించడం వలన ఈ ఎఫ్‌డిఐలు భారీగా పెరిగాయి.ఆటోమొబైల్ రంగంలో పురోగతి, ఫార్మాస్యూటికల్ రంగం గ్లోబల్ హబ్‌గామారడం, ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి, రక్షణ రంగంలో కూడా స్వాలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు,విద్యుత్ నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే జరిగింది. ఆర్థికాభివృద్ధిలో 10 సంవత్సరాల ఫలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టేకాలానికిఫలాలు అందుకునే కాలానికి మధ్యగల కాలం చాలా ఎక్కువనే చెప్పాలి. ఈపథకాన్ని ప్రారంభించిన పాలకులు పది సంవత్సరాల కాలం వారే అధికారంలో ఉండటం గమనార్హం. అభివృద్ధి స్థాయిని పెంచలేకపోవడానికి ఈ పథకం పురోగమనానికి అనేకరంగాల అల్పాభివృద్ధికి అవరోధాలున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధిలేకపోవడం మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఒకవైపు, మరొకవైపు స్వదేశీ విదేశీ పెట్టుబడులే మేక్ ఇన్ ఇండియా ముందుకు తీసుకొనిపోలేక పెట్టుబడిదారులకు ముందుగా దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడులు పెట్టలేరు. అటువంటప్పుడువీరిపై ఆధారపడ్డ మేక్ ఇన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. 2014లో జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 15నుండి 25శాతానికి పెంచాలని పారిశ్రామిక రంగంలో అదనంగా 100 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పించాలని 2014లో ఏర్పడిన కొత్తప్రభుత్వం నిర్ణయించింది. 2001-2012 మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తుల వాటా జిడిపిలో 8.1శాతం కాగా 2012-2023 మధ్యకాలం నాటికి 5.5శాతం పడిపోయింది. స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 2013-14లో 16.7శాతం కాగా 2023-24నాటికి 15.9 శాతానికి తగ్గిపోయింది. మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉద్యోగిత శాతం 2012లో 12.6శాతం కాగా 2023 నాటికి 11.4 శాతానికి తగ్గిపోయిందని ఎన్ఎస్ఎస్ఓ అధికారికంగా తెలియచేసింది. అత్యధికంగా ఉద్యోగితను ఉపాధిని కల్పించే అసంఘటిత రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుండగా 2022-23 నాటికి 30.6 మిలియన్లకు తగ్గిపోయింది. అనగా 8.2 మిలియన్ల మంది అసంఘటిత రంగంలో నిరుద్యోగులైనారు.ఫలితంగా 2018-19లోశ్రామిక జనాభాలో 42.5శాతం వ్యవసాయరంగంలో పనిచేస్తుండగా 2022-23 నాటికి 45.8 శాతానికి పెరిగిపోయింది. ఈ విధంగా మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగితను కల్పించే బదులుగా నిరుద్యోగిత పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్నతరహా,మధ్యతరహా పరిశ్రమలనునిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండు,పెట్టుబడులలో ఆర్థికవ్యవస్థలో తగ్గిపోయిప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది.ఫలితంగా 2024 ఆకలి సూచికలో 127దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది.కొనుగోలు శక్తి లేకప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 10 సం॥లైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశప్రజలకు నిరాశ మిగిలింది.

# భారత్‌పై అమెరికా ఎన్నికలు ప్రభావం చూపేనా?

డా: చిట్యాల రవీందర్


అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఆధారపడి, భారత్‌తో అమెరికా సంబంధాలు ఎలా మారతాయో అనేది మనకు ముఖ్యం. బైడెన్ ప్రస్తుత అధ్యక్షుడు, కమలా హారిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పటి పరిస్థితి అలా వుండగా, 2020లో ఈ ఇద్దరు నాయకత్వంలో, అమెరికా-భారత్ సంబంధాలే కొద్దిగా సుస్థిరంగా ఉన్నాయి. ఈ కాంపైన్ గెలిస్తే, పలు మార్పులు, ముఖ్యంగా వలసవాదులు, వాణిజ్యం, సాంకేతిక సహకారం, పౌర హక్కుల పరిరక్షణలో చూపించే సానుకూల ధోరణి కనిపించవచ్చు. భారత వలసవాదులకు ముఖ్యంగా హెచ్-1బి వీసాల కోసం సౌకర్యాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. భారతీయ ఐటి వర్కర్లకు ఇది చాలా ఉపయోగకరం. ఆర్థిక సహకారం అంశం పరిశీలిస్తే భారత్, అమెరికా మధ్య వ్యాపార, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి. యూఎస్ టెక్నాలజీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావటానికి బైడెన్-హారిస్ పాలన మరింత ప్రోత్సాహకరంగా వుండవచ్చు. ఈ విషయంలో, భారత్‌కు పర్యావరణ అనుకూల సాంకేతికత, ఎనర్జీ ట్రాన్సిషన్‌కు మద్దతు లభించే అవకాశం ఉంది. ఇక మన దేశానికి ముఖ్యమైన భారతీయ అమెరికన్ వలసవాదుల విషయాన్ని చూస్తే, కమలా హారిస్ భారతీయ మూలాలు కలిగిన నేత కావటంతో, ఆమె వలసవాదుల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిఉంటారు. ఇక డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే ఆయన అధ్యక్షతన 2016 నుండి 2020వరకు ఉండిన విధానాలను కొనసాగించవచ్చు. అయితే, ఆయన విధానాలు పలు అంశాల్లో కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా వలస విధానాలు, చైనా పట్ల వ్యతిరేక విధానాలు గతంలో కొన్ని వున్నాయి. ట్రంప్, చైనా పట్ల కఠినంగా ఉన్నారు. ఇది భారత్‌కు లాభసాటిగా ఉంటుంది. చైనా-భారత్ విభేదాల సమయంలో ట్రంప్ భారతీయ సైనిక, వ్యాపార ప్రయోజనాలను కాపాడినట్లు ఉన్నారు. చైనా వ్యతిరేక విధానాలు భారత్‌కు సహాయపడే అవకాశం ఉంది. భారత్-అమెరికా రక్షణ ఒప్పందాలు గమనిస్తే,ట్రంప్ పాలనలో బలంగా పెరిగాయి. ఆయన గెలిస్తే, ఈ సహకారం కొనసాగవచ్చు. భారత్‌కు అమెరికా నుండి మరింత రక్షణ పరికరాలు దిగుమతి చేసుకోవచ్చు. వలస విధానాలు చూస్తే,ట్రంప్ వలసవిధానాలు కఠినంగాఉంటాయి.హెచ్-1బి వీసాలపై ఆయన నిర్దిష్ట చర్యలు తీసుకోవటం వల్ల భారతీయ ఐటి వర్కర్లకు ఇబ్బందులు రావచ్చు. అంతర్జాతీయ సహకారం పరంగా చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానానికి కట్టుబడి ఉంటారు. ఈ విధానం వల్ల భారత్, అమెరికా మధ్య వ్యాపార ఒప్పందాలు కష్టసాధ్యమవొచ్చు. కాని,అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మద్దతు ఉండే అవకాశం ఉంది.ఇందువల్ల, భారత్ కోసం సరైన నాయకత్వం ఎవరిదన్నది, ఆ దేశం తన ప్రాధాన్యాలను బట్టినిర్ణయించుకోవటం మంచిది.భారతదేశ విదేశాంగ విధానం పట్లహారిస్, ట్రంప్ విధానాలను పరిశీలిస్తే, ఒక్కో నేత ఒక్కో విధానాన్ని అవలంబిస్తారు. భారత్‌తో సంబంధాలు ఇలా ఉంటాయన్న దానిపై వారిదృక్పథం,గత అనుభవాలు, తాజా రాజకీయ పరిస్థితులను ఆధారంగా తీసుకోవాలి. కమలా హారిస్ బైడెన్ ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున, ఆమె విదేశాంగ విధా



నం బైడెన్ విధానాలనే కొనసాగించవచ్చు. 2020 నుండి బైడెన్ పాలనలో భారత్-అమెరికా సంబంధాలు సుస్థిరంగా ఉండటం గమనార్హం.పారదర్శకత, మౌలికత అంశం ముఖ్యమైనదే. హారిస్, మౌలిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు వంటి అంశాలపై దృష్టి సారించవచ్చు. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పౌరహక్కుల పరిరక్షణకు మద్దతు ఇవ్వవచ్చు.ఇది భారత్‌కు ఒక విధంగా అనుకూలంగా ఉంటే, మరోవైపు జాతీయ భద్రతా వ్యవహారాల్లో అంతరాయం కలిగించే అంశాలు బయటపడొచ్చు. పర్యావరణ విధానం పరిశీలిస్తే, హారిస్, బైడెన్ పర్యావరణ పరిరక్షణపై గట్టి నిర్ణయాలు తీసుకుంటారు. ఇది భారతదేశంలో పర్యావరణ సమస్యలపై మరింత సాంకేతిక, ఆర్థిక సహాయం లభించవచ్చు.చైనా వ్యతిరేకత అనేది ఇంకోఅంశం. బైడెన్-హారిస్ ప్రభుత్వానికి చైనా పట్ల మితవాదమైన ధోరణి ఉంటుంది. కాని పూర్తిగా సానుకూలంగా అనిపించదు. భారత్-చైనా సరిహద్దు సమస్యల్లో పరోక్ష మద్దతు ఇవ్వవచ్చు. కాని ట్రంప్ కంటే కఠినమైన చైనా వ్యతిరేక విధానం కనిపించకపోవచ్చు. ట్రంప్ విదేశాంగ విధానం ప్రత్యేకం. ట్రంప్ విదేశాంగ విధానం తన "అమెరికా ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి ఉంటుంది. ఆయన భారత్‌తో తన క్షేత్రస్థాయి రాజకీయాలను బలపరిచే ప్రయత్నం చేశారు. భారతదేశం పట్ల సహానుభూతితో వ్యవహరించారు. దీనివల్ల, భారత్‌కు రక్షణ సామగ్రి, సైనిక సహకారం పెరిగింది.ఆయన తిరిగి గెలిస్తే, భారత్‌కు మరిన్ని రక్షణ పరికరాలు, సైనిక సహకారం అందించవచ్చు. ఆర్థిక సంబంధాలు చూస్తే, ట్రంప్ వ్యాపార విధానాలు, ముఖ్యంగా టారిఫ్‌ల అమలు,వాణిజ్య సంబంధాలపై కఠినంగా ఉంటాయి. భారతదేశం ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, దిగుమతుల పరంగా ఎవరి గెలుపు మెరుగ్గా ఉంటుంది అనేప్రశ్న, అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలను ఎంతగా ప్రోత్సహిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. బైడెన్-హారిస్ గెలిస్తే, వాణిజ్య సంబంధాలు ఆలోచిస్తే, బైడెన్-హారిస్ పాలన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలపై మరింత స్వేచ్ఛను చూపించే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ ఎగుమతులు, అమెరికా మార్కెట్లోకి దిగుమతులు పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. సాంకేతిక సహకారం విషయం ఆలోచిస్తే, బైడెన-హారిస్ పాలన భారతదేశంలోని సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకరంగా ఉండవచ్చు. మళ్లీ ఈ విధానం భారతీయ కంపెనీలు అమెరికా టెక్నాలజీ మార్కెట్లో మరింత భాగస్వామ్యం పెంచుకోవటానికి, భారతదేశంలో మరింత సాంకేతిక వృద్ధికి దోహదపడుతుంది. వలస విధానం, హెచ్-1బి వీసాలపై సానుకూల విధానం భారత ఐటి రంగానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటివి భారతదేశానికి విదేశీ కరెన్సీ ప్రవాహాన్ని పెంచు తాయి.తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తాయి. పర్యావరణ ఆధారిత వ్యాపారాలు అనేవి, పర్యావరణ అనుకూల వ్యాపా రాలు, శుద్ధమైన ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా బైడెన్- హారిస్ పాలన ఆర్థిక విస్తరణకు మరింత అవకాశాలు ఇవ్వ వచ్చు.ముఖ్యంగా శుద్ధమైన ఇంధనరంగాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే,టారిఫ్‌లు,వాణిజ్య అనుమతులు స్థితి చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానం కింద, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాల్లో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఇది భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతులపై నెగిటివ్ ప్రభావం చూపవచ్చు. అయితే, ట్రంప్ చైనా పట్ల వ్యతిరేక విధానం కొనసాగితే, భారతదేశానికి ప్రత్యామ్నాయసరఫరాదారు అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్లో చైనాతో పోటీ చేసే ఉత్పత్తుల్లో. రక్షణ రంగంలో భారతదేశం అమెరికా నుండి పరికరాలు కొనుగోలు చేయటంవలన ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయి. ఇది భారతీయ వ్యాపారులకు, ఉత్పత్తులకు అమెరికాలో మరింత అవకాశాలను తెరిచి పెట్టవచ్చు.

# పాక్‌నుంచి ఆయుధాలు, 25 లక్షల క్యాష్‌డీల్

## బాలీవుడ్ నటుడు సల్మాన్‌ను హత్యచేసేందుకు లారెన్స్ బిష్ణోయ్ పథకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను హత్యచేసేందుకు 25 లక్షలు సుపారీ కాంట్రాక్టు తీసుకున్నారని నవీముంబయి పోలీసులు తమ ఛార్జిషీట్‌లో చెప్పారు. మహారాష్ట్రలోని పన్వేల్‌లో ఉన్న ఫామ్ హౌస్‌లోనే సల్మాన్‌ను కాల్చిచంపాలని దుండగులు రెక్కీ కూడా నిర్వహించినట్లు ఛార్జిషీటులో వివరించారు. ఇందులో ఐదుగురి పేర్లు ఉన్నాయి. 25 లక్షల క్యాష్‌తోపాటు పాక్‌నుంచి రప్పించిన ఎకె 47, ఎకె 92, ఎం16 రైఫిళ్లు కూడా సమకూర్చుకున్నట్లు వివరించారు. టర్కిష్ తయారీ జిగానా ఆయుధం కూడా వీరికి ఇచ్చినట్లు తెలుస్తోంది. పంజాబి గాయకుడు సిద్దూ మూసేవాలాను చంపినట్లే ఫామ్‌హౌస్‌లో సల్మాన్‌ను కూడా హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తమ ఛార్జిషీటులో వివరించారు. 18 ఏళ్లలోపు వారినే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇందుకోసం నియమించిందని వీరంతాకూడా పూణె, రాయ్‌గఢ్, నవీముంబయి,థాణె, గుజరాత్ ప్రాంతాల్లో నక్కి ఉన్నట్లు పోలీసులు వివరించారు. సల్మాన్‌ఖాన్ కదలికలు మొత్తం 60 నుంచి 70 మంది నిఘాలో ఉంచారని, ప్రత్యేకించి బాంద్రా ఇల్లు, పన్వేల్ ఫామ్ హౌస్, గోరేగాంవ్ ఫిలిమ్ సిటీ ఈ మూడుచోట్ల ఎక్కువ నిఘా పెట్టారన్నారు. 2023 ఆగస్టు, 2024 ఏప్రిల్ మధ్య కాలంలోనే ఈకుట్రకు పథకరచన జరిగిందని ఛార్జిషీటులో వివరించారు.

హర్యానాలోని పానిపట్‌నుంచి అరెస్టుచేసిన సుక్కా అనే నిందితుడు మొత్తం కుట్రవివరాలు వెల్లడించారు. అజయ్ కశ్యప్ అలియాస్ ఎకె మరో నలుగురు ఈ కుట్రలో భాగం అయ్యారని, ఇందుకు సంబంధించి కశ్యప్ టీమ్ రెక్కీ కూడా చేసిందని తేలింది. అయితే సల్మాన్‌కు ఉన్న టైట్ సెక్యూరిటీ, ఆత్యాధునిక ఆయుధాలతో గార్డులు ఉండటంతో ఆతడిని అంతంచేయాలంటే అత్యాధునిక ఆయుధాలు అవసరం అవుతాయని అన్నారు. ఇందుకోసం సుక్కా పాకిస్తాన్ ఆయుధ వ్యాపారి డోగార్‌ను విడియోకాల్‌లో సంప్రదించి ఎకె 47 మరికొన్ని అత్యాధునిక ఆయుధాలు కావాలనికోరారు.

డీల్ కుదిరిందని, డోగార్ ఆయుధాలు సమకూర్చినట్లు వెల్లడించారు. 50శాతం అడ్వాన్సు చెల్లింపులు మిగిలిన మొత్తం ఆయుధాలు భారత్‌లో డెలివరీ అయిన తర్వాత ఇస్తామన్న ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే కెనడాలో ఉన్న గోల్డీబ్రార్‌నుంచి సంకేతాలకోసం ఎదురుచూస్తున్నారు. అలాగే లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ నుంచి కూడా ఆదేశాలు అందాల్సి ఉంది. కన్యాకుమారిలో ఈషూటర్లు సమావేశం అయి 48 ఏళ్ల నటుడిని చంపేందుకు నిర్ణయించారు. కన్యాకుమారినుంచి పడవలో శ్రీలంకకు వెళ్లి అక్కడినుంచి దర్యాప్తు అధికారులు రాలేని దేశానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నారు.

బాంద్రాలో తన ఇంటిముందు కాల్పులుజరిగిన సంఘటనపై దర్యాప్తుచేస్తున్న పోలీసులకు పన్వేల్ ఫామ్ హౌస్ సంఘటన తెలిపింది. దీనితో సల్మాన్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇపుడు సల్మాన్ మిత్రుడు ఎన్సీపీ నేత బాబా సిద్ధీఖీహత్యతో సల్మాన్‌కు బందోబస్తును మరింత పటిష్టం చేసారు. సిద్ధికీ ఎన్సీపి అజిత్‌పవార్ వర్గం నాయకుడు. బాంద్రాలోని నిర్మల్‌నగర్‌లోనే ఆయన్ను బిష్ణోయ్ అనుచరులు కాల్చి చంపిన సంగతితెలిసిందే. ఇపుడు ఆయన కుమారుడు కూడా తమకు టార్గెట్ అయినట్లు చెప్పారు.

## మలావితో దౌత్యబంధంలో మొదటి దేశం భారత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**లిలాంగ్వే(మలావి), అక్టోబరు 17:** భారత్ మలావి రెండుదేశాలమధ్య ఎంతో స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మలావి రాజధాని లిలాంగ్వేలో మలావి బిజినెస్ మీట్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. 1964లో మలావికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత్ మొట్టమొదటి దేశంగా మలావితో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకున్నదని అన్నారు. దౌత్య బంధంతో పాటు ఆర్థికబంధంకూడా రెండుదేశాల మధ్య పటిష్టంగాఉందన్నారు. మలావికి భారత్ నాలుగో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని భారత్‌పరంగా మలావిలో అత్యధిక పెట్టుబడులు పెడుతున్న దేశం అని ద్రౌపది ముర్ము వెల్లడించారు. విభిన్నరంగంల్లో రెండుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు పోతున్నాయని అన్నారు. రెండుదేశాల్లోని వాణిజ్యసంస్థలు, అధిపతులు మంచి ఆర్థికసంబంధాలు కొనసాగే విధంగా రెండువైపులా కృషిచేయాలని కోరారు. అంతకుముందు రాష్ట్రపతి తన వారం రోజుల విదేశీ పర్యటనలో చివరిదేశంగా పర్యటిస్తున్న మలావి ఎయిర్‌పోర్టుకు రాగానే ముర్ముకు సాదర స్వాగతం పలికింది. భారత రాష్ట్రపతి మొదటిసారిగా మలావి పర్యటన చేసినట్లు ఆదేశ ప్రభుత్వం ప్రకటించింది. దేశ అత్యున్నత నాయకత్వంతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించిన రాష్ట్రపతి తదనంతరం భారతసంతతికి చెందిన వారిని కలుసుకుని వారితో ముచ్చటించారు. అనంతరం మలావి బిజినెస్‌మీట్‌లో పాల్గొని భారత్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వారికి వివరించారు.

మలావి ఉపాధ్యక్షుడు మేఖేల్ ఊసి ఆమెకు సాదర స్వాగతం పలికారు. రహదారి పొడవునా చిన్నారులు మహిళలు ఆదేశ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముర్ము గౌరవార్థం ఆదేశ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈనెల 19వ తేదీవరకూ రాష్ట్రపతి మలావిలోనే ఉంటారు. మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరాతో ఆమె భేటీ అవుతారు. ఇప్పటికే అల్జీరియా, మారుటేనియాల్లో పర్యటించిన రాష్ట్రపతి ఆదేశ పాలకులతో జరిపిన చర్చలు సత్ఫలితాలిచ్చాయి, మారుటేనియాలో భారత సంతతినుద్దేశించి మాట్లాడుతూ 2047కల్లా భారత్ అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు.

## హర్యానా ఫలితాలు మహారాష్ట్రను ప్రభావితం చేయవు: శరద్ పవార్



**పుణే, అక్టోబరు 17:** హర్యానా ఎన్నికల ఫలితాలు మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయలేవని ఎన్‌సిపి (ఎస్‌పి) ఛీఫ్ శరద్ పవార్ ప్రకటించారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించి, బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకున్న సంగతి తెలిసిందే. సతారా జిల్లాలోని కరాడ్‌లో మీడియాతో మాట్లాడుతూ, "జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, మహారాష్ట్ర ఎన్నికలపై హర్యానా ఎన్నికలు ఎటువంటి ప్రభావం చూపించవని భావిస్తున్నాను. జమ్మూ కశ్మీర్ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నంత వరకు యావత్ ప్రపంచం దృష్టి దీని పైనే దృష్టి సారిస్తూ ఉంటుంది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలు మనదేశానికి చాలా ముఖ్యమైనవి" అని పేర్కొన్నారు. 288 సభ్యులు గల మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబరు 20న ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. అక్టోబరు 5న జరిగిన హర్యానా ఎన్నికలలో, బిజెపి అనూహ్యంగా ముచ్చటగా మూడోసారి విజయ పరంపర కొనసాగించింది. నయాబ్ సింగ్ సైనీ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

## అధ్యక్షురాలిగా తొలి సంతకం

# వలస వ్యవస్థ సవరణ బిల్లుపైనే!

### యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్



**వాషింగ్టన్, అక్టోబరు 17:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలోని వలసల వ్యవస్థపై ఉపాధ్యక్షురాలు రిపబ్లికన్ అభ్యర్థి కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే వలసల వ్యవస్థను సవరించే బిల్లుపై తొలి సంతకం చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. 'అమెరికాలో వలసల సమస్య ప్రధానమైనది. ఈ సమస్య పరిష్కారంపై మేం దృష్టి సారించాం.

అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈ వలసల వ్యవస్థను సరిచేసే బిల్లుపై సంతకం చేస్తాను. ఈ బిల్లులో వలసల సమస్య పరిష్కారానికి వనరులు పెంచడం, ఎక్కువమంది న్యాయమూర్తులను నియమిం చడం, జరిమానాలు కఠినతరం చేయడం వంటి అంశాలు ఉంటాయి. సరిహద్దులను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌లోని సంప్రదాయ సభ్యులతో పాటు ద్వైపాక్షిక ప్రయత్నానికి మద్దతుగా 1,500 మంది సరిహద్దు ఏజెంట్లను నియమిస్తాం. ఇది అక్రమ వలసలను నియంత్రించడం తోపాటు, సరిహద్దుల వెంబడి దేశంలోకి వస్తున్న మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఉపయోగపడుతుంది. మరో 20 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఈ సమస్యను పరిష్కరించగలిగే అధ్యక్షుడు ఎవరనేది ప్రజలు నిర్ణయిస్తారు' అని హారిస్ పేర్కొన్నారు.

ఇటీవల కమలాహారిస్ యుఎస్-మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో అక్రమ వలసలను నివారించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అయితే హారిస్ వ్యాఖ్యలపై డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకు వెళ్లని హారిస్‌కు ఎన్నికల వేళ అక్రమ వలసల సమస్య గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు. హింసాత్మక మూకలు అమెరికాలో ప్రవేశించి ఇక్కడ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నా పదవిలో ఉండి పట్టించుకోలేదని మండిపడ్డారు. చిన్న పట్టణాలను ఆమె శరణార్థి శిబిరాలుగా మార్చేశారంటూ ఆరోపించారు.

## నేరస్తుల అప్పగింతపై కెనడా స్పందన నిల్

### భారత విదేశాంగ ప్రతినిధి ధ్వజం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** వ్యవస్థీకృత నేరగాళ్లకు భారత్ ఆశ్రయం కల్పిస్తోందని భారత విదేశాంగ శాఖ ఆరోపించింది. రణధీర్‌జైస్వాల్‌మాట్లాడుతూ కెనడా ఇప్పటికీ తాము కోరిన వ్యక్తులను అప్పగించేందుకు ఎలాంటి స్పందన చూపించడం లేదని ఆరోపించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రముఖ మాఫియా డాన్ గ్యాంగ్ అని వారందరూ కెనడానుంచే నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కెనడా ప్రభుత్వం వద్ద తాము పంపిన 26 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఇప్పటికే పలు పర్యాయాలు విజ్ఞప్తులుచేసినా కెనడా పెడచెవిన పెట్టిందన్నారు. 2023 సెప్టెంబరునుంచి కూడా భారత్ కెనడాలమధ్య దౌత్యబంధాలు బెడిసికొట్టాయి. ఖలిస్తానీ ఉగ్రవాద గ్రూప్ సభ్యుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోనే హత్యకు గురయినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ఇప్పటికీ కూడా కెనడా నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల పాత్ర ఉందని వెల్లడించారు. అంతేకాకుండా దౌత్య అధికారుల ప్రమేయం కూడా లేకపోలేదని కెనడా దర్యాప్తుసంస్థలుతేల్చాయని కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ (డిఓజె)' పరిశోధన విశ్లేషణ విభాగం (రా') మాజీ అధికారి సిసివన్ అని వెల్లడించడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. గురుపత్వంత్ సింగ్ ఫన్ను హత్యకు విఫల యత్నం చేసినట్లు తెలిపారు. అయితే భారత్ ఘాటుగా స్పందించింది.

ఆతడు ఎంతమాత్రం భారత ప్రభుత్వ ఉద్యోగి కానేకాదనివెల్లడించింది. అయితే ట్రూడో కూడా భారత్ ఏజెన్సీలపాత్రపై ఆధారాలు ఇప్పటికీ అన్వేషిస్తున్నట్లు తెలిపారు. జి20 సదస్సులోనే తాను ప్రధానితో తన వాదనలు వినిపించానన్నారు. భారత్‌కు సంక్లిష్టంగామారిన వ్యక్తులు కొందరు కెనడాలో తిష్టవేసారని, వారితీరు భారత్‌కు ఆందోళనగా ఉందని, వెంటనే వారిని అరెస్టుచేయాలని కూడా చెప్పారనిట్రూడో చెప్పారు.

## మహారాష్ట్రలో భారీ స్కాం దర్యాప్తులో ఫోర్జరీ

### ఐపిఎస్ అధికారిణిపై సిబిఐ కేసు



**ముంబై, అక్టోబరు 17:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపిఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సిఐడి దర్యాప్తులో ఇది వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ. 1,200కోట్ల కుంభకోణంవెలుగు చూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేరవిభాగం డిసిపిగా ఉన్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు.

అయితే ఒకేరోజు ఒకే నేరంకింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదు దారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించ డంలో ఆమె ప్రమేయంఉన్నట్లు సిఐడి విచార ణలో వెల్లడైంది. దీంతో సిఐడి నివేదిక ఆధా రంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుచేయాలని పుణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సిబిఐకి బదలీ చేశారు.

దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, మోసం కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సిబిఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బి, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

## పట్టాలు తప్పిన లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్



**గువాహతి, అక్టోబరు 17:** త్రిపురలోని అగర్తలనుంచి ముంబయికి వెళుతున్న లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్‌వద్ద పట్టాలు తప్పింది. ఇంజన్‌తోపాటు మరో ఏడు బోగీలు పట్టాలు తప్పాయి. ఇప్పటివరకూ ఎవ్వరికీ ప్రాణహాని లేదని, అలాగే తీవ్రస్థాయిలో గాయాలు కూడా కాలేదని రైల్వేశాఖ వెల్లడించింది. ఈరైలుకు ఉన్న పవర్‌కార్ కూడా పట్టాలు తప్పింది. 12520 నెంబరుతో వచ్చే అగర్తలా లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ అగర్తలా నుంచి గురువారం ఉదయం బయలుదేరింది. అస్సాంలోని కొండ ప్రాంతం అయిన లందింగ్, బదార్‌పూర్ ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. యాక్సిడెంట్ రిలీఫ్ రైలును వెంటనే ఆప్రాంతానికి పంపించారు. ఈ రైలుతోపాటు మెడికల్ బోగీలు కూడా అక్కడకు చేరుకున్నట్లు రైల్వే అదికారులుత ఎలిపారు. లందింగ్ బదార్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలన్నింటినీ సస్పెండ్‌చేసినట్లు ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే ప్రకటించింది. ఈరూటు సింగల్‌లైన్ రూట్ కావడంతో ఇతరత్రా రాకపోకలన్నింటినీ బంద్ చేసి ప్రమాద బాధితులకోసం రైల్వే హెల్ప్‌లైన్లు కూడా ప్రారంభించినట్లుఈ శాన్యఫ్రాంటియర్ రైల్వే సిపిఆర్ఓ వెల్లడించారు.

## పౌరసత్వ చట్టం 1953 సెక్షన్ 6ఎ'ను

## సమర్ధించిన రాజ్యాంగ ధర్మాసనం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఎ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నేడు సమర్ధించింది. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం నేడు 4:1 మెజార్టితో తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్థీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్ 6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడంతోపాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్లు అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు అని పేర్కొన్నారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 6ఎ ప్రకారం 1966 జనవరినుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు.

అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించిన వారితో కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీనిచట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారంట్



**ఢాకా, అక్టోబరు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాపై అరెస్టు వారంట్ జారీ అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. నవంబరు 18 లోపు షేక్ హసీనాను నిర్బంధించి, తమ ఎదుట హాజరు పరచమని ఐసిటి చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ఆదేశించారు. రిజర్వేషన్ల గురించి విద్యార్థుల హింసాత్మక నిరసనలు వెల్లువెత్తటంతో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగటం విదితమే. ఆ తర్వాత హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు చెలరేగిన దారుణ మారణహోమంతో పాటు ఇతర ఆరోపణలు ఎదుర్కొన్న హసీనాపై 60 వ్యతిరేక ఫిర్యాదులు ఐసిటికి వచ్చాయి. ఇటీవల ట్రిబ్యునల్ దర్యాప్తు చేయటం ఆరంభించింది. భారత్‌లో తలదాచుకొన్న ఆమెను బంగ్లాదేశ్‌కు ఎలాగైనా తిరిగి రప్పిస్తామని ఐసిటి కొత్త ప్రాసిక్యూటర్ గతంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించటానికి తగిన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా పాలనలో అసంతృప్తి చెందిన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళనలు జరిపి, ఆమె భారత్‌లో ఆశ్రయం పొందటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చట్టబద్ధంగా బంగ్లాదేశ్‌కు హసీనాను అప్పగించమంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటం తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయింది. ఆమె పాలనలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లాదేశ్ హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటువంటి పాస్‌పోర్టు కలిగి ఉన్నవారు కొన్ని పరిమిత దేశాలు వీసా లేకుండానే ప్రయాణించటానికి అవకాశం ఉంటుంది. ప్రధాని పదవినుండి వైదొలగి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనా ఎక్కడా బాహాటంగా కనిపించలేదు. కాగా, బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించేందుకు యూనస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, హసీనాను అప్పగించటంపై నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత భారత ప్రభుత్వం పైనే ఉందని బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొన్నది.


## ఎస్టీగురుకుల పాఠశాలలకు మహర్షి వాల్మీకి పేరు

### కర్ణాటకప్రభుత్వం కీలక నిర్ణయం

**బెంగళూరు, అక్టోబరు 17:** వాల్మీకి జయంతి సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలన్నింటికీ కూడా మహర్షి వాల్మీకి గురుకుల విద్యాసంస్థలుగా పేరు మార్చినట్లు ఉత్తర్వులు జారీచేసింది. అదనంగా రాయ్‌చూర్ యూనివర్సిటీకికూడా మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా పేరును మార్చినట్లు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. విశిష్టకవి మహర్షి వాల్మీకి జయంతిని గురువారం పర్వదినంగా భావిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా తన సోషల్‌మీడియా ఖాతాలో ఇదేఅంశాన్ని ప్రకటించారు. దళిత జీనియస్, ఆదికవివాల్మీకి మహోన్నత రామాయణాన్ని రచించారని, జన్మతహా వచ్చిన అత్యంత విలువైన గుణంగా భావించామన్నారు. క్షేత్రస్థాయినుంచి అనేకమంది భావితరం ప్రతిభావంతులకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన జన్మదినం సందర్భంగా అందరికీ నాదబంధాస్ అని ప్రకటించారు. విధాన సౌధకు ఎదురుగా ఉన్న వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే ఉత్తరప్రదేశ్‌లోని స్కూళ్లు, కళాశాలలు కూడా వాల్మీకి జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఇవ్వడంతో మూతపడ్డాయి.


## సుప్రీంకోర్టులో న్యాయదేవత

# కొత్త విగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశాన్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలోచేర్చారు. న్యాయదేవత మరో చేతిలో కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయదేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది.

# ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు 7.5 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది. ఎక్స్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని ట్వీట్ చేశారు. ఈ విధాన కాల వ్యవధి ఐదేళ్లుగా నిర్దేశించింది. 2025-2030 మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ విధానం వర్తిస్తుంది. వాటి ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రభుత్వానికి రూ.67 వేల కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తోంది. ప్రాజెక్టు జీవిత కాలంలో ప్రభుత్వానికీ వివిధ పన్నుల రూపేణా రూ.1.98 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని భావిస్తోంది. అన్ని పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి తయారీ ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తిస్తుంది. మొదట వచ్చిన ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యం ఇస్తారు. అన్ని ప్రాజెక్టులకు భూముల మార్పిడి ఛార్జీల మిన మాయి ంపు. గతంలో కేటాయించిన ప్రాజెక్టులను కూడా నూతన క్లీన్ ఎనర్జీ పాలసీలోకి మార్చుకునే వెసులుబాటు. సింగిల్ విండో విధానంలో అనుమతులు. ఈ రంగంలో వచ్చే సాంకేతిక మార్పులపై శిక్షణ కోసం క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.

# మూడు నెలల్లో 5,500 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం : డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్



జెడ్డంగిలో బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంబిస్తున్న డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త** మూడు నెలల్లో ఇండియాలో 69 జోన్ల పరిధిలో గల 5,500 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లు ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం వచ్చిందని,విశాఖ జోన్ ప్రథమస్థానంలో నిలిచినట్లు డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జెడ్డంగి గ్రామంలో నూతన భవనంలో ఏర్పాటు చేసిన బ్రాంచ్‌ను గురువారం ఆయన ప్రారంబించారు. ఈబ్రాంచ్ ద్వారా బంగారు రుణం తీసుకునే సౌకర్యం ఉందన్నారు.అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాంక్ ఆఫ్ ఇండియాను 2020సం.లో విశాఖపట్టణం, విజయవాడ రెండు జోన్లుగా విభజన జరిగిందన్నారు. విజయవాడ జోన్‌కు 83 బ్రాంచ్‌లు, విశాఖపట్టణం జోన్‌కు 76 బ్రాంచ్‌లు కేటాయించి ఒక్కో జోన్‌కు రూ.5వేల కోట్లు వ్యాపార లావాదీవీలకు ఇవ్వడం జరిగిం దన్నారు. నేడు విశాఖ జోన్ 12 వేల కోట్లు ప్రగతితో నేడు ప్రథమస్థానంలో ఉందన్నారు. రూ.3వేల కోట్లు బంగార రుణాలను ఇచ్చినట్లు వెల్లడించారు. విశాఖజోన్ పరిధిలో రూ.3వేల కోట్లు బంగారు రుణాలను ఇచ్చామన్నారు. పార్వతీపురం, బోగాపురం, నరసన్నపేట, జగ్గంపేట ప్రాంతాల్లో నూతనంగా బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 92 ఎటియంలు పనిచేస్తున్నాయని అన్నారు. 10 శాతం మార్జిన్ మనీతో బ్యాంక్ గ్యారంటీ ఇచ్చే సౌకర్యం ఉందన్నారు. గృహ, వాహన రుణాలు కూడా ఆర్‌బిఐ నిబంధనలు ప్రకారం ఇస్తామన్నారు. అనంతంం వినియోగదారులుతో జరిగిన సమావేశంలో సీతారామ్ మాట్లాడుతూ బ్యాంక్ కామదేనువు లాంటిదని అన్నారు. బ్యాంక్ అభివృద్ధి మీఅందరి సహకారంతో ముందుకు వెళ్తుందన్నారు. జడ్డంగి బ్రాంచ్ ఏర్పాటు చేసి 43 సం.లు అయ్యిందన్నారు. 40 గిరిజన గ్రామాల ప్రజలకు బ్యాంక్ సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఈఏడాది ఈ బ్రాంచ్ ద్వారా రూ.60 లక్షలు పంట రుణాలు, రూ.3 కోట్లుమహిళా సంఘ రుణాలను ఇచ్చామన్నారు. నూతన భవనం వేగంగా పూర్తి కావడానికి కృషిచేసిన సర్పంచ్ మురళీకృష్ణను డిప్యూటీ జోనల్ మేనేజర్, బ్రాంచ్ సిబ్బంది పుష్ప గుచ్చాలను ఇచ్చి, శాలువాని కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్, సెక్యూరిటీ ఆఫీసరు జగదీష్, జనరల్ ఆపురేషన్స్, సీనియర్ మేనేజర్ అజారుద్దీన్, యూనియన్ మెంబర్స్ స్వామి, అప్పారావు, జెడ్డంగి బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్, టి.సునీల్, కె.నూకరాజు, కె.అప్పన్నబాబు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, మాజీ సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి. పూర కామేశ్వరరావు, తోట సూరిబాబు, పూర తాతాజీ, అడపా వెంకటరమణ, వాశంశెట్టి గంగాధర్, పూర సూరిబాబు, చెక్కా పండుబాబు, కురుముళ్ళ శ్రీనివాస్, గణజాల నాగేశ్వరరావు, బారంగి భూషణం, కొప్పిశెట్టి దుర్గబాబు, సింగిరెడ్డి సురేష్, మహిళా సంఘ సభ్యులు పద్మసుందరి, లావణ్య, చిన్ని, భూదేవి, ఖాతాదారులు పాల్గొన్నారు.

# 175 నియోజకవర్గాల్లో ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారి ప్రైవేటు పరిశ్రమల పార్కుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటి అభివృద్ధికి ముందుకు వచ్చేవారికి తగిన ప్రోత్సాహకాలు అందించే పాలసీని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ విధానం ప్రకారం ఎవరైనా ఔత్సిహికులు ప్రైవేటు పరిశ్రమల పార్కులను అభవృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకుగాను 175 నియోజకవర్గాల్లోనూ ఒక్కొక్కటి చొప్పున ప్రైవేటు పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూమి కొని, పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిర్వహించడం భారమయ్యే చిన్న పరిశ్రమలకు ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు దున్నగా నిలుస్తాయి. పరిశ్రమలకు అవసరమయ్యే స్టోరేజి ఉత్పత్తులకు అనువైన స్థలం, రవాణ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తారు. ఇలాంటి ప్రైవటే ఇండస్ట్రీయల్ పార్కులను కేరళలాంటి రాష్ట్రాల్లో అభివృద్ధి చేశారు. మన రాష్ట్రంలో సరికొత్త ప్రయోగం. వీటి ఏర్పాటుతో పెట్టుబడులు రావడంతోపాటు ఉత్పత్తి రంగమూ అభివృద్ది చెందుతుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. స్థలాన్ని సేకరించుకోలేని చిన్న పరిశ్రమలకు చేయూతగా నిలుస్తాయి అని పరిశ్రమల వర్గాలు చెబుతున్నాయి. ఆక్వా వ్యవసాయం ఉద్యాన ఉత్పత్తుల ప్రాసెసింగ్, బయో టెక్నాలజీ డిఫెన్స్ ఏరోస్పేస్ డ్రోన్లు ఎలక్ట్రిక్ వాహనాలు, జెమ్స్ జువెలనరీ తోళ్లు ఫుట్‌వేర్ ఫార్మాస్యూటికల్స్ , సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్ టెక్స్‌టైల్స్ బొమ్మల తయారీ పరిశ్రమల ఈ పార్కులను వినియోగించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

# పోలవరం ప్రాజెక్టు పనులకు రూ.788కోట్లతో టెండర్లు

### 86కిలో మీటర్ల ఎడమ ప్రధాన కాలువ పనులకు మోక్షం

**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పాటు పనులు ప్రారంభించేందుకు కూడ దూకుడు పెంచింది. వారం రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.2807కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. అందులో భాగంగా గురువారం పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులను చేపట్టేందుకు 788కోట్లు మంజూరు చేయడమే కాకుండా టెండర్లు కూడ పిలిచింది. 86కిలోమీటర్ల ప్రధాన కాలువ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. 135, 5ఏ, 6ఏ ప్యాకేజీల్లో అసంపూర్తి పనులను చేపట్టేందుకు టెండర్లు పిలిచింది. ఎడమ ప్రధాన కాలువలో డిజైన్లు సిద్ధం చేయడంతో పాటు అంచనాలు తయారి, మెయిన్ కెనాల్ తవ్వకం, లైనింగ్ పనులు చేపట్టేందుకు 25.600కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 69.63కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 51.600 నుండి 69.145కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 107.84కోట్లతోనూ టెండర్లు పిలిచారు. అదేవిధంగా 93.700కిలో మీటర్ల నుండి 111కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 293.66కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 111కిలో మీటర్ల నుండి 136.780కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 317.17కోట్లతో టెండర్లు పిలిచింది. నేటి నుండి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. టెండర్లు దాఖలు చేసేందుకు నవంబర్ 1 చివరి గడువుగా పేర్కొన్నారు.

# స్వర్ణకారుల 60యేళ్ల కల నెరవేర్చారు

### - స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీనరసింహా గోల్డ్‌స్మిత్ వెల్ఫేర్ సొసైటీ



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుచేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టకున్నారు.ఈ మేరకు కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.దీంతో కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరికి చెందిన లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

అనంతరం మంత్రిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి అందరూ కలిసి కూర్చొని విదివిధానాలు రూపొందించాలని కోరారు.మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులతో పాటు పెద్దఎత్తున స్వర్ణ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా దామోదర నాయుడు పదవీ బాధ్యతల స్వీకరణ



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా డా.టి. దామోదర నాయుడు విజయవాడ ఎంజీ రోడ్ లోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకుల వారి కార్యాలయంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది. శ్రేయోభిలాషులు డా.దామోదర నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖా సంచాలకులు డా.దామోదర నాయుడు అధికారులతో సమీక్షించారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధికారి డా.ఎమ్.శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా.దామోదర నాయుడుకు అభినందనలు తెలియజేశారు.

# మహిళలను అన్నిరకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా? ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త:** మహిళలను పట్టించుకోకుండా అన్ని రకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా వారి నాయకత్వంలో మీరు పనిచేశారు అంటూ హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక విడియో ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని నేడు మహిళ పట్ల ప్రేమ ఉన్నట్లు హరీష్‌రావు తెగ మాట్లాడుతున్నారని గతంలో మీ ప్రభుత్వ పాలనతో మంత్రి వర్గంలో మహిళలకు అవకాశం ఇవ్వలేదని గుర్తుచేశారు. మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేయ దంతోపాటు అభయహస్తం ఎత్తి వేశారని ఆయన ఆరోపించారు. బతుకమ్మ చీరలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న మాజీమంత్రి మీరు ఇచ్చిన చీరలు పాత ఇనుప సామాన్లకు పొలాల్లో పక్షులను భయపెట్టడానికి వాడినారని తెలంగాణ అక్క చెల్లెమ్మలకు అంతా మీ గురించి తెలుసని అన్నారు,. మహిళలపై అపారమైన ప్రేమను ముఖ్యమంత్రి రేవంత్రఎడ్డి చూతున్నారని మహిళా సాధికారత కోసం ఉన్నతంగా జీవించడానికి వారికి ఉచితంగా ఆర్టీసిలో బస్సు ప్రయాణం వసతి కల్పించామని తెలిపారు. రూ.500 గ్యాస్ సిలెండర్ ఇస్తున్నామని 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా సరఫరాచేస్తున్నామని తెలిపారు. మహిళల పేరిట హెల్త్ డిజిటల్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. ఆదివాసి బిడ్డ సీతక్కకు బిసి కమ్యూనిటికి చెందిన కొండా సురేఖకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు.

# కమనీయం ఆది దంపతుల గిరిప్రదక్షిణ

### - రెండోరోజు హుండీల లెక్కింపుల ద్వారా రు.2కోట్ల 76లక్షలు



గిరి ప్రదక్షణలో ప్రత్యేక రథంపై నుండి భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 17, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణను గురువారం ఆశ్వయుజ మాస పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గమ్మవారి గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభి ంచారు. ఇఒ కెఎస్‌రామారావు ముందుగా గిరి ప్రదక్షణకు సంబంధించిన పూజాది కార్యక్రమాల్లో పాల్గొని టెంకాయకొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను రెండో రోజు గురువారం లెక్కింగా రు.2,76,68,347లు నగదు, 140 గ్రాముల బంగారం, 6కెజిల 498 గ్రాముల వెండి లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర సామివార్ల దేవస్థానం డిప్యూటి ఇఒ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో విదేశీకరెన్సి 70 యుఎస్‌ఏ డాలర్లు, 5 యూరోలు, ఒమన్ 1 రియల్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 1 రియాల్ చొప్పున లభించాయని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. మొత్తం రెండు రోజుల లెక్కింపుల్లో 6,26,97,047త నడవు, 412 గ్రాముల బంగారం, వెండి 15కెజిల 823 గ్రాములు వున్నాయని, విదేశీ కరెన్సీ 335 యుఎస్‌ఏ డాలర్స్, 5 యూరోలు, ఒమన్ 1.5రియాల్స్ మరియు 900 బైసాలు, ఇంగ్లాండ్ 35పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 16 రియాల్స్, యుఎఇ 20 దిర్హమ్స్, మలేషియా 2 రింగెట్లు, 50 కెనడా డాలర్లు, 5 కువైట్ దినార్లు, 160 ఆస్ట్రేలియన్ డాలర్స్, 6 సింగపూర్ డాలర్సు భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. అలాగే ఈనెల 21న సోమవారం నాడు కూడా హుండీ లెక్కింపులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఒ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఒలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ గురువారం కమనీయంగా జరిగింది. సర్వజగత్తుకు మూలాధారమైన ఆదిదంపతులు గిరి ప్రదక్షణలో భక్తులను తమ చల్లని చూపులతో చిద్విలాసంగా రథంలోని పల్లకీపై వేంచేసి అనుగ్రహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి టెంకాయలు సమర్పించారు. కోలాట ప్రదర్శనలు, నృత్యకార్యక్రమాలు, పలు రకాల దేవీదేవతా వేషధారణలు, ప్రముఖ వాగ్గేయకారుల భక్తి కీర్తనలను ఆలపిస్తూ కళాకారులు శ్రీ స్వామి అమ్మవార్ల రథానికి ముందుగా ప్రదర్శనలిచ్చారు. భక్తుల జయజయ నాదాల నడుమ ప్రత్యేకరథంలో వేంచేసియున్న శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణలో భక్తులను అనుగ్రహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, మంత్రపఠనాలు, వేదనాదాల తో ముందుగా ఊరేగింపుగా పండితులు, ఆలయ ఇఒ, అధికారులు, సిబ్బంది భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. మహామండపంకు చేరుకున్న అనంతరం అక్కడ శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మను గురువారం నాడు పలువురు నూతన వధూవరులు దర్శించుకున్నారు. వారికి ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మవారి ప్రత్యేక దర్శనం కలిగించిన అనంతరం వారికి ప్రసాదం, శ్రీ దుర్గమ్మవారి తరపున వేదాశీర్వచనాలను వేదపండితులు



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న డిప్యూటి ఇఒ రత్నరాజు

# శ్రీకాళహస్తి గ్రామాల అభివృద్ధికి రూ.10కోట్లు మంజూరు



గ్రామాల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు దృశ్యం

**తొట్టంబేడు,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రూ.పది కోట్లు మంజూరు చేసారు.దాతో గ్రామాల్లో అభివృద్ది సంబరాలు చోటు చేసుకున్నాయి.ఐదేళ్ళ పాటుపంచాయతీల్లో అభివృద్ది ఊసే లేదు.పంచాయతీ,ఎంపిటిసి,జడ్‌పిటిసి ఎన్నికలను వ్యాపారంగా మార్చారు. తరువాత కేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధుల్ని కూడా విద్యుత్ బకాయిలంటూ సర్దుబాటు చేసుకున్నారు.దాంతో గ్రామాల్లో సర్పంచ్‌లు దిష్టిబొమ్మలుగా మారారు. ఉమ్మడి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు.పంచాయతీరాజ్ శాఖ మాత్యులుగా పవన్ కళ్యాణ్ మొదటి ప్రాధాన్యతగా నిధులను మంజూరు చేసారు.ఈ నేపథ్యంలో గ్రామాల్లో సిమెంటు రోడ్లు,మురుగునీటి కాలువల నిర్మాణానికి టెండర్ల హంగామా చోటు చేసుకుంది. నాలుగు మండలాల్లో రూ.10కోట్లు మంజూరు: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట,ఏర్పేడు,శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోని పంచాయతీల్లో అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు మంజూరు అయ్యింది.ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలంలోని 27 పంచాయతీలకు రూ.1.95కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 12 పంచాయతీల్లో 34 పనులను మంజూరు చేసారు. చియ్యవరం, సాంబయ్య పాళెం,పెద్ద కనపర్తి,చిట్టత్తూరు, పొయ్య,కొత్త కండ్రిగ గ్రామాల్లో ఒక్కక్క పని మంజూరు చేయగా చిన్నసింగమాల,గుండెలు గుంటలో రెండేసి పనులు మంజూరు చేసారు. అయితే తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన పంచాయతీలకు మాత్రం నిదుల కేటాయింపులో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. బోనువల్లిలో 3,బసవయ్యపాళెం6 పెద్ద కన్నలిలో 7,తాటిపర్తిలో 9 పనులు మంజూరు చేసారు. ఎన్నికలకు ముందు ఎంపిటిసి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.కాబట్టి ఆ పంచాయతీలో 9 పనులు మంజూరు చేసి తమకు పంచాయతీల మీద గల గుర్తింపును చాటుకున్నారు. ఇందులో 24 సిసి రోడ్లు, 10మురుగునీటి కాలువలను నిర్మించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తి మండలంలో 24 గ్రామాల్లో 67 పనులు: ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని 47 పంచాయతీల్లో 24 గ్రామాలకు పనులు మంజూరు చేసారు. ఇక్కడ 67 పనులను చేపట్టుటకు టెండర్లు పిలిచారు. గ్రామాల్లో మూలపడ్డ పరిపాలనకు జవసత్తాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.అయితే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగానిలిచిన పంచాయతీల్లో మొదటి విడత నిధుల్లో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని బి.వెంకటాపురం ఎస్‌టి కాలనీలో 3 పనులు,పెద్దమిట్టకండ్రిగ వేడాం పంచాయతీలో 4 పనులు, సుబ్బానాయుడు కండ్రిగలో 2 పనులకు మంగళవారం ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. కాగా కాపుగున్నేరి 5 పనులు, అబ్బాబట్ల పల్లిలో 1 చెర్లోపల్లిలో నాలుగు, చుక్కల నిడిగల్లు దళిత వాడ 1 గుంట కింద పల్లి 1,ఎంపెడు దళితవాడ, గ్రామంలో 3 ఇనగలూరులో 1పోలి పంచాయతీలో 3 పనులు, రామానుజపల్లిలో 2, యార్లపూడిలో ంరెండు,గంగల పూడిలో 3 కలవగుంటలో మూడు, ంరెడ్డిపల్లిలో 1పనిని మంజూరుచేసారు. ఏలవేడులో 4,మంగళపురిలో 7,ముచ్చివోలు 3, ఉడమలపాడులో 1 ఎగువవీధిలో 1, తొండమనాడులో 6, రామా పురంలో 1,కమ్మ కొత్తురులో 4 పనులు చేపట్టుటకు తీర్మానం చేసారు. ఆయా గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలను నిర్మించ నున్నారు. కాగా రేణిగుంట మండలంలోని 21 పంచాయతీల్లో 19 పంచాయతీలలో 78పనులను చేపట్టుటకు తీర్మానించారు. ఏర్పేడు మండలంలోని 40పంచాయతీల్లో కకూడా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

# అమరావతి అభివృద్ధి పనులకు డిసెంబరు మాసానికల్లా టెండర్లు

### పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో పలు అభివృద్ది పనులకు సంబంధించిన అసెంబ్లీ హైకోర్టు నిర్మాణాలు మినహా మిగిలిన అన్ని పనులకు టెండర్లను డిశంబరు మాసాంతానికల్లా పిలువనున్నామని రాష్ట్ర పురపాలక మరియు పట్టనాభివృద్ధి శాఖ మంత్రిపొంగూరు నారాయణ తెలిపారు. ఈ పనులు అన్నీ ఏడాది నుండి రెండున్నరేళ్లలోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బుదవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 38వ సీఆర్డిఏ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి రాజధాని ప్రాంతంలో దాదాపు 3600 అపార్టుమెంట్లను కట్టడం జరిగిందన్నారు. వాటిలోశాసన సభ్యులు శాసన మండలి సభ్యులు మరియు ఐ.ఏ.ఎస్ అధికారులు నివాసానికి సంబంధించి 432 ప్లాట్లతో కూడిన 18 టవర్ల నిర్మాణాలను గతంలో చేపట్టి దాదాపు పూర్తి చేయడమైందన్నారు. అయితే సివరేజ్ ప్లాంట్ త్రాగునీటి సరఫరా క్లబ్ హౌస్ నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని రూ.524 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు నేటి సమావేశంలో క్లియరెన్సు ఇచ్చిన నేపథ్యంలో రెండు మూడు రోజుల్లో వాటిని సంబంధించిన టెండర్లను పిలిచి 20 రోజుల్లో ఈ పనులను ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సీఆర్డిఏ కార్యాలయం కోసం గతంలో తమ ప్రభుత్వం జి 7 ని భవన నిర్మాణాన్ని చేపట్టి స్ట్రక్చర్ పూర్తిచేయడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం దాని నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. రూ.160 కోట్లతో దాన్ని పూర్తి చేసేందుకు నేటి సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని, గతంలోనే ఈ పనులకు సంబంధించిన టెండర్లు ఖరారు అయిన నేపథ్యంలో వీటి పనులను నాలుగు ఐదు రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సీఆర్‌డీఏ, ఏడీసీ, మెప్మా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మునిసిపల్ ఆఫీసు తదితర కార్యాలయాన్ని ఈ భవనంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి డెవల్మెంట్ కార్పొరేషన్ దాదాపు 360 కి.మి మేర ట్రంక్ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని అవి వివిద దశల్లో ఉన్నాయన్నారు. అయితే వాటి కాలపరిధి పూర్తి అయిన నేపథ్యంలో డిశంబరు మాసాంతానికల్లా తిరిగి టెండర్లను పిలువనున్నామన్నారు.

రాజధాని ప్రాంతం ఎటు వంటి వరదలకు ముంపుకు గురి అయ్యే అవకాశం లేకుండా ఉండేందుకై కొండవీటివాగు, పాలవాగు, గ్రామీటి కెనాల్ డిజైన్లనను రూపొందించే పనిని నెథర్లాండ్ వారికి అప్పగించడం జరిగిందన్నారు.

అమరావతి డెవలెప్మంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పలకుప్ప చేసిన కెసిఆర్, కెటిఆర్

గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికా రాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ యస్.రాజేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగుబోతు, తిరుగుబోతు తండ్రి ఉంటే సంసారం ఎలా దెబ్బతింటుందో.. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రం కేసీఆర్, కేటీఆర్ హయాంలో అదే తీరుగా నాశనమైందని దుయ్యబట్టారు. రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెల రూ. 7 వేల కోటులన వడ్డీ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన పాత అప్పులు కట్టడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, అప్పు లేని పక్షంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికే అమలు చేసేవారమని అన్నారు. 2017 లోబీఆర్ఎస్ ప్రభుత్వం జీఓ నెంబర్ 44 ద్వారా పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారని, నేడు కేటీఆర్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.రాజేష్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ రాజేష్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రంధాలయాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ గ్రామాలలోని ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా గ్రంధాలయానికి గతంలో గొప్ప వ్యక్తులు చైర్మన్ బాధ్యతలు నిర్వ హించారని, వారి మార్గంలో రాజేష్‌రెడ్డి పనిచేసి గ్రంధాలయాలను గ్రామాలకు విస్తరించేందుకు కృషి చేయాలన్నారు.

# నిరుద్యోగులను రెచ్చగొడుతున్న కెటిఆర్



## గ్రూప్-1 అభ్యర్థుల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

### టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిరుద్యోగులను రెచ్చగొడుతున్నాడు, పదేళ్ల నిరంత రాయంగా పరిపాలించి మీరు ఇచ్చిన ఉద్యోగాలెన్నో ముందు చెప్పండి మేం వచ్చిన 9నెలలలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చాం అని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.

గాంధీభవన్‌లో గ్రూప్-1 ఔత్సాహిక అభ్య ర్థులతో టిపిసిసి చీఫ్ గురువారం సమావేశమై మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల మాకు చిత్తశుద్ధి ఉందని మీ నాయన ఏడున్నర లక్షల అప్పు మా నెత్తిలో పెట్టడం వల్ల ఆర్థికంగా ఎంత ఇబ్బంది అయినా ఒక్కొక్క గ్యారెంటీ అమలు చేస్తున్నా మని అన్నారు. రైతు రుణమాఫీ చేశాము, ఉచిత బస్సుప్రయాణం వసతి కల్పించాము, 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాము అని కాంగ్రెస్ సంక్షేమపథకాల జాబితాను బి.ఎం.కె.గౌడ్ ఏకరువు పెట్టారు.అంతేకాదు అభివృద్ధి కూడా ముందుకు తీసుకొని పోతున్నాం ఇంటెగ్రెటెడ్ స్కూల్స్ అంశాన్ని ప్రస్తావిస్తూ అభివృద్ధిపై తమ చిత్తశుద్ధిని కూడా టిపిసిసి ఛీఫ్ వివరించారు.

కులగణ గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడు తున్నారు మీరు ఎప్పుడైనా కులగణ ఎప్పుడైనా చేశారా? సకలజనుల సర్వే చేశారు ఆ రిపోర్టు ఎందుకు బయటపెట్టలేదు అని ఆయన ప్రశ్నించారు. మాకు చిత్తశుద్ధి ఉండటం వల్లే మేం కమిటీ వేశాం అని అన్నారు. బహుజన అణగారిన వర్గాల గురించి మాట్లాడే హక్కు మీకు లేదని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని మా ధ్యేయం ఆదిశలోనే మా కాంగ్రెస్ పాలన సాగుతోందని బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గ్రూప్-1 అభ్య ర్థులు పరీక్షను రీషెడ్యూల్ చేయమన్నారని వాయిదా కోరడంలేదని ఆయన చెప్పారు. సాయంత్రంలోగా ఒక నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుతామని తెలిపారు.

అభ్యర్థులు చెప్పిన అంశాలపై అధికారులతో కూడా మాట్లాడుతాను అని ఆయన తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత మాదని మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. జివో29 వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని జివో 55 మాత్రమే అమలు చేయాలని గ్రూప్ వన్ అభ్యర్థులు మహేష్‌కుమార్‌తో చర్చల సందర్భంగా పట్టుపట్టినారు. కోర్టు డైరెక్షన్‌వచ్చాకే క్లారిటితో పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు సూచించారు. మొన్న గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో తప్పులు ఉన్నాయని తెలిపారు.

## కెటిఆర్‌ను నిరుద్యోగులు నమ్మరు

### టిపిసిసి అధికార ప్రతినిధి చలగాని దయాకర్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ నిరుద్యోగులు కెటిఆర్‌ను నమ్మరని చనగాని దయాకర్ టిపిసిసి అధికార ప్రతినిధి అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తొమ్మిది నెలలలో 60వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. పదేళ్లలో యూనివర్సిటీలలో ఎందుకు నియమాకాలు చేయలేదని నిలదీశారు. జీతాలు అడిగిన ఆశా వర్కర్‌లను లాఠీలతో కొట్టిన విషయం కెటిఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. గ్రూప్ వన్ లీకేజిలో మీ పాత్ర ఉందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పదేపదే చెప్పారు కదా అని ఆయన గుర్తుచేశారు. పదేళ్ళు అధికారంలో ఉండి గ్రూప్ వన్ నిర్వహించలేని దద్దమ్మలు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం ఏంటని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో గురుకులాలను నిర్లక్ష్యం చేశారు. మెడికల్ కళాశాలలో ఇసిజి లేదు కులాలవారిగా విద్యను విభజించి నాశనం చేశారని దుయ్య బట్టారు. తెలంగాణలో అక్రమసంపాదనలతో పెయిడ్ ఉద్యమాలను పెంచి కెటిఆర్ పోషిస్తున్నాడు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు మీరు కారణం కాదా అని నిలదీశారు.

## ఒయు పోలీసులు తమను అకారణంగా కొట్టారు: సందీప్‌రెడ్డి



తనను పోలీసులు కొట్టారని చూపిస్తున్న సందీప్ రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 17, ప్రభాతవార్త:** తమను ఒ.యూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలీసులు అకారణంగా కొట్టారని తార్నాకకు చెందిన ఇంద్రసేనారెడ్డి కుమారులు సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు వారు గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ ఎవరో తమపై ఫిర్యాదు చేస్తేతమను ఇన్స్‌పెక్టర్ పిలిపించాడని దీంతో తాము అకారణంగా ఎందుకు పిలిపించారని చెప్పడంతో తమపై పోలీసులు విచక్షణారహితంగా మొఖంపై, చాతిపై దాడి చేయడంతో పాటు బూతు మాటలు తిట్టారని బాదితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కాగా ఈ విషయంపై ఒయు ఏసీపీ జగన్‌ను వివరణ కోరగా తార్నాకలో స్పోర్ట్స్ స్క్వేర్ గేమింగ్ జోన్ నిర్వహించే ఇంద్రసేనా రెడ్డి అతని కుమారులైన సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామి రెడ్డిలను స్టేషన్‌కు పిలిపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తమను స్టేషన్‌కు ఎలాంటి ఫిర్యాదు లేకుండా పరువు గల తమను ఎందుకు పిలిపిస్తారని పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారని అయితే తమ పోలీసులు, వారికి మధ్య వాగ్వాదం తోపులాట జరిగిందని తెలిపారు. స్టేషన్‌పై ఎలాంటి దాడి జరుగలేదని ఏసీపి వివరణ ఇచ్చారు.

## నాలుగు రోజులుగా కాలేజీలు నడవడం లేదు

### పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించండి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో నాలుగు రోజులుగా రాష్ట్రంలోని సుమారు 1,800 కాలేజీలు బంద్‌ను పాటిస్తు న్నాయని దీంతో దాదాపు 20లక్షలమంది ఇంటర్, డిగ్రీ, పిజీవిద్యార్థులకు



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసిన అనంతరం మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

కాలేజీలకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న 4వేలకోట్ల ఫీజుల బకాయిలను విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కను కోరారు. ఈమేరకు గురువారం ప్రజాభవన్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గతనాలుగు రోజులుగా 1800 కాలేజీలు బంద్ జరుపుతున్నాయని ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తయినా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఉన్నత కోర్సుల్లోకి వెళ్లే విద్యార్థులకు సీట్లు వచ్చినా చదవలేని పరిస్తితి నెలకొందన్నారు. అలాగే కళాశాల యాజమాన్యాల పరిస్థితి సైతం అస్తవ్యస్తంగా మారి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, భవనాలకు అద్దెలు, కరెంట్‌బిల్లులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో భవనాల యజమానులు సైతం ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని కనీసం రోజు వారి నిర్వాహణ చేసే పరిస్థితి లేదన్నారు. కావున ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే తప్పా కళాశాలలు నిర్వహించలేని పరిస్థితుల్లో బంద్‌కు పిలుపునిచ్చిటన్లు తెలిపారు. కావున డిప్యూటీ సిఎం చొరవతీసుని కాలేజీలకు ఫీజుల బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీల యాజమాన్యాల అధ్యక్షులు సూర్యనారాణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సుభాష్‌రెడ్డి, నరసింహా యాదవ్, రమేష్‌గౌడ్, గొరిగె మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లాకు ఎలక్ట్రిక్ సూపర్‌లగ్జరీ బస్సులు

### ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు పెరిగిన డిమాండ్

### ఇప్పటికే గ్రేటర్ పరిధిలో 6 ఏర్పాటు

### త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పేందుకు సన్నాహాలు

### స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదిక

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** పర్యావరణానికి మేలు చేయడంతో పాటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునే దిశగా టీజీఎస్ఆర్టీసీ చర్యలు చేప ట్టింది. ఇందులో భాగంగా రాబోయే రెండేళ్లలో భారీ సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులను రోడ్లపై ప్రవేశపెట్టే దిశగా కసరత్తు చేస్తోంది. భవిష్యత్‌లో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నుంచి అన్ని జిల్లాలకు ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ యోచిస్తోంది. ఇటీవలే జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 35 బస్సులను ప్రారంభించారు. ఇదే తరహాలో ప్రతీ జిల్లాకు నగరం నుంచి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను తిప్పాలని టి ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని నిర్ణయించిన నేపథ్యంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు డిపోలో 80 నుంచి 100 బస్సులకు ఒకేసారి చార్జింగ్ పెట్టేలా చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్‌లో ఇప్పటికే కంటోన్మెంట్, మియాపూర్, హెచ్‌సియు, ముషీరాబాద్, హయత్‌నగర్ డిపోల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటితో బస్సులను చార్జింగ్ చేసి నడుపుతుండటంతో టీ ఆర్టీసీకి డీజిల్ భారం అధిక శాతం తగ్గినట్లయింది. దీంతో రీజినల్ రింగ్ రోడ్డు పరిధజలో ఒక్కో డిపోను రూ.100 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా 10 ఎలక్ట్రిక్ బస్ డిపోలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే కోకాపేట, ఐటీ కారిడార్ వంటి ఎలక్ట్రిక్ బస్ డిపోల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలంటూ ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది. కాగా, ప్రస్తుతం గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ మొత్తం 2800 బస్సులు నడుపుతుండగా, వాటిలో 40 పుష్పక్ బస్సులతో కలిపి 115 ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయి. 2024 డిసెంబర్ నాటికి 500, 2025లో 1900 ఎలక్ట్రిక్ బస్సులు అవుటర్ లోపల అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. డీజిల్ బస్సులను క్రమంగా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు. నూతన ఎలక్ట్రిక్ బస్సు డిపోల ఏర్పాటు కోసం పలు ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులతో టీ ఆర్టీసీ ఉన్నతాధికారులు సంప్రదింపులు జరిపారు.

## తెలుగు వర్సిటీ యుజి, పిజి కోర్సుల ప్రవేశ కౌన్సెలింగ్

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 17, ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024-25 విద్యాసంవత్సరానికి యుజి, పీజి కోర్సులకు ఈ నెల 3, 4తేదీల్లో నిర్వహించిన ప్రవేశపరీక్షా ఫలితాలను ప్రకటించడం జరిగిందని, వాటి ఫలితాలను పిఎస్‌టియు. ఆర్గ్; డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలుగు యూనివర్సిటీ.ఎసి.ఇన్ లలో చూడవచ్చునని, ప్రవేశపరీక్షలో కనీస ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మాత్రమే కౌన్సిలింగ్‌కు అర్హులని విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ, హైదరాబాద్ డైరెక్టర్ డా. బి.రాధ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగుకు హాజరు కావాలని, రిజర్వేషన్ పొందే విద్యార్థులు కులధ్రువీకరణ, ప్రస్తుత సంవత్సర ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో కౌన్సిలింగుకు హాజరు కావాలన్నారు. అదనపు సమాచారం కోసం కౌన్సిలింగ్‌కు ముందు డైరెక్టర్, సెంట్రల్ అడ్మిషన్ కమిటీ వారిని సంప్రదించవచ్చాన్నారు.

**కౌన్సెలింగ్ వివరాలు**

1). ఎంఎ తెలుగు (వరంగల్), 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్ ప్రాంగణం; 2). ఎంఎ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 3). ఎంఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజం, 24 గురువారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 4). ఎంఎ తెలుగు (హైదరాబాద్), 24 గురువారం మధ్యాహ్నం 2గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 5). ఎంఎ జ్యోతిషం, 25 శుక్రవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్.

బిఎఫ్ఎ., ఎంపిఎ డ్యాన్స్, ఎంపిఎ ఫ్లోక్‌ఆర్ట్స్, పీజి డిప్లొమా ఇన్ యోగా, డిప్లొమా ఇన్ లైట్‌మ్యూజిక్, సర్టిఫికెట్ ఇన్ ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, సర్టిఫికెట్ ఇన్ యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్ కోర్సులలో అర్హత (ప్రొవిజనల్) పొందిన అభ్యర్థులు 23 నుండి 26వ తేదీలోపు సంబంధిత శాఖల్లో నిబంధనల మేరకు నిర్ణీత ఫీజులను చెల్లించి ప్రవేశం పొందవచ్చు.

కౌన్సిలింగ్/కోర్సుల్లో ప్రవేశాలకు హాజరమ్యే అభ్యర్థులు దిగువ పేర్కొన్న సర్టిఫికెట్లతో 1. ఎస్ఎస్‌సి, 2. ఇంటర్మీడియట్, 3. డిగ్రీ సర్టిఫికెట్, 4. క్యాస్ట్ సర్టిఫికెట్, 5. ఇన్‌కం సర్టిఫికెట్, 6. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, 7. మైగ్రేషన్ సర్టిఫికెట్, 8. గ్యాప్ సర్టిఫికెట్ అండ్ అన్ని సర్టిఫికేట్ల 3 జీరాక్స్ కాపీలు.... 3 ఫోటోలతోసహా హాజరు కావలసి ఉంటుందని డైరెక్టర్ వివరించారు.

## అద్దెలు చెల్లించడం లేదని తరగతులు బంద్ చేస్తే చర్యలు

### ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలల బకాయిల బాధ్యత మాదే

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలల అద్దెలు చెల్లించడం లేదని తాళాలు వేసి తరగతులు బంద్ చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కేడెం లింగమూర్తి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని..బకాయిలు చెల్లించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని కాలేజీలు మూసి వేసి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టె కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అద్దె బకాయిల కోసం రూ.వంద కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ గత ప్రభుత్వం వందల కోట్లు పెండింగ్‌లో పెట్టింది ప్రతిదీ చెల్లిస్తామన్నారు. 5 వేల కోట్లతో 29 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్‌లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలలో ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్ నిర్మించడానికి స్థల సేకరణ చేస్తే నరెండో దశలో నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న సమర్థవంతంగా పాలన సాగిస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ నాలుగు దశల్లో చేయని వారు రూ.2 లక్షల రుణమాఫీపై మాట్లాడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రూ,2 లక్షల రుణమాఫీ చేశామని రూ.2 క్షల పైన ఉన్న వారికి కూడా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా చూడాలన్నారు. పోటీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు పొందేలా చూడాలన్నారు.

## ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

### సిపిఐ నిరసన దీక్షలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, రాజకీయ ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిథిగా హాజరై చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఉపా చట్టానికి మోదీ ప్రభుత్వం మరింత విషపు కోరలు పెంచిందని విమర్శించారు. వికాలాంగుడైన సాయిబాబాపై దుర్మార్గమైన కేసులు పెట్టి పదేళ్ల జైల్లో పెట్టారని





ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న చాడ వెంకటరెడ్డి

ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా చట్టాన్ని నిర్భంధంగా అమలుచేస్తూ ఉంటే ప్రజాస్వామ్యం ఎక్కడ కొనసాగుతుందని ప్రశ్నించారు. గౌరీ లంకేష్ వంటి వాళ్లను ఫాసిస్టు శక్తులు చంపేస్తున్నాయని, వరవరరావు పరిస్థితి ఘోరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని, దేశంలో నియంతృత్వం ఉన్నంత వరకు కమ్యూనిస్టులను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామిక వాదులంతా ఒకే వేదిక మీదకు వచ్చి మోదీ మెడలు వంచి, ఉపా చట్టం రద్దు కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా మర ణానికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉపా దుర్మార్గమైన చట్టమని, ఉపా చట్టంలో అరెస్ట్ అయిన వారిలో మూడు శాతం మాత్రమే నేరాలు నిరూపించారని, 97 శాతం నిరూపణ కాలేదని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా మరణం రాజ్యం చేసిన కక్షనే అన్నారు. దేశంలో ఉపా చట్టం ఉంటే ప్రజాస్వామ్యం ఉండదని, ఉపా చట్టం రద్దు అయ్యేంత వరకు పోరా డాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ మాట్లాడుతూ అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఉపా చట్టం కింద కేసులు పెడుతున్నారని అన్నారు. ఉపా చట్టంతో ప్రజాస్వామిక వాదులందరూ భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉపా చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో సీపీఐ నేతలు వి.ఎస్.బోస్, బొమ్మగాని ప్రభాకర్, ఏ.రవీంద్రా చారి, పి.ప్రేమ్‌పావని, ఎస్.ఛాయాదేవి, కే.యాదగిరి, బి.స్టాలిన్, ఎం.ఆదిరెడ్డి, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ నాయకులు భల్లా రవి, మానవ హక్కుల సంఘం నాయకులు అన్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## కొమురంభీమ్ పోరాటస్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

### గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతిలో మహేష్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** కొమురంభీమ్ పోరాట స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి బాటలు వేద్దామని టిపిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఇద్దరు మహానుభావులు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చరిత్రలో ఉంటారని ఆయన కొనియాడారు. గిరిజన ఫైనాన్స్ కార్పొరేషన్ ట్రైకేర్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ పొడెం వీరయ్య, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ రాథోడ్, ఇ.కిషన్‌నాయక్, గణేష్‌నాయక్ సత్యనారాయణ తదితరులు పాల్గొని నివాళ్ళు అర్పించారు. 84వ వర్ధంతి సందర్భంగా కొమురంభీమ్ పోరాటాలను వారు గుర్తు చేసుకొన్నారు.

**ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలు**

తొలి సంస్కృత కవిగా పిలవబడే వాల్మీకి గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదని ఎక్సైజ్ అడిషన్ కమిషనర్ అజయ్ రావు అన్నారు. గురువారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్మీకి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబ్కారీ కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అజయ్ రావుతో పాటు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, రంగారెడ్డి, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్లు ఆర్.కిషన్, అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్‌జియుకెటి ఇన్‌ఛార్జి విసిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్

### హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూకేటీ) ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్స్‌లర్‌గా జేఎన్‌టీయూకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ బాధ్యతలు తీసుకున్నారు. ఆర్‌జీయూకేటీ ఇన్‌ఛార్జ్ వీసీగా గోవర్ధన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా.. గురువారం హైదరాబాద్‌లో ఉన్న యూనివర్సిటీ క్యాంప్‌న కార్యాలయంలో ప్రొఫెసర్ గోవర్ధన్ ఇన్‌ఛార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జ్ వీసీగా వ్యవహారించిన ప్రొఫెసర్ వెంకటరమణ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గురువారం బాధ్యలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్ నేడు(శుక్రవారం) బాసరలోని యూనివర్సిటీలో పర్యటించనున్నారు. నల్గొండ జిల్లాకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ జేఎన్‌టీయూలో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. గతంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌గా రెక్టార్‌గానూ పనిచేశారు.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్, దేవి రవీందర్, మన్నెరాజు తదితరులు

## ఇందిరమ్మ కమిటీలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి

### రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గడీల కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ ఏర్పాటుకు జారీ చేసిన జీవో 33లో ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపిపిల భాగస్వామ్యం లేకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులను అవమానించడమేనని తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గడీల కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలకోసం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో సర్పంచ్ లేదా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామంలోని కొందరి భాగస్వామ్యంతో కమిటీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రజలనుంచి ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపిపిలకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రజాసంక్షేమంకోసం పనిచేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధుల పట్ల చిన్నచూపు సరికాదన్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి వంటి ప్రజాప్రతినిధులు లేని కమిటీని వాలంటరీ కమిటీ లేదా కార్యకర్తల కమిటీగానే ఎంపిటిసిల సంఘం భావిస్తుందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం దీనిపై పునరాలోచించి ఇందిరమ్మ కమిటీలో ప్రజాప్రతినిధు లందరినీ చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధిలేక పారిశుద్ధ్యం కుంటు పడుతుందని ప్రభుత్వం వెంటనే కులగణన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఉపాధ్యక్షులు మన్నెరాజు, రాష్ట్ర నాయకులు తమన్నగారి సంగన్న, హరిగే అశోక్, మోహన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

### ప్రభుత్వమే సరుకులను సరఫరా చేయాలి

### ప్రభుత్వానికి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ గురుకుల పాఠశాలలన్నింటికీ సొంత భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. అలాగే గురుకులాలకి ప్రభుత్వమే సరుకులను సరఫరా చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో అద్దెభవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకి అద్దె చెల్లించకపోవడంతో యజమానులు హాస్టల్స్‌కి తాళాలువేసి మూసివేశారని తమ్మినేని గుర్తు చేశారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందన్నారు.

వెంటనే మూసివేసిన గురుకుల భవనాలు తెరిపించి విద్యార్థుల చదువులకి ఆటంకం కలగకుండా నడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ కూడా గురుకులాలకి స్వంత భవనాల నిర్మాణాలను చేపట్టలేదన్నారు. అద్దె భవనాలకి సక్రమంగా అద్దెలు చెల్లించడం లేదని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆటల్లో బెస్ట్, ఛాన్స్‌లో వరస్ట్

## స్టార్ ప్లేయర్లకు బ్యాడ్ లక్

## ప్రపంచ కప్ ఆడేందుకు నో ఛాన్స్



**ఢిల్లీ:** ప్రతీ క్రికెటర్ తన దేశం తరపున ప్రపంచ కప్ ఆడాలని, ట్రోఫీ గెలుచుకోవడం ద్వారా ఎప్పటికీ గుర్తుండిపోవాలని కలలు కంటుంటారు. కానీ చాలా మంది క్రికెటర్లు బాగా ఆడి మంచి పేరు తెచ్చుకుని స్టార్ ప్లేయర్లుగా ఎదిగినా, వారు ప్రపంచ కప్‌లో ఆడని దురదృష్టవంతులూ ఉంటారు. అటువంటి వారిలో క్రికెట్ చరిత్ర లో అత్యంత స్టైలిష్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన భారత్ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరు. లక్ష్మణ్ 16 సంవత్సరాల్లో భారత్ దేశం కోసం 134 టెస్టులు ఆడాడు. ఈ క్రమంలో ఎన్నో భారీ ఇన్నింగ్స్‌లూ ఆడాడు. లక్ష్మణ్ టెస్టుల్లో అద్భుతంగా పేరు గడించాడు. కానీ అతని వన్ డే ఇంటర్నేషనల్ కెరీర్ ఎప్పుడూ ముందుకు సాగ లేదు. లక్ష్మణ్ 2003 ప్రపంచ కప్‌లో భారత్ తరపున ఆడేందుకు మంచిఅవకాశం ఉంచి.కానీ ఈ హైదరాబాద్‌ని సెలక్టర్లు పట్టించుకోలేదు. అప్పటి భారత్ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదుపరి లక్ష్మణ్‌ను టీమిండియాలోకి చేర్చుకోపోవడాన్ని తప్పుగా అంగీకరించాడు. ఇక చాలా మంది అభిమానులు ఆస్ట్రేలియా ఆట గాడు జస్టిన్ లాంగర్‌ను టెస్టు క్రికెట్‌లో గొప్ప ఓపెనరల్‌గా భావి స్తారు. జస్టిన్ లాంగర్, మాథ్యూ హెడెన్ అత్యంత ప్రమాదకర మైన ఓపెనింగ్ జోడీలలో ఒకడిగా పేరుగడించారు. కానీ వన్ డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో గిల్‌క్రిస్ట్, హేడెన్ ఇన్నింగ్స్‌లను ఓపెనింగ్ చేసేవారు. టెస్టుల్లో లాంగర్ గణాంకాలు బాగా ఆకట్టుకోగా, వన్డే ఫార్మాట్‌లో అతని రికార్డులు చాలా పేలవంగా ఉన్నాయి. లాంగర్ ఎనిమిది వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి వచ్చింది. అలాగే ఆస్ట్రేలియా తరపున ప్రపంచ కప్ ఆడే ఛాన్స్ అతనికి రాలేదు. ఇక ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్లలో అలిస్టర్ కుక్ ఒకడు. ఇంగ్లండ్





మాజీ కెప్టెన్ టెస్ట్ క్రికెట్‌లలో 12 వేల కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో అతను సచిన్ టెండూల్కర్ అత్యధిక టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినట్లు అనిపించింది. అయితే వన్డే మ్యాచ్‌ల్లో అలిస్టర్ కుక్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత ఆండ్రూ స్ట్రాస్ రాజీనామా చేయడంతో అలిస్టర్ కుక్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీని చేపట్టాడు అయితే 2015 ప్రపంచ కప్ ముందు, అతను ఇంగ్లాండ్ వన్డే జట్టు కెప్టెన్సీని వదులు కోవాల్సి వచ్చింది. అతను రంగలు జెర్సీ క్రికెట్‌కుదూరంగా ఉన్నాడు. అలిస్టర్‌కుక్‌కూడా ప్రపంచ కప్ ఆడలేకపోయాడు. మరో ఆస్ట్రేలియా ఆటగాడు స్టువర్ట్ మెక్‌గల్ తనను తాను చరిత్రలో దురదృష్టకర క్రికెటర్లలో ఒకరిగా పరిగణించవచ్చే. షేన్ వార్న్ హయంలో66 ఈ లెగ్ స్పిన్నర్ అదృష్టం వెలగ లేదు. ఆస్ట్రేలియా తరపున మెక్‌గిల్ 44 టెస్టులు, 3 వన్డేలుఆడాడు.. ఈ ఆటగాడికి కూడా ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం రాలేదు. ఆస్ట్రేలియాలో ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా ఉన్న ఇతడిరి వలర్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ రాలేదు. కాగా భారత్‌కు చెందిన ఎరపల్లి ప్రసన్న అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆఫ్ స్పిన్నర్లలో ఒకడిగి పేరుగడించాడు కానీ అతనికి దేశం తరపున ప్రపంచ కప్ అవకాశం రాలేదు. భారత్ తరుఫున ప్రసన్న 49 టెస్టు మ్యాచ్‌ల్లో 189 వికెట్లు పడగొట్టాడు. అయితే భారత్ సెలక్టర్లు అతనిని వన్డే వరల్డ్ కప్‌లో ఇండియా తరపున ఆడే జట్టులో అతనికి అవకాశం ఇవ్వకుండా పక్కనపెట్టారు.

# తొలి టెస్టులో భారత్ చెత్త రికార్డు





**46 పరుగులకే ఆలౌట్**

**134 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఆధిక్యం**

**ఢిల్లీ:** బెంగుళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టుఒ టీమిండియా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 31.2 ఓవర్లలో 46 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తదుపరి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసి 134 పరుగుల తేడాతో భారీ స్కోరు నమోదు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్ల జోరు ముందు భారత్ బ్యాటర్లు చేతులెత్తాశారు. బ్లాక్ క్యాప్స్ బౌలర్ల ధాటికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 46 పరుగులకే ఆల్ ఔట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టగా, రౌర్కే 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్ బ్యాటర్లలో రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్‌లో 5 గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. యశ్వన జైస్వాల్ 63 బంతుల్లో 13 పరగులు చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ 16 బంతుల్లో కేవలం 2 పరుగులు, కులదీప్ యాదవ్ 17 బంతుల్లో 2 పరుగులు, మహ్మద్ సిరాజ్ 16 బంతుల్లో 4 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 49 బంతుల్లో 20 పరుగులు చేసి అందరి కంటే అత్యధిక స్కోరు చేశారు. కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్, జడేజా, కేఎల్ రాహుల్, అశ్విన్ ఒక్క పరుగుతో కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. కాగా న్యూజిలాండ్ ఇన్నింగ్‌లో దేవాన్ కాన్వే 105 బంతుల్లో 91 పరుగులు అత్యధిక స్కోరు చేయగా, టామ్ లాథమ్ 15 పరుగులు, విల్ యంగ్ 33 పరుగులు, రచిన్ రవీంద్ర 22 పరుగులు, మిచెల్ 14 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్లు తేడాతో 180 పరుగులు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో కుప్పకూలినటీమిండియా పలు చెత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్ జట్టుకు స్వదేశంలో ఇదే అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఇందుకు ముందు 1987లో న్యూజిలాండ్‌పై భారత్ 62 పరుగులు చేసింది. అలాగే ఓవరాల్‌గా టెస్టుల్లో భారత్‌కు ఇది మూడో అత్యల్ప స్కోరు. గతంలో ఆస్ట్రేలియాపై టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ కాగా, లార్డ్స్‌లో ఇంగ్లండ్‌పై 32 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత్‌కు ఇదే లోయస్ట్ టోటల్‌గా రికార్డు క్రియేట్ చేసింది.

## డెన్మార్క్ ఓపెన్‌లో త్రిసా, గాయత్రి జోడీ ఓటమి



**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750 టోర్నమెం ట్‌లో భారత్‌కు రెండో రోజూ నిరాశాజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో భారత్ క్రీడాకారులు త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో మలేషయాకు చెందిన పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ ద్వయం సుమిత్-సిక్కిరెడ్డి 22-20, 19-21, 22-24తో కెనాడాకు చెందిన కెవిన్ లీ-ఎలియాన రుంగ్ చేతిలో పరాజయం చెందింది.

## షూటింగ్‌లో అఖిల్‌కు కాంస్యం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్-2024 ఫైనల్‌లో భారత్‌కు కాంస్యం లభించింది. ఈ షూటింగ్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్ అఖిల్ శ్యోరనాకు ఈ పతకం దక్కింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేయడంతో అఖిల్ మూడవ స్థానానికి చేరుకుని కాంస్య సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిసిన అతడు తాజాగా ఈ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్ టోర్నీలో కాంస్యంతో సరిపెట్టాడు.

## ఖోఖో ప్రపంచ కప్‌కు తొలి అడుగు

### మహారాష్ట్ర, రెస్టాఫ్ ఇండియా మధ్య జరిగిన మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. వచ్చే ఏడాది జనవరి 13 నుండి 19 వరకూ ఢిల్లీలో ఖో ఖో ప్రపంచ కప్ జరుగుతుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా మహారారష్ట, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచ కప్ అధికారిక లోగో తో పాటు, ట్యాగ్ లైన్‌ను విడుదల చేశారు. ఈ మెగా టోర్నీలో మొత్తం పురుషుల, మహిళల జట్లు కలిపి 24 బరిలోకి దిగుతున్నాయి.



కాగా దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేస్తోంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిన నిర్ధారించుకుంది.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్టానికి చేరాయి. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు గురువారం 13శాతం మేర కుంగాయి. ఉదయం సెన్సెక్స్ 81,758.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచి, చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెల్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో 13.11 శాతం క్షీణించి రూ.1523నష్టంతో రూ.10,093.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1384 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2020 కోట్లతో పోలిస్తే ఇది 31శాతం తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.



## లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ భేష్..

**ముంబై, అక్టోబరు 17:** లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ అక్టోబరు 16 నుంచి అక్టోబరు 18 వరకు అందు బాటులో ఉండనుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఐపిఒ 61 సార్ల కంటే ఎక్కువ సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒపై శుక్రవారం వరకు బెట్టింగ్ వేసేందుకు వెసులుబాటు ఉండడంతో, ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపుతున్నారు. వాస్తవ షేర్ గరిష్ట ఇష్యూ ధర కంటే గ్రేమార్కెట్లో ప్రీమియం 95 శాతం కంటే ఎక్కువగా ఉండడం పెద్ద సమచలనంగా మారింది. ఈ గ్రేమార్కెట్ ప్రీమియం లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే మొదటి రోజున స్టాక్ రూ.350 కంటే ఎక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అవుతుంది. ఐపిఒ వివరాలను పరిశీలిస్తే తాజా ఆఫర్ ద్వారా కంపెనీ దేశీయస్టాక్ మార్కెట్ల నుంచి రూ.49.91 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.171-180గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 800 షేర్లుగా నిర్ణయించడంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.44 లక్షలు



వెచ్చించాల్సి వచ్చింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో అక్టోబరు 23న అరంగేట్రం చేయనున్నాయని తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపిఒలో రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.15 డిస్కౌంట్ ధరకు అందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ మొదటి రోజు మొత్తం 61.71 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 100.68 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 64.61 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 1.37 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.

## హ్యుండాయ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పూర్తి..




**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** హ్యుండాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరి రోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం విశేషం. రూ.27,870 కోట్ల ఐపిఒకు మధ్యాహ్నం నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్ఎస్ఇ డేటా ద్వారా తెలిసింది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. గురువారంతో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది. ఎల్ఐసి కంటే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం విశేషం.

## మెటాలో ఉద్యోగులకు లే ఆఫ్‌లు!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించనప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్, ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతేడాదిలో మరో 10 వేలమందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా, టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబిఎ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇది ఈ యేడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.

## అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** టిక్కెట్ రిజర్వేషన్లకు సంబంధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ, అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధనవర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పులేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టిక్కెట్‌బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, ఇందులోనూ ఎలాంటి మార్పులేదు. ఇదిలాఉండగా, గతంలోనూ రైల్వేముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే, తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సిటిసి షేరు విలువ 2 శాతంమేర క్షీణించి రూ.873వద్ద ట్రేడవుతోంది. గడువుకుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సిటిసికి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.



# వాణిజ్యం

## టాటాకు షోకాజ్ నోటీసులు

**చెన్నై, అక్టోబరు 17:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ అండ్ సేఫ్టీ (డిఐఎస్‌హెచ్) టాటా ఎలక్ట్రానిక్స్‌కు షోకాజ్ నోటీసు అందచేసింది. గత నెల 28న తమిళ నాడులోని టాటా యూనిట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించి వివరణ ఇవ్వాలని డిఐఎస్‌హెచ్ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కంపెనీ ప్రతినిధులు వారంలోపు స్పందించాలని తెలిపింది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ఫ్యాక్టరీ వ్యవహారాలపై అంతిమ అధికారం కలిగి ఉన్న వ్యక్తి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఆ వ్యక్తిని ఆక్యుపైయర్‌గా పరిగణిస్తారు. కంపెనీ డైరెక్టర్లు లేదా సంస్థ ప్రతిపాదించిన వ్యక్తి ఈ హోదాలో ఉండవచ్చు. కార్మికుల భద్రత కోసం ఎలాంటి చర్యలు



తీసుకున్నారో ఆక్యుపైయర్ తెలియచేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గల కారణాలు చెప్పాలి. ఎక్కడ తప్పు జరిగిందో వివరించడానికి కంపెనీకి ఒక అవకాశం కల్పించడం కోసం ఇలా ఈ షోకాజ్ నోటీసు జారీచేసినట్లు తెలిసింది. ఇప్పటికే డిఐఎస్ఎహెచ్ ప్రమాదానికి గల కారణాలను అంచనా వేసిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిదన యానోడైజింగ్ ప్లాంట్‌లో థర్మోస్టాట్ నియంత్రణ వైఫల్యం కారణంగా మంటలు చెలరేగాయని కంపెనీ అధికారులు చెప్పారు. ఈ యూనిట్‌లో ఆపిల్ ఉత్పత్తును తయారు చేస్తున్నారు. ఈప్రమాదం కారణంగా ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.


## ఇసుక రీచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జి కలెక్టర్

పెండ్లిమర్రి, అక్టోబరు 17, ప్రభాతవార్త:



నందిమండలం సమీపంలో ఇసుక రీచ్‌ను గురువారం జాయింట్ ఇన్‌ఛార్జి కలెక్టర్ అతిథి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉచిత ఇసుకను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్రాక్టర్లతో ఇసుకను తరలించుకోవచ్చన్నారు. బుకింగ్ సౌకర్యం ఉందని నమోదు చేయించుకొని కావాల్సిన లబ్ధిదారులు ఇసుకను ఉచితంగా తరలించుకోవచ్చన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఉచిత ఇసుకను ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్ ఏరియాన్, మైనింగ్ అధికారులు, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, పొత్తూరు కిశోర్‌రెడ్డి నంది మండలం శ్రీనివాసులురెడ్డి, డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు పంచా చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శుక్రవారం 18 అక్టోబర్ 2024


## చిరుత సంచారంతో పలు గ్రామాల ప్రజలు ఆందోళన

రామాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



మండలంలోని చిట్లూరు, బండపల్లి పంచాయతీ పరిసర ప్రాంతాల్లో గురువారం చిరుత పంట పొలాల్లో సంచరించడంతో ఆ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మేకలు, ఆవులు, గొర్రెలు, బర్రెలను మేతకు తీసుకెళ్లాలంటే కాపర్లు భయభ్రాంతులకు గురవుతున్నారు. చిరుత మొదటగా లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల వంక సమీపంలోని మామిడి తోటలో కనిపించిందని రైతులు తెలిపారు. చిరుత తిరిగి రామాపురం మండలం బండపల్లి, చిట్లూరు, ఏకిలపల్లి గ్రామాల్లో సంచరిస్తోందని కాపర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చిరుతను బంధించాలని కోరుతున్నారు.

# రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన మహావ్యక్తి ఆదికవి వాల్మీకి మహర్షి

### వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం... జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్... ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి






కడప, అక్టోబరు 17, ప్రభాతవార్త

రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ప్రజాసమస్యల పరిష్కారవేదిక హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, బిసి కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి కలెక్టరన అదితిసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ నేడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని, రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాముల సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతోపాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనాసూత్రాల వరకు సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియజేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందన్నారు. వాల్మీకి మహర్షి 24వేల శ్లోకాలతో, ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందించారన్నారు. కృషి ఉంటే మనుషులు రుషులవుతారని వాల్మీకి జీవిత చరిత్ర తెలియజేస్తుందన్నారు. మహనీయులు వాల్మీకి జీవితాన్ని మనం ఆదర్శకంగా స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. మొట్టమొదటి శ్లోకం మనకు అందించిన మహనీయుడు మన మహర్షి వాల్మీకి అని కొనియాడారు. ఆదికవి వాల్మీకి రామాయణంలో దాదాపు ఇరవైనాలుగు వేల శ్లోకాలు రాశారని, అందరూ వారి జీవితాన్ని ఆదర్శకంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలన్నారు. అనంతరం వాల్మీకి కులసంఘాల నాయకులు తెలిపిన సమస్యలను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షులు అవ్వారు మల్లిఖార్జున, ఏపి వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు భోగ్యం వెంకటరమణ, వాల్మీకి సంఘం సెక్రటరీ నారాయణ, ఏపి వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, బిసి సంఘం అధ్యక్షులు లింగమూర్తి, తలాడి కులము రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, రాష్ట్ర దూదేకుల కులసంఘం అధ్యక్షులు సుంకేసుల ఖాదర్ బాషలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితిసింగ్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, జిల్లా వెనుక బడిన తరగతులు సంక్షేమ శాఖ అధికారి కృష్ణయ్య, బిసి కార్పొరేషన్ ఈడి జయసింహ, వాల్మీకి కులసంఘ నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## వాన నిలచింది... మురుగు, చెత్త వెలసింది...

### అప్పుడే అదృశ్యమైన అధికారులు - దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు



రాజంపేట,అక్టోబర్ 17,ప్రభాతవవార్త :

అబ్బా భలే వాన.... గత 3రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసింది. ఉన్న పళంగా గత బుధవారం రాత్రితో వాన నిలిచింది. అయితే గురువారం ఉదాయానికే వీధుల్లోను, రోడ్లపైన మురుగునీరు, చెత్తకుప్పలు దర్శనిమిస్తూ వేలిశాయి. రెండు మూడు రోజులు వర్షంలో కష్టపడ్డారనో లేక, ఎవరూ వీధులెంబడి తిరుగుతారోనని ఆలోచన తెలియదు గానీ వర్షం నిలువగానే అధికారులు అదృశ్యమైనట్లే తెలుస్తోంది. దీంతో రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలోని, పట్టణ ప్రాంతాల్లోనూ, పల్లెల్లోనూ ఎక్కడ పడితే అక్కడ దారుణంగా పట్టణ వాసులు ఇళ్లలో ఉన్న దుఖాణాల్లో ఉన్న చెత్తనంతా ఒక్కసారిగా గురువారం తెల్లవారేలోపే రోడ్లపై పడేశారు. రాజంపేటలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అగ్రహారం లో రోడ్లపై మురుగునీరు నిలిచి దోమలు చేరి చెత్తా చెదారంతో దుర్వాసన వెదజల్లుతుంది. అదేవిధంగా రైల్వే కోడూరు పట్టణంలో నిత్యం జనాలు తిరిగే హొటల్లు, స్వీటు అంగళ్లు ఉండే రైల్వే స్టేషన్ రోడ్డు సమీపంలో చెత్తకుప్పలు కుళ్లిన వస్తువులను పడవేయడంతో దారిలో వెళ్లేవారికి ఇళ్లలో ఉన్నవారికి దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. ఇప్పటికే ప్రజలు చాలా వరకు జ్వరాల బారిన పడి తీవ్ర అవస్థలు పడుతున్నట్లు తెలుస్తోంది దీనికి తోడు 3రోజుల పాటు వర్షం, వర్షం వెలసిన మరుసటి దినమే అత్యంత దుర్వాసన వెదజల్లే మురుగు, చెత్త దర్శనం ప్రజలను బట్టి పీడిస్తుంది. ఈ వర్షాకాలం ముగిసేవరకైనా పంచాయితీలు, మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు వీధుల్లో వెలసిన చెత్తకుప్పలను మురుగునీటిని తొలగించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

# డ్రైనేజీల నిర్వహణకు రూ.50 లక్షలు వెచ్చించినా ఫలితం శూన్యం

### :చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నిలుస్తున్న వర్షపునీరు :భారీ వర్షాలు వస్తే పట్టణమంతా మురికిమయం :ఇదేమి చోద్యమంటున్న పట్టణప్రజలు






బద్వేలు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

పట్టణంలో భారీ వర్షాలు వస్తే పట్టణమంతా మురికిమయంగా మారి పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీలలో పేరుకు పోయిన మురికినీరు సజావుగా వెళ్లేందుకుమరమ్మతుల పేరిట రూ.50లక్షలు వెచ్చించినప్పటికీ ఫలితం లేదని ప్రజలు మండిపడుతున్నారు. మునిసిపాలిటీలోఎక్కడ చూసినా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారడంతో ఈ మధ్యకాలంలో డ్రైనేజీ మురికిని తొలగించినప్పటికీ నీరంతా రోడ్లపైకి చేరుతోంది. రూ.50లక్షలు ఖర్చుపెట్టి నెల్లూరు నుంచి ప్రత్యేక సిబ్బందిని తెప్పించి పట్టణంలోని నాలుగుప్రధాన రహదారులలో పేరుకుపోయిన డ్రైనేజీని తొలగించిన మైదుకూరు రోడ్డులోని స్టేట్‌బ్యాంక్ సమీపంలో కొద్దిపాటివర్షానికే నిలిచిన నీరును చూస్తే ఇంత ఖర్చు పెట్టినా ఫలితం శూన్యమే అనిపిస్తుంది. నెల రోజుల పాటు పట్టణంలోని డ్రైనేజికాలువల పూడికలు తీయించినా వర్షం వస్తే రోడ్డుపై నీరు అలాగే నిలిచి ఉంటోంది. ప్రస్తుతం చిన్నపాటి వర్షాలేకురిసాయి. భారీ వర్షాలు వస్తే పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని స్టేట్‌బ్యాంక్ వద్ద రోడ్లన్నీ జలమయం కావడం, అలాగేసిద్దవటం రోడ్డులోని చికెన్ షాపుల వద్ద మురికినీరు రోడ్లపై చేరడం, పోరుమామిళ్ల రోడ్డులోని దర్గా వద్ద మోకాలెత్తునీరు ఉండడం పరిపాటిగా మారింది. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేసి ప్రజాధనాన్ని వృదా చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారానికి మార్గం చూపడంలేదు. దీనివలన పట్టణమంతా మురికిమయంగామారుతోంది. గతంలో వర్షాలకు రోడ్లన్ని మురికిమయంగా మారిన తరుణంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుకనపడేది. ఈ మధ్యకాలంలో కమిషనర్ చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేకుండా పోతోంది. లక్షలు ఖర్చు పెట్టి డ్రైనేజీలుశుభ్రపరచడం కన్నా రోడ్డుపై ఉన్న నీరు డ్రైనేజీ కాలువలోకి వెళ్లే ఏర్పాట్లపై దృష్టిపెట్టడం లేదు. గతంలో రోడ్లు వేసేటపుడుడ్రైనేజీ కాలువలకు సమానంగా నీరు వెళ్లే విధంగా అధికారులు ప్రణాళిక ప్రకారం చేపట్టకుండా తూతూమంత్రంగా వారు ఇచ్చే మాముళ్లు తీసుకుని రోడ్లువేయడం, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం వలన డ్రైనేజీ కాలువలోని నీరు డ్రైనేజీలోనే, రోడ్డుపై నీరు అలాగే ఉండడం ఏమిటని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సమస్యఉత్పన్నమవుతున్నా పరిష్కరించడలంలో మున్సిపల్ అధికారులు విఫలమవతున్నారు. రూ.50లక్షలు ఖర్చుపెట్టినాఫలితం లేకపోవడం ఏమిటని, ప్రజాధనం వృధాకావడం తప్ప చిన్న పాటి వర్షాలకే ఇలా ఏర్పడితే భారీ వర్షాలు వస్తేపరిస్థితి ఏమిటని ఈ మాత్రందానికి ఇంత ఖర్చు అవసరమా అని ప్రజలు పేర్కొంటున్నారు.

### జాతీయ విద్యావిధానం-2020కి అనుగుణంగా

# ఉల్లాస్ కార్యక్రమం

- జిల్లాను వంద శాతం అక్షరాస్యత కలిగిన జిల్లా మార్చడమే ధ్యేయం

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, అక్టోబరు 17, ప్రభాతవార్త:

జాతీయ విద్యావిధానం-2020కి అనుగునంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లాను వంద శాతం అక్షరాస్యత కలిగిన జిల్లాగా మార్చడమే ధ్యేయమని ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యకులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వయోజన విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జవీవితకాల అభ్యాసంపై అవగాహన) కార్యక్రమంపై వివిధ అంశాలను జిల్లా కలెక్టరుకు వివరించారు. జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా దేశంలో వంద శాతం అక్షరాస్యతను సాధించేందుకు, తీసుకువచ్చిన ఽకేంద్ర ప్రాయోజిత కార్యక్రమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వహించబోతున్నాయని ఈ పథకం కార్యక్రమంలో సమీజంలోని వివిధ వృత్తులలో ఉన్న 15 సంవత్సరాల పైబడిన వయోజనులను దృష్టిలో ఉంచుకొని తీసుకువచ్చిన కార్యక్రమన్నారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాను వంద శాతం అక్షరాస్యత కలిగిన జిల్లా మార్చే దిశగా 13767 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టీసీఎస్ సంస్థ చేస్తున్న సహాయానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలను వంట మనుషులను విద్యార్థులుగా పంపాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ డీఆర్‌డీఏ సత్యనారాయణ, డీపీవో బాలకృష్ణారెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త షాపులు - పాత మందు

### ఎదా రేట్లు - అదే కిక్కు



రాజంపేట,అక్టోబర్ 17,ప్రభాతవవార్త :

కొత్త మద్యం పాలసీ లాటరీ ముగిసి అమలు లోనికి వచ్చినప్పటికీ కొత్త షాపుల్లో పాత మందే విక్రయిస్తున్నారు. రేట్లు కూడా ఎలాంటి మార్పులు కూడా గతంలో ఉన్న రేట్లనే ఎదాతదంగా విక్రయిస్తున్నరు. అదే కిక్కులోనే మద్యం ప్రియులు కూడా జోగుతున్నారు. కొత్త మద్యం కొత్త రేట్ల అమలు లోనికి రావాలంటే ఆ నెల సమయం పూర్తిగా పట్టేట్లే కనపడుతున్నట్లు ఈ ఎక్సైజ్ అధికారులు తెలియజేస్తున్నారు. కొత్తగా మద్యం షాపులు దక్కించుకున్నవారికి మిగిలివున్న పాత మందునే సరఫరా చేస్తున్నట్లు కూడా రాజంపేట ఎక్సైజ్ సీఐ మల్లిక తెలిపారు. గురువారం కొత్త మద్యం షాపుల విధానాలపై ఆమె మాట్లాడుతూ లాటరీ ద్వారా ఈ నెల 14న మద్యం షాపులు దక్కించుకున్న మజమానులు కొత్త దుఖాణాలు ఏర్పాటు చేసుకునేందుకు బాగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో సుమారు 40 షాపులకు గాను ఇంకా 10 షాపులకు పైగా యజమానులు రూములు దొరకక ప్రారంభించలేదన్నారు. దీనికి తోడు పాత మద్యాన్నే యంఆర్‌పీ రేట్లకు విక్రయించడం జరుగుతుందన్నారు. గుడికి బడికి 100 మీటర్ల దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పట్టణంలో గుడి, బడి మినహాయిస్తే ఎలాంటి షరతులు లేకుండా మద్యం షాపులు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూరల్ ప్రాంతాలైతే 20 వేల జనాబాకు లోపు ఉంటే షరతులు వర్తించవని,22వేల జనబాకు మించి ఉంటే రోడ్డుకు 220మీటర్ల దూరంలో గ్రామీణ ప్రాంతాల్లో షాపులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా హైవే రోడ్డుకు 500 మీటర్లు దూరంలో మద్యం షాపులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి షరతులను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ షాపుల్లో విక్రయిస్తున్న మందును ఇంకా పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి వాపసు ఇవ్వలేదన్నారు. నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను స్కాన్ చేసి అప్పగించాల్సి ఉంటుదన్నారు. దీని కోసం 2,3రోజులు గడువు కూడా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.



## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వాల్మీకి జయంతి

రాయచోటి, అక్టోబరు 17, ప్రభాతవార్త:



సమస్త మానవాళికి ఆదర్శం రామాయణ మహాకావ్యం వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి అని ఆయన గొప్పదనాన్ని వివరించారు. వాల్మికి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని రామాయణం స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, ఏఓ బి.కృష్ణుడు, ఆర్ఐ (అడ్మిన్) రామకృష్ణ, పోలీసు మోటారు వాహనాల అధికారి పెద్దయ్య, ఎస్‌బీ సీఐలు, సత్యనారాయణ, శంకరయ్య, చలపతి, మహిళా పోలీసు స్టేషన్ సీఐ ఆర్ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేపై గ్రామ సభ ఏర్పాటు

బద్వేలు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

బద్వేలు మండలంలో భూములకు సంబంధించి రీ సర్వే అయిన పూర్తయిన గ్రామాలలో ఏవైనా సమస్యలుంటే ఆర్జీల రూపంలో తెలపాలని తహశీల్దారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ప్రభుత్వంలో నిర్వహించే గ్రామ సభలలో మీ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయవచ్చని ఈ కార్యక్రమంలో తహశీల్దారు, డిప్యూటి తహశీల్దారు, గ్రామ సర్వేయరు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొంటారన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 18, 19,22 తేదిలలో చెర్లోబోయినపల్లె రామాలయంలో, 23,24 తేదిలలో తిరువెంగళాపురం నూతన సచివాలయంలో, అలాగే 25,26వ తేదిలలో బయనపల్లె పాత సచివాలయంలో, 29వ తేది గోపాలపురం ఎంపీపీ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన బీజేవైఎం నాయకులు

బద్వేలు అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఉండవల్లి సచివాలయంలో గురువారం పట్టణానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్‌కుమార్, మాదా సురేంద్రలు కలిశారు. అనంతరం ఆయనకు బద్వేలు, గోపవరం మండలాలలో జరుగుతున్న భూకబ్జాలను, భూ కబ్జాదారుల అరాచకాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ఎన్‌డీఏ కూటమి హయాంలో అయినా కబ్జాలకు అడ్డుకట్ట వేసి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

## పల్లె పండుగతోనే సరైన గ్రామాభివృద్ధి

గోపవరం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:





పల్లె పండుగతో గ్రామాలలో నిజమైన గ్రామాభివృద్ధి సాధ్యమవుతోందని జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు కలువాయి జయరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని టి. సండ్రపలిల్ల పంచాయ తీ నందలి రామిరెడ్డిపాలెం ఎస్టీ కాల నీలో రూ.50 లక్షల అంచనా వ్యయం తో మంజూరు చేసిన సిమెంటు రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కుమారి, హసీనా, విస్తరణాధికారి మండల ఇంజనీరింగ్ అధికరాఇ శ్రీనివాసులు శ్రీహరి, విజయమ్మ, తదితర అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను కారణంగా మట్టి మిద్దె పైకప్పు కూలి ఆస్థి నష్టం

ముద్దనూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న కత్తెరపల్లె గ్రామంలో మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో మట్టి మిద్దె పై కప్పు కూలి సుమారు రెండు లక్షల వరకు ఆస్థి నష్టం సంభవించినట్లు ఇంటి యజమాని బుట్ట రమణయ్య తెలిపారు. పై కప్పు కూలే సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మండల రెవెన్యూ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు రెండు లక్షల మేర ఆస్థి నష్టం జరిగిందని మండల తాసిల్దార్ వరద కిశోర్ రెడ్డికి బాధితుడు రమణయ్య విన్నవించుకోగా ఎమ్మార్వో ఈ ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించి తగిన పరిహారం అందేలా చూస్తామన్నారు.





## సిమెంటు రోడ్డుకు భూమిపూజ



తొండూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త :
తొండూరు మండలం మల్లేలలో సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా గురువారం సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. టిడిపి నాయకులు చింతకుంట నాగిరెడ్డి, మాజీ సర్పంచి, టిడిపి సీనియర్ నాయకులు పందిళ్లపల్లె సూర్యనారాయణరెడ్డి, టిడిపి కార్యకర్తలు రామాంజనేయులు, భూమిరెడ్డి శివమోహన్‌రెడ్డి, బండి శ్రీనివాసులు, మేకల పవన్‌కుమార్, రాచనేని అనీల్‌కుమార్, మహబూబ్‌బాషా, ఎంపీడీవో విష్ణుప్రసాద్, ఏపీవో లావణ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ హామీలకు దిక్కు లేదు.. సూపర్ 6 పాలసీలా?

వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :
రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల అమలుకు దిక్కు లేదు కానీ, సూపర్ 6 పాలసీల అమలు వస్తారట చంద్రబాబు ప్రభుత్వం అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రూ.30లక్షల కోట్లు పెట్టుబడులు తెస్తారట, 20లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తారట, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తారట అని ఆయన విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాలలో కేవలం సామాజిక పింఛన్లను మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. ఒక్కో ఇంటికి పారిశ్రామిక వేత్తను కాదు.. ఒక్కో ఇంటికి తాగుబోతును తయారు చేయకుంటే చాలని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇన్‌ఛార్జి మంత్రి సవితను కలిసిన టీడీపీ నాయకులు

వేంపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :



కడప జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితను వేంపల్లెకు చెందిన టీడీపీ నేతలు కలిసి అభినందనలు తెలిపారు. గురువారం విజయవాడలోని సచివాలయంలో కడప ఇన్‌ఛార్జి మంత్రి, బీసీ సంక్షేమ శాఖ, చేనేత, జౌళిశాఖ మంత్రి సవితను కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మాచి రాజానాయక్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టరు బుక్కే గణేష్‌నాయక్, వేంపల్లె మండల క్లస్టర్ ఇన్‌ఛార్ ఇజ మల్లంగి సుధాకర్‌రెడ్డిలు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కడప జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా రావడం సంతోషంగా ఉందన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న పెన్నానది

సిద్దవటం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



సిద్దవటం పెన్నానదిలో తుపాన్ కారణంగా గత 3 రోజుల నుంచి ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పెన్నానదికి భారీగా వరదనీరు చేరుకుంది. లో కాజ్‌వే పూర్తిగా నీటితో మునిగిపోయింది. మండల యంత్రాంగం లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. పెన్నానదిలో నీటి మట్టం పెరగడంతో పరివర ప్రాంతాలకు ఎవరూ వెళ్లవద్దని, కొత్త వ్యక్తులు ఎవరైనా నది పరివర ప్రాంతాల్లో ఉంటే సమాచారం తెలపాలని మండల ఎస్సై చిరంజీవి తెలిపారు.

## దెబ్బతిన్న వరి పంట పరిశీలన

సిద్దవటం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



సిద్దవటం వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం అగ్రికల్చర్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు మాట్లాడారు. మండల వ్యాప్తంగా 2574 ఎకరాలలో వరి పంట రైతులు సాగు చేశారని 57 ఎకరాలలో వరి పంట నష్టం ఉంటుందని ప్రాథమిక అంచనా వేసి జిల్లా వ్యవసాయ శాఖాధికారికి నివేదిక సమర్పించడం జరుగుతుందని 2 రోజుల్లో పూర్తి స్థాయి అంచనా వేసి జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. జంగాలపల్లె రెవెన్యూ గ్రామంలోని వరి పంట వేరుశనగ పంటలు పరిశీలించడం జరిగిందని ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## ఉపసర్పంచ్ వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం

సిద్దవటం, అక్టోబరు 17, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన సిద్దవటం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి మాట్లాడుతూ శుక్రవారం నుంచి మండల పరిధిలో ఉన్న గ్రామ ఉప సర్పంచ్ మరియు ఇద్దరు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఎంపీడీవో సభాభవనంలో ఉదయం 10 గంటల నుంచి శిక్షణ కార్యక్రమం మొదలవుతుందని మండల పరిధిలో ఉన్న 18 గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఉన్న వారు ఒక మహిళ, పురుషుడు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు.

## ఒదేటమ్మను దర్శించుకున్న జగన్‌మోహన్ రాజు

వీరబల్లి, అక్టోబర్ 17,ప్రభాతవార్త :



మండలంలోని ఓదివీడు పంచాయితీలోని కన్నెకు సమీపంలో గల ఓదేటమ్మ ఆలయంలో గురువారం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు తన కుటుంబంతో కలసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఓదేటమ్మ ఆలయానికి వచ్చిన ఆయనకు ఓదివీడు టిడిపి నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఓదివీడు ప్రజలు పూలమాలలతో, శాలువాలతో సన్మానించి భాణా సంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు ఓదివీడు మాజీ సర్పంచులు రాచరాయలు, వెంకటరామ రాజు, గ్రామ టిడిపి నాయకులు చలపతి, సిద్దరాజు, రామచంద్రయ్య, రవీంద్ర రాజు, నందకుమార్ రాజు, సుబ్బరామరాజు 1వ వార్డు మెంబర్ రవిప్రకాశ్ రాజు, సుధాకర్, శీను, కల్లూరి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ

వీరబల్లి, అక్టోబర్ 17,ప్రభాతవార్త :
మండలంలోని మట్లి గ్రామ పంచాయతీ లో పశుసంవర్ధక శాఖ అధికారులు నట్టల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం వివిధ జయప్రకాశ్ పంచాయతీ లోని మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు త్రాపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాలైన గొర్రెలకు, మేకలకు ప్రతి నెలా నులిపురుగుల నివారణ కోసం నట్టల నివారణ ద్రావకం త్రాపించాలని తెలిపారు. ఒక వేళ ఈ నట్టల నివారణ ద్రావకం త్రాపించకపోతే వాటి ప్రాణానికే ప్రమాదం అన్నారు. కావునా రైతులు తప్పని సరిగా ప్రతి నెలా ఈ నట్టల నివారణ ద్రావకం త్రాపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## జిల్లా అధికారి బ్రహ్మయ్యను మాతృ సంస్థకు పంపించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:
అంబేద్కర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్‌గా రెగ్యులర్ అధికారులను నియమించకుండా ప్రస్తుతం కడప జిల్లా మైనార్టీ కార్పొరేషన్ జిల్లా అధికారిగా కొనసాగుతున్న బ్రహ్మయ్య ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించడం దారుణమని ఏఐఎస్‌బీ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ బ్రహ్మయ్య రాజంపేట మండలంలోని మన్నూరు హైస్కూలు ప్రధానోపాధ్యాయుడుగా ఉన్న వారికి జిల్లా అధికారి బాధ్యతలు అప్పగించడం దారుణమన్నారు. గత ప్రభుత్వం హయాంలో కూడా బ్రహ్మయ్య ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారుల అండతో వ్యవస్థను మానేజ్ చేసూత మైనార్టీ కార్పొరేషన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు నిర్వహించారని వారు తెలిపారు. గ్రూప్–1 అధికారుల బాధ్యత చూడాల్సిన డిపార్టమెంట్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నియమించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. బ్రహ్మయ్య తమ్ముడు గ్రూప్–1 అధికారి కావడంతో అధికారులను, వ్యవస్థను మ్యానేజ్ చేస్తూ జిల్లా అధికారిగా కొనసాగుతున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఏపీ అంబేద్కర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన బ్రహ్మయ్య మాతృ సంస్థకు బదిలీ చేసి రెగ్యులర్ కోఆర్డినేటర్‌ని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## నిత్యవసర సరుకుల ధరలు నియంత్రించాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి




మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :
పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల భారాన్ని ప్రభుత్వం నియంత్రించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం సంతగేటులోని ఏఐటియుసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపంపిణీ ద్వారా 16రకాల నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలన్నారు. ధరలు రోజు రోజుకు పెరుగుతుండడంతో సామాన్యప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక పక్క నిరుద్యోగసమస్య, మరోపక్క వ్యవసాయ సంక్షోభం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆహార ధాన్యాలు సంవృద్ధిగా ఉన్నప్పటికి బియ్యం ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. ఇక కూరగాయల ధరలు పెరగడంతో కొనలేకపోతున్నారన్నారు. ధరలు అదుపు చేస్తామని గతంలో ఇచ్చిన హామీలను బిజెపి, టిడిపి ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తిరుమల, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి



మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :
మండల కేంద్రమైన నిమ్మనపల్లె బస్టాండు ప్రాంతంలో గురువారం ఘనంగా వాల్మీకి జయంతిని జరుపుకొన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వాల్మీకుల కుటుంబసభ్యులు హాజరై మహర్షి వాల్మీకి జయంతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట బిసి అధికార ప్రతినిధి లక్ష్మన్న, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సుధాకర్‌రావు, మాజీ ఎంపిపిలు రెడ్డప్పరెడ్డి, అంగజాల పారిజాత మల్లికార్జున, రామక్రిష్ణ, నాయకులు గోపాలక్రిష్ణ పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలతో నట్టల నివారణ

చిన్నమండెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :



మండలంలో 44320 గొర్రెలు, 5867 మేకలు ఉండగా, వీటికి నట్టల నివారణలో భాగంగా ప్రభుత్వం 50వేల డోసుల నట్టల నివారణ మందును సరఫరా చేసింది. రైతు సేవా కేంద్రాలలో పని చేయు పశు సంవర్ధక సహాయకులు 16 నుండి 31వ తేదీ వరకు అన్ని సన్న జీవాలకు తాపించడం జరుగుతుందని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ గణేష్ తెలిపారు. కావున సన్న జీవాల పెంపకదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## గవిమల్లేశ్వర ఆలయ సమీపంలో పిడుగు పాటు



చిన్నమండెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :
మండలంలోని బోడిరెడ్డిగారిపల్లె సమీపంలో అక్కలమ్మ కొండలో వెలసిన గవి మల్లేశ్వర ఆలయం సమీపంలో కొండపైన గురువారం సాయంత్రం పిడుగు పడింది. స్థానికుల సమాచారం మేరకు 4 గంటల సమయంలో ఓ మోస్తారు వర్షం పడింది.. ఆ సమయంలో భారీగా ఉరుములు, మెరుపుల్లో పెద్ద పిడుగు పడింది. దాంతో పిడుగు పడిన దగ్గర పెద్ద ఎత్తున మంటలు లేచాయి. దీంతో సమీపంలో పశువుల కాపర్లు భయాందోళన చెందినట్లు తెలిపారు. పెద్ద ప్రమాదం తప్పడంతో వారు ఊపిరి పీల్చుకొన్నారు.

## ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలి

రాయచోటి, అక్టోబరు 17, ప్రభాతవార్త:
ప్రతి వాహనదారుడు రవాణా శాఖ నిబంధనలతో పాటు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ట్రాఫిక్ సీఐ విశవనాథ్‌రెడ్డి తెలిపారు. రాయచోటి ట్రాఫిక్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వాహనదారులకు ట్రాఫిక్ పోలీసు వారి హెచ్చరికలు గురించి వివరించారు. వాహనం నెబరు ప్లేట్‌లు లేకుండా మరియు మోటారు వాహనాల చట్టంకు లోబడి నెంబర్లు స్పష్టంగా కనిపించేలా అమర్చుకోవాలన్నారు. వాహనానికి ముందు, వెనక నంబరు ప్లేట్‌లు లేని వాహనం సీజ్ చేయడం జరుగుతుందని సీఐ విశ్వనాథరెడ్డి తెలిపారు.

## మల్లెపల్లెలో నూతన మద్యంషాపు ప్రారంభం

బ్రహ్మంగారిమఠం , అక్టోబర్ 17 ప్రభాతవార్త:
మండలంలోని మల్లెపల్లె మద్యం దుకాణాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుడు పూజ శివయ్య యాదవ్ గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరలకే మద్యాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, మేకల సుధాకర్ యాదవ్, నాగయ్య యాదవ్, ఆవుల దస్తగిరి, ఇటుకల భాస్కర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి పంటను పరిశీలించిన అధికారి

యర్రగుంట్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



మండలంలోని చిర్రాజు పల్లె, దండుపల్లె, తిప్పలూరు గ్రామాలలోని ఉల్లి పంటలను పరిశీలించి రైతులకు గురువారం నాడు జిల్లా ఉద్యానవనాధికారి సుహాసిని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఉల్లి పంట తొలి దశలోనే ఉండి మురుగు నీటికి బయటకు పంపాలని, ఉల్లి గడ్డలను పీకిన తర్వాత నిలువ ఉంచిన గడ్డలు కుళ్లిపోకుండా ఉండడానికి ఒక గ్రాము డేయోపినెట్ మేధెల్ లేదా ఒక గ్రామ్ కార్బెండిజమ్ లేదా ఒక మిల్లి ప్రొకొన్నజోల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి గడ్డకులను నివారించవచ్చునని తెలిపారు. వీలైనంత త్వరగా గడ్డలను గ్రేడింగ్, ప్యాకింగ్ చేసి నిల్వ ఉంచి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రెడ్డయ్య, సహాయక సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణి

ముద్దనూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోడిగాండ్లపల్లె సమీపంలోని ఏసు కరుణాలయంలో గురువారం మండల వైసీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తండ్రి వాసుదేవ రెడ్డి వర్ధంతి సందర్భంగా అనాధలకు పాలు, బ్రెడ్లు, పండ్లు, వంట సామాగ్రి, నూనె, బియ్యం పలు రకాల ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి ఇటువంటి శుభకార్యాలు అయినా ఇలాంటి ఎవరూ లేని నిరాశ్రయులకు ఒక పూట భోజన వసతి కల్పించిన వారు ఎంతో సంతోషిస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం

ముద్దనూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



ముద్దనూరు మేజర్ పంచాయతీ పరిధిలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం 92.50 లక్షల అంచనా గల సీసీ రోడ్లు, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎంపీడీఓ ముకుంద రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు బడుగు ఉమాదేవి, ఎంపీటీసీ లక్ష్మీ కాంతమ్మ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు ఎండిఓ తెలిపారు. పట్టణం, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గంగయ్య, ఈఓపిఆర్డి వీర భద్రుడు, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఈసీ ఉజ్వల రెడ్డి, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామ సభలు

చాపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
భూముల రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాలలో నేటి నుండి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రమా కుమారి తెలిపారు. 18వ తేదిన వెంగన్నగారి పల్లి, అన్నవరం గ్రామ సచివాలయం, 19 భద్రపల్లె, 23న చాపాడు, 25న తుమ్మలపాడు పొలం అయ్య వారి పల్లి గ్రామ సచివాలయం నందు, 26న అల్లాడుపల్లి, 30న పెద్ద గురువలూరు, నవంబర్ 1న చిన్న గురువలూరు, 2న బూడిదపాడు పొలం పెద్ద గురువలూరు సచివాలయం నందు, 5, 6, 7 తేదీలలో అనంతపురం పొలానికి సంబంధించి అయ్యవారి పల్లి సచివాలయం నందు గ్రామ సభలు నిర్వహిస్తారని, బాధిత రైతులు గ్రామ సభలకు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## వేదాంత దార్శనికుడు వాల్మీకి

బ్రహ్మంగారిమఠం , అక్టోబర్ 17 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం వద్ద వెలసిన రామాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ , ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం శోభాయాత్ర, కోలాటం, మాఢవీధులలో వాల్మీకి చిత్రపటంతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈశ్వరిదేవి మఠం మఠాధిపతి శివకుమార్ స్వామి మాట్లాడుతూ శ్రీరామ చంద్రుని జీవితాన్ని తెలిపే వాల్మీకి రామాయణమే ప్రధాన ప్రమాణముగా సర్వత్రా అంగీకరించబడుతుందన్నారు. సంస్కృత ఆదికవి వాల్మీకి మహర్షి 24వేల శ్లోకాలతో రామాయణం రచించారన్నారు. మానవుడు ఎలా ఉండాలో తెలిపే గ్రంథం రామాయణమని కొనియాడారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు నరసింహ, వెంకటేష్, నాగరాజ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదికవి వాల్మీకి అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి

పులివెందుల రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త :
ఆదికవి వాల్మీకి మహర్షి అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి అని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. పులివెందులలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమీషనరు రాముడు, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమాజం యొక్క గొప్ప ఋషి కవి వాల్మీకి అని ప్రపంచానికి రామాయణ మాధుర్యాన్ని అందించిన ఘనత వాల్మీకికి దక్కుతుందని, ఆయన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వ చర్యలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
ఆదికవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని రింగ్ రోడ్డు కూడలిలో గల వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పూలమాలలు వేసి వాల్మీకి జయంతి వేడుకలను జరుపుకున్నారు. గురువారం వాల్మీకి సంఘం అధ్యక్షులు రిటైర్డ్ ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజులు పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి వాల్మీకులకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం సెక్రటరీ కే.రామ్ గోపాల్, గౌరవాధ్యక్షులు సంజీవరాయుడు, సలహాదారుడు బాల నారాయణ, ఎం.వెంకట సుబ్బయ్య, బోయ వెంకట గురువయ్య, వాల్మీకి సంఘ నాయకులు, ఖాదరబాద్ వాల్మీకి సోదర సోదరీమణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## ముగ్గురు జూదరులు అరెస్ట్

దువ్వూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గోపులాపురం గ్రామంలో గురువారం జూదం ఆడుతన్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3300రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామని, అరెస్టు అయిన ముగ్గరిని త్వరలో కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

### 10మద్యం సీసాలు స్వాధీనం

మండల కేంద్రమైన దువ్వూరులో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్ముతున్న బాల కొండయ్య అనే వ్యక్తి నుండి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రీసర్వే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

దువ్వూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గతంలో 10గ్రామాల్లో ఏపీ రీసర్వే ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు సంబంధించినభూములను రీ సర్వే చేశారని ఆ గ్రామాల్లో ఈ నెల 18వ తేది నుండి వచ్చే నెల 15వ తేది వరకు రెవెన్యూ పసదసస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఇక్బాల్ బాష తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించే విధంగా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఏవైనా రీ సర్వేలో రైతుల విస్తీర్ణంలో తేడాలు కానీ ఇతర సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సులో ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 18, 19, 22వ తేదీల్లో కానగూడూరు గ్రామంలోనూ, 23న రాంచంద్రాపురం గ్రామాలలోనూ, 24న చల్లబసాయి పల్లెలో ఈ సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సులో రీ సర్వే డిప్యూటి తహీసల్దార్ సంబంధిత వీఆర్ఓలు, సర్వేయర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## ప్రజా నాయకుడు బండి విజయభాస్కర్ రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నీతి నిజాయితీ నిబద్ధత గల ప్రజా నాయకుడు బండి విజయభాస్కర్ రెడ్డి అని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కొనిఆడారు. గురువారం పెద్ద శెట్టిశెట్టి పల్లెలో నిర్వహించిన బండి విజయభాస్కర్ రెడ్డి పెద్ద కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా బండి విజయభాస్కర్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సంధఋంగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బండి భాస్కర్ రెడ్డి కుటుంబానికి తోడుగా అండగా ఉంటామని ఎప్పుడు అవకాశం వచ్చినా రాజకీయంగా ఆ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పౌర్ణమి సంధర్భంగా అన్నదానం

ప్రొద్దుటూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవా కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పౌర్ణమి సంధర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రొద్దుటూరు పట్టణంలో నిరాశ్రయులకు, పాదాచారులకు, ప్రయాణికులకు, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర యాదవ్, ప్రసాద్, బంగి శివ, యేసునాధ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు, బిసి నాయకులు రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు మహర్ధశ

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



పల్లె పండుగతో గ్రామాలకు నూతన శోభ వస్తోందని మండల టిడిపి నాయకులు వీర నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చౌడూరు గ్రామంలో ఆయన అధికారులతో కలిసి దాదాపు 15లక్షల విలువైన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 14 నుండి 20వ తేది వరకు ఏడు రోజుల పాటు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చంద్ర, టిడిపి నాయకులు నవజీవన్ రెడ్డి, వెంకట శివారెడ్డి, నారాయణ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి, రవిరెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్యాం సుందర్ రాజు, డిఈ లక్ష్మి నారాయణ రెడ్డి, ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనె పల్లె ప్రగతి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగతో గ్రామాలకు మహర్ధష చేకూరుతోందని టిడిపి పెద్దశెట్టి పల్లె నాయకులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్ద శెట్టిపల్లె గ్రామంలో ఆయన అధికారులతో కలిసి 10లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శ్యాంసుందర్ రాజు, డిఈ లక్ష్మి నారాయణరెడ్డి, ఏఈ గణేష్, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా వాల్మీకి జయంతి

రాజంపేట అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
వాల్మీకి జయంతి వేడుకలు రాజంపేట పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక పాత బస్టాండ్‌లో ఉన్న వాల్మీకి విగ్రహానికి విశ్రాంతి డిప్యూటి కలెక్టర్ ఎన్.ఈశ్వరయ్య, మున్సిపల్ ఛైర్మెన్ పోలా శ్రీనివాసుల రెడ్డి, వైస్ ఛైర్మెన్ మర్రి రవితో పాటు వాల్మీకి సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే బీజేపి అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పట్టుపోగుల ఆదినారయణ తదితరులు వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా డిప్యూటి కలెక్టర్ ఈశధ్వరయ్య, బిజెపి నేత రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఆదికవి మహర్శి వాల్మీక ిమహోన్నత ఇతిహాసమైన రామాయణం ద్వారా శ్రీరాముని పావన చరితాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కృష్ణారావు, శ్రీనివాస్, గోవిందు బాలకృష్ణ, బీజేపి నేతలు తోట నగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీని ప్రారంభించిన సబ్ కలెక్టర్ నైదియా దేవి

రాజంపేట అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని నందటూరు మండలం టంగుటూరు ఇసుక క్వారీని సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి గురువారం రాత్రి ప్రారంభించారు. అనంతరం ఇసుక క్వారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి, తహసీల్దార్ అమర్‌నాధ్, ఎంపీడీఓ సుజాతమ్మ, మాజీ ఎంపీపీ లక్ష్మి నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, మదనమోహన పురం సర్పంచ్ చుక్క యానాది, బీసీ నేత రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

కలికిరి, అక్టోబరు 17, ప్రభాతవార్త:



మండలంలోని మహల్ పంచాయతీలో విద్యుదాఘాతంతో నష్ట పోయిన బాధితుడు షకూర్‌సాబ్ కుటుంబానికి గురువారం కలికిరి మండలం తహసీల్దార్ మహేశ్వరీ భాయ్ ప్రభుత్వం తరుపున మంజూరు చేసిన బియ్యాన్ని బాధితుడికి పంపిణీ చేశారు. షకూర్ సాబ్ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ జరిగి నష్టం జరిగింది. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేసి ప్రభుత్వం తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో దొరసామి, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి, అక్టోబరు 17, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలకు, మేకలకు ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. గురువారం మర్రికుంటపల్లె పంచాయతీలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలికిరి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు కె.వెంకట ముని నాయుడు హాజరై మాట్లాడుతూ నట్టల నివారణ మందుల కార్యక్రమం ఈనెల 31 వరకు జరుగుతుందని పశువుల కాపరులు ఈ మందులను మేకలు, గొర్రెలకు తాపించాలన్నారు. ప్రభుత్వం మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పశువర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడులు మూగ జీవాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మందులు సరఫరాకు అధిక నిధులు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గొర్రెలు, మేకల వ్యాధులకు సంబంధించి ఏ సమస్య వచ్చినా పశుసంవర్ధకశాఖ వారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఇలియాజ్, అనీల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 22న మండల సర్వసభ్య సమావేశం

కలికిరి, అక్టోబరు 17, ప్రభాతవార్త:

కలికిరి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో భానుమతిరావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, లబ్ధిదారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డ్రైవర్ ఆత్మహత్య

మదనపల్లెక్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

భార్య అలిగి పుట్టినింటికి వెళ్ళడంతో మనస్థాపం చెందిన ఓ డ్రైవర్ ఆత్మహత్య చేసుకొన్నట్లు మదనపల్లె వన్‌టౌన్ సిఐ చాంద్‌బాషా తెలిపారు. స్థానిక నీరుగట్టువారనిపల్లెలోని రామిరెడ్డిలేవుట్‌లో కాపురం ఉంటున్న షేక్ రెహమాన్ కుమారుడు రిజ్వాన్(35), టాటా ఏస్ వాహన డ్రైవర్‌గా పనిచేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రిజ్వాన్ భార్య అలిగి వారం రోజుల క్రితం పుట్టింటికి వెళ్ళింది. తిరిగి భర్తతో కాపురానికి రాలేదు. పలు మార్లు కాపురానికి రావాలని కోరిన ఆమె కాపురానికి రాకుండా నిరాకరించడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. జీవితంపై విరక్తి చెందిన రిజ్వాన్ తాను ఉంటున్న ఇంటి మెల్లింగ్ కమ్మికి భార్య చీరతో ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడని సిఐ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు సిఐ తెలిపారు.

## విషం తాగి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

విషం తాగి డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం కురబలకోట మండలంలో జరిగింది. ఘనపు బాధితురాలు కుటుంబసభ్యుల కథనం మేరకు మండలంలోని కనసానివారిపల్లె గ్రామం సిద్దారెడ్డిగారిపల్లెకు చెందిన శివశంకర్, భాగ్యమ్మల కుమార్తె శిరీష(21) డిగ్రీ చదువుతోంది. బెంగుళూరులో ఉద్యోగం చేయాలని నిర్ణయించుకొని గురువారం ప్రయాణం కట్టింది. కుటుంబీకులు అనుమతించకపోవడంతో మనస్తాపం చెందిన విద్యార్థిని ఇంటిలోని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలిని వెంటనే 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించినప్పటికీ విద్యార్థిని ఆరోగ్యం కుదుటపడలేదు. కుటుంబీకులు ప్రైవేటు వాహనంలో వేలూరు సిఎంసికి తరలించారు. ఘటన సమాచారం అందుకొన్న ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దసరా దేవి శరన్నవరాత్రులు ముగింపు

పీలేరు,అక్టోబరు 17 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వాల్మీకిపురం గండబోయినపల్లె కోటలో వెలసిన శ్రీసత్తెమ్మ తల్లి దసరాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా గురువారం ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు సమావేశమై అక్టోబరు 3 నుంచి 12 వరకు జరిగిన ఉత్సవాలలో అమ్మవారు ఒక్కోరోజు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిచ్చి కల్పించి రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గండబోయినపల్లె గ్రామ పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈఖాతా సమయంలో ఆలయానికి వచ్చిన అతిథులకు భక్తులకు కళాకారులకు విరాళ దాతలకు ఉభయ దారులకు ప్రత్యేకంగా మీడియా వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రతి రోజు అమ్మవారికి అభిషేకం రూ.516, ప్రతి శుక్రవారం కుంకుమార్చనకు రూ.116లు నిర్ణయించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## సీజినల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్తః

సీజినల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్రీవిద్య అన్నారు. 104 సేవలలో భాగంగా డాక్టర్ శ్రీవిద్య పర్యవేక్షణలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీకాలానుగునంగా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వాతారవణంలో వచ్చిన మార్పుల వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షపు నీరు ఇళ్ల పరిసరాలలో నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఇలాంటి నిల్వ నీటిలో దోమలు వద్ధి చెంది జ్వరాలు ప్రాబల్యంపెరిగే అవకాశం ఉందన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తినరాదన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులలో క్లోరినేషన్ పంచాయతీ వారి సహాయంతో చేయించిన నీటిని తాగాలని తెలిపారు. నీళ్ల విరేచనాలకు అన్నిగ్రామాలలో ఆశ కార్యకర్తలు,అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మౌనిక, రాణి, వలి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముందస్తు చర్యలతో ఆరోగ్య సాధ్యం

పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్తః



పట్టణంలోని యల్లమంద క్రాసులో తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి ఆదేశాల మేరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కురిసిన వర్షాలు కారణంగా ముందస్తు వ్యాధుల నివారణ చర్యలో భాగంగా గురువారం వైద్యశిబిరంలో 23 మందికి చిరు వ్యాధులకు చికిత్స చేయగా అందులో ఒకరికి డయేరియా, ఇద్దరికి వ్యాధుల నిర్ధారణ నిమిత్తం రక్తపూతలు సేకరించి అందరికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య విద్యలో భాగంగా వ్యాధులు లేని కుటుంబం ఎలా సాధ్యమో సురక్షిత మంచి నీరు తాజా ఆహారం తరచూ చేతులు శుభ్రత, పరిసరా పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత యొక్క ప్రాముఖ్యతను గూర్చి హెచ్ఈ కొండయ్య ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం భార్గవి, ప్రమీళ, చంద్రకళ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

మైదుకూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త:

మైదుకూరు మున్సిపాలిటీ పట్టణంలో గత కొన్ని రోజులుగా గృహాలకు విద్యుత్ అంతరాయంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయాన్ని మున్సిపాలిటీ కౌన్సిల్ మీటింగ్ లో వార్డు కౌన్సిలర్లు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లారు.అయినా పగలు సమయంలో విద్యుత్ అంతరాయంలో ఎక్కువగా సమస్యలు రావడం పోవడం జరుగుతుంది దీనివల్ల గృహములోని ఎలక్ట్రానిక్ వస్తువులు టీవీలు ఇతరత కాలిపోవడం కూడా జరుగుతున్నాయి.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు.

## ప్రతి పల్లెకు కొత్త శోభ

ఓబులవారిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:

పల్లెల్లో కొత్త శోభను ప్రారంభించి పల్లెల్లో ప్రగతిని పెంపొందిస్తామని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డిలు సూచించారు. గురువారం మండల పరిధిలోని గద్దలరేవుపల్లి అమ్మపల్లి, ఉల్లగడ్డపోడు, ఓబులవారిపల్లె, చిట్వేలి తదితర పంచాయతీ మండలాల్లో రూ.1.60కోట్లు నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు వారు ప్రారంభించారు. ఎక్కడా మట్టి రోడ్డు లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరెడ్డి, గోపాల్‌రెడ్డి, సర్పంచ్ జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, కూటమి నాయకులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

చిట్వేలి, అక్టోబరు 17, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని శాసనసభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. గురువారం నాగవరం పంచాయతీలో పల్లె పండగ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని రూ.42.25లక్షల విలువైన 1084 మీటర్ల సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు గ్రామాల మౌలిక వసతుల కల్పనకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీల అభివృద్ధిలో ఉపాధి హామీ నిధులు కీలకమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సిమెంటు రోడ్ల నిర్మాణం చేపడతామని యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో చంద్రకళ, ఏఈపీఆర్ జగదీష్, స్థానిక కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కాలేజీ సమీపంలో బ్రాందీషాపా

రైల్వేకోడూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్ లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆపోజిట్ నందు గురువారం నూతన బ్రాందీ షాపును ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సిపిఐ నాయకులు పండుగోళ మణి, ఎస్ వి జూనియర్ కళాశాల యజమాని శ్రీనివాసులు స్థానిక ఎక్సైజ్ సి ఐ కు వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడి బడి ఏరియాలలో బ్రాందీ షాపులు పెట్టకూడదని, దీని పై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నిత్యం విద్యార్థుల తిరిగే సందర్భంలో ఇక్కడ బ్రాందీ షాపును ఉంచడం అత్యంత ఘోరమైన విషయమని వారు అన్నారు. పూర్తిగా మద్యపాన ప్రియయులతో ఈ ప్రాంతం కిటకిటలాడుతుందని దీని సమగ్రంగా విచారణ చేసి ఈ ప్రాంతం నుండి బ్రాందీ షాపును తొలగించుకుంటే రానున్న రోజుల్లో ఉద్యామాలను లేవదీస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతి చిన్నయ్య, జయరామయ్య, రమణయ్య, వెంకటరమణ, వెంకటేశు, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, భాగ్యలక్ష్మితో పాటు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు


లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం వడ్డెపల్లెకు చెందిన రామయ్య అనే వ్యక్తి గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో రామయ్యకు తన కుమారుడు మల్లిఖార్జునకు తీవ్ర గాయాలైయ్యాయి. వడ్డెపల్లెకు చెందిన తండ్రి కొడుకులు బైక్‌పై లక్కిరెడ్డిపల్లెకు వస్తుండగా అనంతపురం హరిజనవాడ వద్ద కుక్క ఎదురుగా రావడంతో బైక్ నుంచి కిందపడి తీవ్ర గాయాలైనట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్‌కు తరలించారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి శత జయంతి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి అని మండిపల్లి రాహుల్‌రెడ్డి పేర్కొన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాముల సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియజేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందని, భారత లౌక్యం నేర్పిస్తుందన్నారు. వాల్మీకి మహర్షికి 24వేల శ్లోకాలతో ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందిచారన్నారు. ఈ సందర్భంగా మండిపల్లి రాహుల్‌రెడ్డి వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కృష్ణ, శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కడియాల వెంకటసూర్యప్రసాద్, కావలి ఆంజినేయులు, గంట వెంకట కృష్ణయ్య, రెడ్డెన్న, ఎపియుఎస్ వెంకటేశ్వర్లు, బిజెపి కృష్ణయ్య, నాయకులు టిడిపి ప్రచార కార్యదర్శి విశ్వనాథ్, అనంతపురం ఈడిగపల్లి నాయకులు ధనుంజయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



సిద్దవటం, అక్టోబరు 17, ప్రభాతవార్త:

మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దారు కార్యాలయంలో గురువారం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దారు మురాద్‌షావలీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరు గల మహోన్నతమైన వ్యక్తి అని రామాయణాన్ని రచించిన వాల్మీకి జయంతి వేడుకలు గ్రామ గ్రామన జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరూ కూడా ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆర్ఐ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వో కేశవులు, వీఆర్ఏ వెంకటేశ్వర్లు, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## కడప కార్పొరేషన్ కమిషనర్‌గా మనోజ్‌రెడ్డి

కడప కార్పొరేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



కడప కార్పొరేషన్ కమిషనర్‌గా ఎన్.మనోజ్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేద పండితులు ఆశీర్వాదం చేశారు. కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కడప మేయర్ కె.సురేష్‌బాబును కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో కమిషనర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఉద్యోగుల సహకారంతో కడప అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం అధికారులతో సమీక్ష నిర్వహించి వర్షాకాలంలో నీరు నిల్వకుండా తగిన చర్యలు చేపడతామన్నారు. అడిషనల్ కమిషనర్ రాకేష్‌చంద్రంతో కలిసి కమిషనర్ నగరంలో మధ్యాహ్నం పర్యటించారు. కోటిరెడ్డి సర్కిల్, కోర్టు వద్ద నుంచి ఆర్టీసీ సర్కిల్, వై.జంక్షన్ నుంచి అప్సరా సర్కిల్, చిన్నచౌకు, కొండాయపల్లె ప్రాంతాలను పరిశీలించారు.

## కడప నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కడప కార్పొరేషన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:



కడప నగరానికి శాశ్వత నీటి పరిష్కారానికి, పారిశుద్ధ్యమైన నీరు అందించడానికి బి.మఠంలోని బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు నుంచి కడప బండి కనుమ వరకు 55 కి.మీ మేర పైపులైను నిర్మిస్తున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈఈ జే.రమణమూర్తి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, కడప కార్పొరేషన్ నిధులు రూ.540 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. గ్రావిటీ ద్వారా కడపకు నీరు అందుతాయని చెప్పారు. బండి కనుమ వద్ద 13 ఎకరాల భూమి అవసరమవుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 95 ఎంఎల్‌డీ లీటర్ల ఎనీరు సరఫరా అవుతుందని పేర్కొన్నారు. కడప నగర నీటటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని, వేసవిలో నీటి కొరత రాకుండా ఉంటుందని చెప్పారు. పబ్లిక్ హెల్త్ డీఈఈ కరీముల్లా పాల్గొన్నారు.

## ల్మీకులకు బిజెపిలో పెద్దపీఠ

### జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్



నివాళులర్పిస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

వాల్మీకి సామాజిక వర్గానికి భారతీయ జనతాపార్టీ పెద్దపీట వేసిందని జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ తెలిపారు. గురువారం బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో హర్యానా రాష్ట్రంలో బిజెపి వెంట వాల్మీకులు నడిచారన్నారు. జమ్మూకాశ్మీర్‌లో ముగ్గురు మహిళలు ఎమ్మెల్యేలుగా ఎన్నికైతే అందులో ఒకరు వాల్మీకులే అన్నారు. రాష్ట్రంలో 8మంది బిజెపి ఎమ్మెల్యేగా గెలుపొందితే వారిలో కూడా ఒకరు వాల్మీక సామాజిక వర్గానికి చెందినవారే అన్నారు. రాబోయే రోజుల్లో కూడా బిజెపి ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తొందన్నారు. త్వరలో జరిగే మహరాష్ట్ర, జార్కండ్ రాష్ట్రాల్లో కూడా బిజెపి విజయకేతం ఎగురవేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, విజయభారతి కరస్పాండెంట్ సేతు, ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, కోసూరి భవాని, పూలనాగరాజు, మదుబాబు, వెంకటేశ్వర్‌రావు, సంతోష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదు

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవ్

మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపై లేదంటూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యాదీవన పడకపోతే విద్యార్థులు కళాశాలల ఫీజులు ఎలా కట్టాలని, కళాశాల యాజమాన్యాలు ఫీజులు కడితేనే పరీక్షలకు అనుమతి ఇస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. 2023-24, 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంటు విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వానికి డిగ్రీ చదువుతున్న విద్యార్థుల ఘోస తగులుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విద్యాశాఖామంత్రి పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యా, వసతి, అమ్మఒడి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీజిలు చదువుతున్న విద్యార్థులకు శాపంగా మారిన జీఓనెంబర్ 77ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు చేయలేదన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంటు ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాకర్, వినయకుమార్, వెన్నల, శ్రావణి, తేజశ్వని, మంజుల, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శిక్షణా తరగతులు

గాలివీడు, అక్టోబర్ 17(ప్రభాతవార్త):

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఉపసర్పంచి, ఒక మహిళ, ఒక పురుష వార్డు మెంబర్లకు నేటి నుంచి రెండు రోజుల వరకు శిక్షణా తరగతులు జరుగునని ఎంపీడీఓ జవహర్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ ఆఫీసు నందు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు వార్డు మెంబర్లకు, ఉపసర్పంచులకు శిక్షణా కార్యక్రమంలో మొదటి రోజు పారిశుధ్యం, గ్రామ పంచాయతీలలో వార్డు మెంబర్లు, ఉపసర్పంచుల పాత్ర పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 83 నుండి 100, జీఓ ఎంఎస్ నెంబర్ 138 గురించి వివరిస్తారని, 2వ రోజు పంచాయతీల ఆర్థిక వ్యవహారాలు, పంచాయతీల పరిధిలో లేఅవుట్స్, నియమ నిబంధనలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వీటిలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల పాత్ర గురించి వివరించడం జరుగుతుందన్నారు.

## జంగిల్ క్లియరెన్స్ ద్వారా వరద ముప్పు తగ్గింపు



గాలివీడు, అక్టోబర్ 17(ప్రభాతవార్త):

వివిధ వంకలు, కాలవల్లో ఉన్న చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించడం ద్వారా వరద ముప్పు తగ్గించవచ్చని మండల ఇంజనీరింగ్ అధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశానుసారం జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. అ రవీడు పంచాయతీ కుషావతి ప్రాజెక్టు దిగువన ఎల్లంపల్లి, పరిసర ప్రాంతాలలో కాలువలు, వంకలు, చెట్లు పిచ్చిమొక్కలతో నిండి ఉండటంతో గురువారం జేసీ బీలను తీసుకువచ్చి వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు. కాలువలు, వంకలలో పిచ్చిమొక్కలను కంపచెట్లను ఇతర వ్యర్థాలను తొలగించడం ద్వారా వర్షపు నీరు యధావిధిగా వాటి గుండా వెళ్తుందని పేర్కొన్నారు. తద్వారా వరద ముప్పును కొంత మేరకు తొలగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవీ డు పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వం లక్ష్యం

గాలివీడు, అక్టోబర్ 17(ప్రభాతవార్త):

గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని నూలివీడు, పందికుంట, కొర్లకుంట పంచాయతీలలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలలో మొదట విడత కింద సిమెంట్ రోడ్ల నిర్మానాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రూ.2 కోట్లతో గాలివీడు మండలంలో 14 పంచాయతీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రతి గ్రామాల్లో నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చడానికి బోర్లను వేయించడం జరుగుతున్నదన్నారు. రాబోయే కాలంలో ప్రతి పంచాయతీలో మౌలిక సదుపాయాలైన తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, వీధి లైట్లు, డ్రైనేజీ మొదలైన వాటికి ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ వెంకటరెడ్డి, ఎంపీడీఓ జోహార్‌బాబు, పీఆర్ జే

## పల్లె పండుగ కార్యక్రమం



చక్రాయపేట,అక్టోబర్ 17 ,ప్రభాతవార్త:

పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా చక్రాయపేట మండలం ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నేర్సుపల్లికు అధికారులు సీసీ రోడ్డు ను మంజూరు చేశారు. ఈ కార్యక్రమం లో నేర్సుపల్లి మాజీ సర్పంచ్ సానే సుబ్బారామయ్య, ఎంపిడీవో రాజశేఖర్ రెడ్డి,ఏపిఓ రవి,సానే రాహుల్ గ్రామ ప్రజలు పాల్గొని జై టీడీపీ అంటూ హర్షం వ్యక్తం చేశారు.

## పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలం



రైల్వేకోడూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో పల్లె పండుగ ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు ద్వారా సస్యశ్యామలంగా గ్రామీణ ప్రాంతాలు మారుతున్నాయని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట, తుంగావాళ్ళపల్లె, కమ్మపల్లి ప్రాంతాలలో ఒక కోటి 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో పల్లె పండుగ ద్వారా ప్రతి పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. భారీ వర్షంలో ఉన్నా పూర్తిస్థాయిలో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి పంచాయతీని ఆదర్శవంతంగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు.ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి జీవనాన్ని కొనసాగించాలని అన్నారు. పునరావాస బాధ్యతలకు సంబంధిత పాఠశాలల్లో ఏర్పాట్లను చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగార్జున.ఏపీవో ఉమామహేశ్వరరావు, గిరిబాబు నాయుడు,నల్లగుండ్ల జయప్రకాష్, వేణుగోపాల్‌రెడ్డి, అరవ వెంకటయ్య, ఎస్సై నవీన్, నాగేశ్వరావుతో పాటు పలువురు స్థానిక సర్పంచులు ఉడుం శివారెడ్డి ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రామాయణం స్ఫూర్తితో...

కడప క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:



రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అన్నారు. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ మురళీధర్, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో జ్యోతి, సిబ్బంది, ఆర్ఐలు ఆనంద్, టాటాస్, శ్రీశైలరెడ్డి, పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ వారోత్సవాలు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చౌటపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలను రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజుల పాటు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్లతో 30వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీప్రసన్న కొబ్బరి కాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటిని సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర గురుస్వామి, ప్రతాప్‌రెడ్డి, ఆదిమూలం వేమయ్య, కావలి ఆంజినేయులు, వెంకటకృష్ణ, చెల్లు శ్రీనివాస్ యాదవ్, శివశంకర్, ఆదిమూలం రెడ్డి శేఖర్, దండే రామచంద్ర, కుర్ర సునీల్, గిరి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల సర్వోతోముఖ వృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు అన్నారు. గురువారం అతిరాలలో 1.52లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ఒకేరోజు 3000కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఓ చరిత్ర అని అభివర్ణించారు. గ్రామాల అభివృద్ధి కూటమి నినాదం అన్నారు. చంద్రన్న, లోకేష్, పవన్ సారధ్యంలో ప్రతి గ్రామానికి మౌళిక వసతులు కల్పిస్తాం అని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మౌళిక వసతులు కల్పిస్తూ ప్రతి వ్యక్తికి భరోసా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగస్వామ్యులవుతున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని తేదేపా పేర్కొన్నారు. అత్తిరాల త్రేతేశ్వర స్వామి సన్నిధి నందు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని, స్వామి కృపతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా శక్తి వంచన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ.ఈ రామచంద్ర నాయక్, డిఈఈ ముజీబ్ బాషా, శ్రీనివాసరావు, ఎఇ రమణ, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సచివాలయ సిబ్బంది నాగలక్ష్మి, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, రాష్ట్ర కల్లుగీతా ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, తెలుగుమహిళా ఉపాధ్యక్షురాలు డి.వాణి, వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, దగ్గుపాటి రవి, సర్పంచ్ కోటయ్య నాయుడు, హత్యరాల మాజీ చైర్మెన్లు శంకర్ రాజు, కోవూరు వెంకటేశ్వర్ల నాయుడు, పూల బాలాజి, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, జీవి సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురికి నోటీసులు

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పట్టణంలో ఖాళీగా ఉన్న స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తూ పలువురు స్థల యజమానులకు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి నోటీసులు జారీ చేశారు. ఖాళీస్థలాలలో పిచ్చిమొక్కలు ఉండడం వలన ప్రజా రోగ్యానికి ముప్పు పొంచిఉందని, కావున ఆయా స్థల యజమానులు పట్టణ సుందరీకరణకు సహకరించాలన్నారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ : పట్టణంలోని ఎన్ఎంఎస్ కళ్యాణ మండపం వద్ద గల డ్రైనేజీ కాలువ ఆక్రమణకు గురై మురుగునీటి పారుదలకు ఇబ్బంది కలగడంపై తగు చర్యలు చేపట్టాలని కమిషనర్ ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఆక్రమణకు గురైన పలు స్థలాల తాపలను పగుగొట్టించి డ్రైనేజీ కాలువ వెడల్పుచేసి మురుగునీటి పారుదలకు ఆటంకం లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదికవి వాల్మీకి మహర్షి సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం

**వైవీయూ, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఆదికవి వాల్మీకి మహర్షి సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శికమని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. వైవీయూ పరిపాలన భవనంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి వీసీ కె. కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని భారతీయులు ప్రమాణికంగా తీసుకుంటారన్నారు. ప్రపంచంలో నదులు, పర్వతాలు ఉన్నంత కాలం రామాయణం చదువుతారని తెలిపారు. ప్రిన్సిపల్ ఆచార్య రఘునాథరెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని వివరిస్తూ ముఖ్యమైన విషయాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీస్ డీన్ ఆచార్య కంకనాల గంగయ్య, ఆచార్య చంద్రఓబుల్‌రెడ్డి, ఆచార్య వి. రామకృష్ణా, డాక్టర్ తుమ్మలూరు సురేష్‌బాబు, నాగరాజు, ఖాజ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**పులివెందుల, అక్టోబరు 17, ప్రభాతవార్త :** పులివెందుల పట్టణంలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని గురువారం వాల్మీకి సంఘ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహాన్ని అంబకపల్లె నారాయణస్వామి సొంత డబ్బులతో తెప్పించారు. ఈ వాల్మీకి విగ్రహాన్ని రిలయన్స్ పెట్రోలు బంకు సమీపంలోని కదిరిరోడ్డులో ప్రతిష్ఠ మహోత్సవాన్ని వాల్మీకి సోదరులు నిర్వహించారు. అలాగే వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి, మున్సిపల్ వైకాపా ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు హాజరై వాల్మీకి వ ఇరగహానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణాన్ని రచించిన వాల్మీకిని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకుని రుణపడి ఉండాలన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందని, భారతం లౌక్యం నేర్పిస్తుందన్నారు. వాల్మీకి మహర్షి 24వేల శ్లోకాలతో, ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన రామాయణ వ్యాఖ్యాన్ని అందించిందన్నారు. గత ప్రభుత్వం వాల్మీకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఛైర్మన్, డైరెక్టరులను నియమించి వారి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. తెల్లవారుజాము నుండి వాల్మీకి సంఘీయులు అక్కడికి చేరుకుని విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాయ, కర్పూరాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు అంబకపల్లె నారాయణస్వామి, అంబకపల్లె బాలుడు, మేకల విశ్వనాథ్, దాసరి చంద్రమౌళి, రామాంజనేయులు, దాసరి శేఖర్, నాగరాజు, ఆదినారాయణ, రమేష్, ఎస్.నాగరాజు, మల్లికార్జున, వెంగముని, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మినుము, పెసర పంట సాగులో మెళకువలు పాటించండి

**వీరపునాయునిపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త :** మినుము, పెసర పంట సాగులో మెళకువలు పాటించాలని మండల వ్యవసాయాధికారి శ్యామ్‌బాబు సూచించారు. వీరపునాయునిపల్లె మండలంలోని గోనుమాకులపల్లెలో గురువారం ఆయన పర్యటించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలంలో నీరు నిలిచి, గాలిలో తేమ శాతం పెరగడం వలన చీడపీడల ఉధృతి పెరుగుతుందన్నారు. భూమిలోని పోషకాలు సరిగా మొక్కలకు అందక ఎదుగుదల ఆగిపోతుందన్నారు. విత్తనాలు మొలకెత్తకుండా కుళ్లిపోయే అవకాశం ఉందన్నారు. సకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంటనష్టాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. పంట కోలుకోవడానికి పిచికారి చేయాల్సిన మందుల గురించి ఆయన వివరించారు.



## తుఫాన్ బాధిత వరి రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి

**చెన్నూరు,అక్టోబర్ 17,ప్రభాతవవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలతో ముఖ్యంగా దెబ్బతిన్న వరి రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే. అంకయ్య కుమార్‌లు సూచించారు. చెన్నూరు మండలంలో దెబ్బతిన్న పండలనఉ గురువారం వారు పరిశీంచారు. ఈ సందర్భంగా వవారు మాట్లాడుతూ చిన్న కమతం కలిగిన రైతులు పడిపోయిన వరి కుదుర్ల ను నిలబెట్టి కట్టుకోవచ్చన్నారు. అలాగే పొలాలలో అధికంగా ఉన్న నీటి నిల్వలను కాలువల ద్వారా తీసివేయాలని తెలిపారు. అదేవిధంగా ఒక లీటరు నీటికి 50 గ్రాములు ఉప్పు కలపి పిచికారి చేయడం వల్ల విత్తనం రంగు మారదని అన్నారు. ఇంకా రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శశికళ, మండల వ్యవసాయ అధికారి కే.శ్రీదేవి, గ్రామ వ్యవసాయ సహాయకుడు డి. చరణ్ కుమార్ రెడ్డి, సృజన రైతులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో గ్రామలకు మహర్ధశ...

**వీరబల్లి, అక్టోబర్ 17,ప్రభాతవవార్త :** మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ పరిధిలోని యల్లంపల్లె నుండి బోడిమల్‌రెడ్డిగారిపల్లె వరకు రహదారికిరువైపులా కంపచెట్లు, ముళ్ల పొదలు పెరిగి దారి పూర్తిగా మూసుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి తన స్వంత నిధులతో జెసిబిని పిలిపించి దారికిరువైపులా ఉన్న ముల్ల పొదలను, కంపచెట్లను గురువారం తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గ్రామ పంచాయితీకి నిదులు మొదలయ్యాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామాలలో సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారు. తన దృష్టికి బోడిమల్‌రెడ్డిగారిపల్లె గ్రామ ప్రజలు ఈ విషయాన్ని తేవడంతో తాను ముందుండి కంపచెట్లను తొలగించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ దారి వెంట వాహనదారులు వెళ్లేటప్పుడు చాలా సమస్యలు ఎదుర్కునేవారని నేటితో ఆ సమస్య తీరిందని తెలిపారు. మరియు ఎక్కువ రోడ్డు ఎక్కువ మలుకులు ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనం కనబడక చాలా ప్రమాదాలు జరిగేవని నేటితే ఆ బాధ కూడా ప్రజలకు తీరిందిని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమమంలో టిడిపి నాయకులు నందలూరు రవీంద్ర రెడ్డి, కనితి వెంకట్రమణ, పుల్లగూర శ్రీనివాసులు, పుల్లగూర కేశవులు, కరచక్క వెంకటరమణ, సి నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు కంటిచూపు ప్రధానమైంది

### ఆధిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి

**మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** కంటిచూపు విద్యార్థులకు ప్రధానమైందంటూ ఆదిత్య ఇంజనీరింగ్‌కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, దృష్టి అగర్వాల్ ఐ ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు కంటి చికిత్సలు చేసి ఆపరేషన్‌కు సంబంధించి సలహాలు ఇచ్చారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ కంటి ఆరోగ్య సమస్యలను త్వరగా తెలుసుకొని లోపాలను సరిచేసుకోవాలని సూచించారు. సుమారు 150మంది విద్యార్థులు కంటి పరీక్షా శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు ఈశ్వర్‌రెడ్డి, దర్శన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




శిభిరంలో పాల్గొన్న దృశ్యం

## వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చడానికి కృషి

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలన్న వాల్మీకుల డిమాండ్‌ను సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి వాల్మీకుల కోర్కెల సాధనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే షాజహన్‌బాషా పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం బిసిల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తోందని ఇందులో భాగంగానే గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన బిసి కార్పోరేషన్‌ను తిరిగి ఏర్పాటు చేసి నిధులు మంజూరుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌గౌడు, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయమోహన్, పులకుంట్ల హరిబాబు, టేకులపల్లి శ్రీనివాసులు, రెడ్డప్పరెడ్డి, రాజేష్, క్రిష్ణమరాజు, టిస్టాల్ కిట్ట, రమేష్, మంజునాథ్, బోయవీధి రమణ, వేణు, రమణ, రామ్మూర్తి, వెంకటేష్,మోహన్, చంద్రన్న, వాల్మీకి కుటుంబసభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## ఘనంగా శ్రీకృష్ణ దేవరాయ వర్ధంతి

**బ్రహ్మంగారిమఠం , అక్టోబర్ 17 ప్రభాతవార్త:** స్థానిక శ్రీకృష్ణ దేవరాయ బలిజ అన్నదాన సత్రంలో గురువారం విజయ నగరచక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయుల వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బలిజ సంఘం నాయకులు కృష్ణ దేవరాయుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అ నంతరం బలిజ సంఘం కార్యదర్శి, రచయిత బొల్లు రామ్మోహన్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని సుసంపన్నం చేసేందుకు దేవశ్యాప్తంగా పెద్ద పెద్ద చెరువులు, కాలువలు ఆ కాలంలోనే నిర్మింపచేసి గొప్ప రైతు బాంధవునిగా పేరు పొందారని, ఆయన స్వయంగా ఆముక్తమాల్యద అనే గ్రంధాన్ని రంచించి గొప్ప కవిగా పేరొంది దేశభాషలందు తెలుగులెస్స అని కొనియాడారు. తెలుగుభాషకు గొప్ప గుర్తింపు తెచ్చిన అలాంటి మహనీయుడైన రాయలవారు అష్టదిగ్గజకవులను పోషించిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు ఆకుల కొండయ్య, దర్మిశెట్టి రమణయ్య, సుబ్బరాయుడు (మల్లెపువ్వు), అంబిశెట్టి వెంకటసుబ్బయ్య (సూర్య) అరవ రఘురామయ్య, మురళి, ఆకుల శివ, వీరయ్య, రమణ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మల్లూరు గ్రామంలో పల్లె పండుగ

**చిన్నమండెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మండలంలోని మల్లూరు పంచాయతీలోని ఎగువగడ్డ హరిజనవాడ నందు టిడిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవపట్ల నజీర్ బాషా, ఉప సర్పంచ్ ఆదెమ్మ, ఇఓపిఆర్‌డి శేఖర్ నాయక్, పంచాయతీ సెక్రెటరీ గౌస్ పీర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజ్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ రామ్మోహన్, ఎహెచ్‌కె సుమలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చూపరులను ఆకర్శిస్తున్న జలపాతం..

**రామాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న వర్షాలకు రామాపురం మండలంలోని గువ్వల చెరువు ఘాట్ రోడ్డులోని మొదటి మలుపు సమీపంలో కొండపై నుంచి జలపాతం రావడంతో ఆకర్శణీయంగా మారింది. ఈ జలపాతాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా ప్రయాణికులు ఉత్సాహంగా తమ వాహనాలను ఆపి చూడడం విశేషంగా మారింది. ఈ జలపాతం 4 రోజుల పాటు కింద ఉన్న గువ్వల చెరువు తూర్పు భాగంలో ఉన్న గువ్వల చెరువు నీళ్లలో చేరుతున్నాయి. ఈ చెరువులోకి నీరు రావడంతో చెరువు ఆయకట్టదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

### అన్నదానాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తొలుత ఎమ్మెల్యే రామసముద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నందు వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. నీరుగట్టువారిపల్లె మార్కెట్‌యార్డు వద్ద వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్ర వాల్మీకిసంఘం అధ్యక్షులు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని తెలియజేశారు. వాల్మీకుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వాల్మీకి జయంతిని వేడుకగా జరుపుకునేందుకు అదేశించిందన్నారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, బిజెపి నాయకులు నారదరెడ్డి, బండి ఆనంద్, బిఎస్‌పి బందెల గౌతం కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నరేంద్రమాదిగ, నరసింహులు, జయసింహా, మంజునాథ్, మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి, టిడిపి నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్ జింకా చలపతిల ఆధ్వర్యంలో వాల్మీకివీధిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

## మహర్షి వాల్మీకి నేటి తరానికి స్ఫూర్తిప్రధాత

**సంబేపల్లె, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రామాయణపు మహా కావ్య రచయిత, ఆదికవి మహర్షి వాల్మీకి మన దేశ వారసత్వపు మహాపురుషుడని నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం ఉదయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఉపాధ్యాయ బృందంతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన గొప్పదనాన్ని స్మరించుకున్నారు. ఆయన చెడు మార్గం నుంచి దైవికం వైపు మరలి సంస్కృతంలో 24వేల శ్లోకాలతో ఏడు కాండములతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందించారన్నారు. వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయమని, ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని కృషి ఉంటే మనిషిలో మార్పు వస్తే మనుషులు మహా రుషులు అవుతారని వాల్మీకి మహర్షి చరిత్ర ఇందుకు నిలువెత్తు నిదర్శనమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పీఎం బాషా, విజయ సారధిరెడ్డి, రామయ్య, సురేంద్రరాజు, రవిప్రతాప్, రవిశంకర్, డీఈవో క్యాంప్ క్లర్క్ హబీబ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**పీలేరు, అక్టోబరు 17 ప్రభాతవార్తః** నియోజకవర్గంలోని వాల్మీకిపురం పట్టణంలో శ్రీమహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాల్మీకి చిత్రపటాన్ని అలంకరించి పట్టణంలో ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. పాత టమోటా మార్కెట్ వద్ద నుంచి ప్రారంభమై ఆర్టీసీ బస్టాండు మీదుగా శ్రీపట్టాభిరామాలయానికి చేరుకుని ఆలయంలో వాల్మీకి మహర్షి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జైశ్రీరామ్, జై వాల్మీకి నినాదాలతో పెద్ద ఎత్తున కోటాలతో ఊరేగింపు ర్యాలీ బజారు వీధి, గాంధీ బస్టాండ్, ప్రభుత్వాసుపత్రి, పంచముఖ ఆంజినేయస్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉన్న శ్రీవాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు. మైదాన ప్రాంత వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డెప్ప, రెడ్డిరామ్,ఫణికుమార్, శ్రీనాథ్, గోవిందరాజులు రమణ, గంగులప్ప, విష్ణు, చైతన్య, రమేష్, రామకష్ణ, రంజితకుమార్, రామచంద్ర, శ్రీనివాసులు, గంగాధర్, వెంకటేష్, భరత్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మహర్షి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వాల్మీకులు

## గ్రామాల అభివద్దికి శ్రీకారం

**పీలేరు, అక్టోబరు 17ప్రభాతవార్తః** మండలంలో గ్రామాల అభివద్దికి శ్రీకారం చుడుతున్నట్లు ఎంపిడిఓ శివశంకర్ అన్నారు. గురువారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రేగళ్ల మూడు పనులకు రూ.8లక్షలు, బాలంవారిపల్లె ఒక పనికిరూ.5లక్షలు, దొడ్డిపల్లె రెండు పనులకు రూ.8లక్షలు,ముదుపులవేముల ఒక పనికి రూ.5లక్షలు, అగ్రహారం ఒక పనికి రూ.5లక్షలు, మొత్తం 8 పనులకు గాను రూ.31లక్షలుమంజూరు అయ్యిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పీఆర్ డీఈ మధుసూదన్, ఏపీఓ మహేశ్వర్ పంచాయతీ కార్యదర్శి , టీఏలు ఎఫ్ఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

**రాయచోటి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ధర్మం, సత్య, భక్తి వంటి విలువలకు నిదర్శనం రామాయణమని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్‌లో వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి హహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి సందప్ప, వాల్మీకి సంఘ అధ్యక్షులు భక్తవత్సలం, వాల్మీకి సేవాదళ్ అధ్యక్షులు మూగిరెడ్డప్ప, యోగానందబాబు, కురబలకోట చిన్నరెడ్డి, బోయ తదితరులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు.

